Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 15 Issue No : 15 | శుక్రవారం Friday | డిసెంబర్ 12, 2025 12 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చక్కటి ప్రణాళికలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రహదారుల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం, విద్యా రంగం, జైళ్ల సంస్కరణలకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

### తాడేపల్లి వద్ద రూ.532 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం

- ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల కరవు భత్యం మంజూరు
- గిరిజన పాఠశాలల్లో 417 ఉపాధ్యాయ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు గ్రీన్ సిగ్నల్
- కుప్పం చెక్‌డ్యామ్ పనులకు సవరించిన అంచనాలకు ఆమోద ముద్ర
- కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త జైళ్ల చట్టం బిల్లుకు ఆమోదం

**మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారి 16పై భారీ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తాడేపల్లి వరకు 3.8 కిలోమీటర్ల పొడవున ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎల్1 బిడ్‌ను ఆమోదించారు. ఈ ప్రాజెక్టులో ఇంటర్‌ఛేంజ్‌లు, వంతెనలు, అండర్‌పాస్‌లు కూడా భాగంగా ఉంటాయి. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టు విలువ రూ.532 కోట్ల 57 లక్షలుగా నిర్ణయించారు.

2 లో



## చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

### జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!

- ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ
- పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర పోషించట్లేదని అసంతృప్తి
- తెలుగు ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా ఉండాలని దిశానిర్దేశం



2 పేజీలో..

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం శుభపరిణామమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై తనకు మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని, అది అభివృద్ధికి సూచిక అని ప్రశంసించారు. ఈరోజు ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలతో ప్రధాని అల్పాహార విందు సమావేశం నిర్వహించారు.



## ఆందోళనకరంగా అమిత్‌షా తీరు

- ఆయన భాష కూడా సరిగా లేదు
- విపక్ష నేత రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ : ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు.

2 పేజీలో..



## రాజ్యసభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ

న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుంచి 19 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ప్రధానంగా వందేమాతర గేయం 150వ వార్షికోత్సవంపైనే చర్చ జరిగింది. నేడు రాజ్యసభలో 'వందేమాతరం' పై సభా నేత జె.పి నడ్డా ప్రసంగించనున్నారు.

- మిగతా 2లో..

### ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి

## క్వాంటం వ్యాలీ

- కొత్త ఔషధాలపై పరిశోధనకు ముందుకు వచ్చిన గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ
- సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన పరిశోధకులు, విద్యావేత్తల బృందం




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: అమరావతిలో ఏర్పాటు అవుతున్న క్వాంటం వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ రంగాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం పనిచేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో గురువారం వివిధ దేశాల నుంచి బృందంగా వచ్చిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల బృందంతో సీఎం సమావేశం అయ్యారు. వైద్యరంగంలో నూతన ఔషధాల రూపకల్పనతో పాటు మెటీరియల్ సైన్స్ పై పరిశోధనలకు గానూ గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పరిశోధకులు, విద్యావేత్తల బృందం ముఖ్యమంత్రికి తెలిపింది.

2 పేజీలో..

### వైజాగ్‌కు గూగుల్ తెచ్చిన

## లోకేశ్‌ను విమర్శిస్తారా?

- వైసీపీపై యార్లగడ్డ ఫైర్
- సీఎం, మంత్రుల కృషిపై వైసీపీ విమర్శలు తగవన్న యార్లగడ్డ
- అమెరికాలో దిగ్గజ కంపెనీలతో లోకేశ్ సమావేశమయ్యారని వెల్లడి
- గూగుల్ డేటా సెంటర్ తెచ్చిన లోకేశ్‌ను అభినందించాలని హితవు
- ఓటమి తర్వాత నియోజకవర్గానికి వెళ్లని కొడాలి నానిపై తీవ్ర విమర్శలు
- జగన్ ఎప్పుడైనా పెట్టుబడుల కోసం తిరిగారా అని బహిరంగ సవాల్

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు విమర్శలు చేయడం దారుణమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

## బాధితులకు అండగా ఉంటాం

- విజయవాడ జోజినగర్ బాధితులతో జగన్ వచ్చే వారం పర్యటిస్తానని హామీ

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** విజయవాడలో ఇళ్లు కూల్చివేసిన జోజినగర్‌కు వచ్చే వారం వస్తానని, బాధితులకు అండగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల జోజినగర్లో 42 ప్లాట్లు కూల్చివేసిన సంగతి తెలిసిందే.



యజమానులందరూ గురువారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యాన జగన్‌ను కలిశారు. రెక్కల కష్టంతో 25 సంవత్సరాల క్రితమే తాము ఇళ్లు నిర్మించుకున్నామని, ప్లాట్ రిజిస్ట్రేషన్, ప్లాను, ఇంటిపన్ను, కరెంటు బిల్లులూ ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ వరకూ మా ప్లాట్ల జోలికి రావద్దని సుప్రీం కోర్టు కూడా చెప్పిందని, అయినా డిసెంబర్3న వేకువజామున వందల మంది పోలీసులు వచ్చి ఒక్కసారిగా కూల్చివేశారని తెలిపారు.

2 లో

### అరుణాచల్ ప్రదేశ్‌లో

## ఘోర రోడ్డు ప్రమాదం

### ట్రక్కు లోయలో పడి 14 మంది మృతి

**ఇటానగర్ :** అరుణాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు లోయలో పడి 14 మంది మృతి చెందారు. ఏడుగురు గల్లంతయ్యారు. మృతి చెందిన వారు అస్సాంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన వారని అధికారులు గురువారం తెలిపారు. ఈ వారం ప్రారంభంలో అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజా జిల్లాలోని హయులి యాంగ్ చాగ్లగాం మధ్య 40 నెంబర్ మైలు రాయి వద్ద ట్రక్కు లోయలో పడింది.

- మిగతా 2లో..



## సంపాదకీయం

### ఎన్నికల సంస్కరణలపై

# చిత్తశుద్ధిలేని చర్చ !

పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడం లేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకు న్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగం లో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తమ అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి.

నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి. ఇవన్నీ సాధ్యమైతేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడగలదు.

### ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి


# క్వాంటం వ్యాలీ

దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా ఏర్పాటు అవుతున్నట్టు వివరించింది. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ బృందం సభ్యులకు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి.. వైద్యారోగ్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ అంశాల్లో విస్తృతంగా పరిశోధనలు జరగాల్సి ఉందని అన్నారు. క్వాంటం పరిశోధనలతో బయోసెన్సార్ల లాంటి అప్లికేషన్లను కూడా ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తేవాల్సి ఉందని అన్నారు. అమరావతిలో త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని సీఎం వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాయని వారికి వివరించారు. నేషనల్ క్వాంటం మిషన్ కార్యక్రమాన్ని అందిపుచ్చుకుని క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తుంటే మొత్తంగా క్వాంటం ఎకో సిస్టం అమరావతికి వస్తోందని సీఎం అన్నారు. గతంలో అందిపుచ్చుకున్న ఐటీ, జీనోమ్ వ్యాలీ లాంటి వ్యవస్థలు ఇప్పుడు విజయగాథలుగా మారాయని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పుడు క్వాంటం గురించి అంతా ఆలోచిస్తున్న సమయంలో ఆ రంగంలో పనిచేయడానికి ఔత్సాహిక కంపెనీలు ఏపీని సంప్రదిస్తున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం కంప్యూటర్ కేంద్రం ద్వారా పరిశోధనలు చేసి ఔషధాలు, మెటీరియల్ సైన్స్ సహా వివిధ అంశాల్లో వినూత్న ఆవిష్కరణలు తీసుకురావాలని స్పష్టం చేశారు. క్వాంటం బయోఫౌండ్రీ అనేది వినూత్న ఆలోచన అని ముఖ్యమంత్రి అన్నారు. బయోమెడికల్ రీసెర్చ్‌తో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, రవాణా సహా వేర్వేరు రంగాల్లోని భాగస్వాములు క్వాంటం వ్యాలీ సేవలను వినియోగించుకునేలా ఎకోసిస్టం అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు, రీసెర్చి సంస్థలకు ఏక్యూసీసీ కేంద్రంగా అవుతుందని తెలిపారు. రూ.200 కోట్ల పెట్టుబడితో గ్లోబల్ క్వాంటం బయోఫౌండ్రీ ద్వారా మాలిక్యులర్ మోడలింగ్, డ్రగ్ డిస్కవరీ సిమ్యులేషన్స్, మెటీరియల్ సైన్స్ పై పరిశోధనలు చేయనున్నట్టు విద్యావేత్తలు, పరిశోధకుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించింది. క్వాంటం వ్యాలీతో పాటు, ఏపీలో అమలవుతున్న విధానాలను తమను ఆకర్షించాయని గ్లోబల్ క్వాంటం బయోఫౌండ్రీ ప్రతినిధులు సీఎంకు తెలిపారు.

### రాష్ట్ర సమగ్రాభివృద్ధికి

# చక్కటి ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి



దీనితో పాటు, చిత్తూరు జిల్లా కుప్పంలోని పలార్ నదిపై ఉన్న చెక్‌డ్యామ్ మరమ్మతులు, పునర్నిర్మాణ పనుల కోసం సవరించిన పరిపాలనా ఆమోదాన్ని కేబినెట్ మంజూరు చేసింది. గతంలో రూ.10.24 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.15.96 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

**ఉద్యోగులు, విద్యారంగానికి ప్రాధాన్యం**

ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట కల్పిస్తూ రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 3.64 శాతం చొప్పున డీఏ చెల్లించనున్నారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని 417 పోస్టులను అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో 227 తెలుగు, 91 హిందీ భాషా పండితుల పోస్టులతో పాటు 99 వ్యాయామ ఉపాధ్యాయుల (పీడీ) పోస్టులను స్కూల్ అసిస్టెంట్ల కేడర్‌కు ఉన్నతీకరించారు.

**చట్టాలు, బోర్డులపై కీలక నిర్ణయాలు**

బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేస్తూ జైళ్ల సంస్కరణల దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ రూపొందించిన 'మోడల్ ప్రిజన్స్ యాక్ట్ 2023'కు అనుగుణంగా 'ది ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్, 2025' ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. గంజాయి వంటి నేరాలకు పాల్పడిన ఖైదీలకు సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో సంస్కరణ తీసుకురావడంపై మరింత అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతోపాటు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పునర్వ్యవస్థీకరణకు కూడా కేబినెట్ ఆమోదించింది. ఈ బోర్డుకు చైర్మన్‌తో పాటు నలుగురు సభ్యులను నియమించనున్నారు.

**విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి :** పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించే క్రమంలో వైజాగ్%-%చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు కేబినెట్ పూర్తి ఆమోదం తెలిపింది. ప్రముఖ సంస్థ విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి కేటాయించాలని నిర్ణయించింది. అమరావతిలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐదు కంపెనీల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. రిలయన్స్ కన్స్యూమర్ యూనిట్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా తీర్మానించింది. రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గవర్నర్ బంగ్లా, దర్బార్ హాల్, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణానికి సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని రాజధాని నిర్మాణంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి



ఇళ్లను కూల్చివేసి ఎంపిగానీ, ఎమ్మెల్యేగానీ పరామర్శకు రాలేదని పేర్కొన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలంటే ప్రభుత్వానికి కడుపుమంటగా ఉందని, వారిపట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని తెలిపారు. సామాన్లు బయటకు తెచ్చుకునే అవకాశం కూడా లేకుండా కూల్చివేశారని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవాలను పర్యవేక్షించడానికి తపనపడిన ఎంపి ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించేందుకు సమయం కేటాయించడం లేదని విమర్శించారు. బాధితుల వినతిమేరకు వారిని మాజీ సిఎం జగన్ వద్దకు తీసుకువచ్చాని తెలిపారు. దీనిపై పలువురు బాధితులు కూడా మాట్లాడుతూ అనంతరం జగన్ మాట్లాడుతూ వారం రోజుల్లో జోజినగర్ ప్రాంతంలో ఇళ్లు కూల్చివేసిన ప్రాంతాన్ని సందర్శిస్తానని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వదిలేది లేదని అన్నారు.

అప్పన్న వేమిరెడ్డి ఉద్యోగి – పుత్తా శివశంకర్‌రెడ్డి

అప్పన్న అనే వ్యక్తి వేమిరెడ్డి దగ్గర ఉద్యోగని, రెండేళ్ల నుండి అతనివద్ద జీతం తీసుకుంటున్నారని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఆయనకు విపిఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి జీవం వెళు తోందని, ప్రతినెలా ఒకటో తేదీన క్రమం తప్పకుండా వేతనం జమవుతోందని అన్నారు.

### వైజాగ్‌కు గూగుల్ తెచ్చిన

# లోకేశ్‌ను విమర్శిస్తారా?

మొదటి పేజీ తరువాయి

వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."75 ఏళ్ల వయసులో చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలని నిరంతరం శ్రమిస్తున్నారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనలో గూగుల్, అడోబ్, ఎన్విడియా వంటి 18 ప్రపంచ దిగ్గజ కంపెనీలతో సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. 'గూగుల్ మర్చిపోదు' అన్న సినిమా డైలాగ్‌ను నిజం చేస్తూ, రూ.15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్‌ను వైజాగ్‌కు తీసుకొచ్చిన ఘనత లోకేశ్‌ది. అలాంటి వ్యక్తిపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం" అని యార్లగడ్డ అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా అమెరికా వెళ్లి ఇలాంటి కంపెనీలతో సమావేశమయ్యారా అని ఆయన ప్రశ్నించారు. "యువగళం పాదయాత్రకు ముందు లోకేశ్ వేరు, తర్వాత లోకేశ్ వేరు. ఆయనతో అరగంట మాట్లాడగలిగే నాయకులు మీ పార్టీలో ఉన్నారా? ఆలోచించుకోండి" అని హితవు పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొడాలి నానిపై యార్లగడ్డ తీవ్ర విమర్శలు చేశారు. "గుడివాడ ప్రజలు ఓడించారనే కక్షతో ఏడాది పాటు నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదు. అధికారం లేనప్పుడు ప్రజలకు సేవ చేయడమే గొప్పతనం. గతంలో మేం ఓడిపోయినా ప్రజల మధ్యే ఉన్నాం" అని గుర్తుచేశారు. బూతులు తిట్టడం, అగౌరవంగా మాట్లాడటం మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, కనీసం గౌరవంగా అసెంబ్లీకి రావాలని వైసీపీ నేతలకు ఆయన సూచించారు. అక్రమ కేసుల కారణంగానే తన పాస్‌పోర్ట్ సమస్య వచ్చిందని, అందుకే లోకేశ్‌తో పాటు అమెరికా పర్యటనకు వెళ్లలేకపోయానని యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

మొదటి పేజీ తరువాయి



'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు. అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు



మాచర్ల: వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. . పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.



### చంద్రబాబు పాలనపై

# మోదీ ప్రశంసలు..

ఈ సందర్భంగా సుమారు అరగంట పాటు ఆయన ఎంపీలతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఏపీ బీజేపీ ఎంపీలకు మోదీ కీలక సూచన చేశారు. వైసీపీ అధినేత జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలను బీజేపీ కూడా అంతే దీటుగా తిప్పికొట్టాలని ప్రధాని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో సానుకూల వాతావరణం ఉందని, దానిని కాపాడుకోవాలని సూచించారు.అదే సమయంలో, తెలంగాణ బీజేపీ ఎంపీల పనితీరుపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్ష పాత్రను కూడా సమర్థంగా పోషించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంచి టీమ్‌ని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి సమస్యేంటి? పార్టీ గ్రాఫ్ పెంచుకోవడానికి మంచి అవకాశం ఉన్నా ఎందుకు విఫలమవుతున్నారు?" అని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా స్పందించాలని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని మోదీ సూచించారు.



### రాజ్యసభలో

# ఎన్నికల సంస్కరణలపై చర్చ

మతపరమైన శక్తుల ఒత్తిడితో వందేమాతరంను మార్చడానికి నెహ్రూ బాధ్యత తీసుకున్నారని జె.పి నడ్డా ఆరోపించారు. ఇక లోక్‌సభలో సమాజ్‌వాది పార్టీ ఎంపి కల్గే శివాజీ బందప్పా ఉత్తరప్రదేశ్‌లో టెట్ పరీక్షను నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు. రాజ్యసభలో వందేమాతరంపై చర్చ ముగిసిన తర్వాత ఎన్నికల సంస్కరణలపై చర్చ జరిగే అవకాశం ఉంది.

# అరుణాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

అని టిన్సుకియా జిల్లా కమిషనర్ స్వప్నీల్ పాల్ మీడియాకు వెల్లడించారు. ఈరోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో అంజా జిల్లాలో ఒక వాహనం పడిపోయిందని మాకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి ఆర్మీ సహాయక బృందాలు చేరుకుని 14 మృతదేహాలను వెలికితీశారు. ఒక వ్యక్తి సజీవంగా ఉన్నాడు. ఏడుగురు వ్యక్తులు గల్లంతయ్యారు. అతికష్టం మీద గాయపడిన వారిని సహాయక బృందాలు రక్షించి.. ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుదాం

## మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడలో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) బాధ్యతల స్వీకరణ**

**విక్రమ్ పూలతో ప్రమాణం చేయించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

తెలుగు భాష గొప్పతనం, ఔన్నత్యాన్ని, కళా సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటుదామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. గురువారం విజయవాడ భవానీపురం లోని హరిత బెర్మ్ పార్క్ లో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు అతిథులు ఘన స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మొట్టమొదటి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి, తెలుగు భాష కోసం తన జీవితాన్ని ధారబోసిన మండలి వెంకట కృష్ణారావు పేరును అధికార భాషా సంఘానికి పెట్టడం, తెలుగు భాష గొప్పతనం, ఔన్నత్యం గురించి తెలిసిన వ్యక్తిని అధికార భాషా సంఘానికి అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. పాత్రికేయుడిగా, పుస్తక రచయితగా, విలువలతో కూడిన వ్యక్తిగా మంచి పేరున్న విక్రమ్ పూల అధికార భాషా సంఘానికి అధ్యక్షుడిగా నూటికి నూరుపాళ్ళు అర్హున్నారు. టిడిపి నాయకులు టిడి జనార్ధన్, విక్రమ్ పూల కలిసి "1984 ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం సజీవ చరిత్ర" అనే పేరుతో పుస్తకాన్ని రాసి నాటి ఘటనలను కళ్ళకు కట్టినట్లుగా వర్ణించారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అధికార భాషా సంఘం ద్వారా తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడేందుకు అధ్యక్షుడిగా కృషి చేయాలని విక్రమ్ పూలకు సూచించారు. అధికార భాషా సంఘంలో గతంలో రాజకీయపరమైన నియామకాలుండేవని అన్నారు. రాజకీయ నిరుద్యోగులకు ఈ పదవి కట్టబెట్టే వారన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఏ నామినేటెడ్ పదవి అయినా సంబంధిత రంగానికి చెందిన లబ్ద ప్రతిష్టులైన వ్యక్తులకే ఆ పదవులు ఇస్తున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించిందని ఆ దిశగా పాటుపడాలని విక్రమ్ పూల కు సూచించారు. ప్రాథమిక విద్యా బోధన మాతృభాషలోనే ఉండాలని, గతంలో ఈ విధానానికి తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మాతృభాషలోనే విద్యా బోధన సాగుతుందని తద్వారే సమగ్ర వ్యక్తిత్వ వికాసం నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ సారధ్యంలో తెలుగు పెద్దపీట వేస్తున్నా మని, అదే సందర్భంలో త్రిభాషా విధానం అనుసరిస్తున్నామన్నారు. విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. రాబోయే రోజుల్లో భాషా సాంస్కృతిక విధానాలు ముందుకు తీసుకెళదామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సాధారణ సర్వసభ్య సమావేశం నేటికీ వాయిదా

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 11వ తేదీన జరగవలసిన సర్వసభ్య సమావేశంనకు 11 మంది ఎంపీటీసీలు,1 కో ఆప్షన్ మెంబర్, 23 మంది సర్పంచులు హాజరు కావలసి ఉండగా కేవలం ఇద్దరు సర్పంచులు మాత్రమే హాజరవ్వడంతో సర్వసభ్య సమావేశమును వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తదుపరి సమావేశమును 12వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేసినట్లు వారు తెలిపారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించాలని వక్తను పేర్కొన్నారు. హిందూపురం ఎన్ఎస్పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం హైదరాబాదుకు చెందిన మహిళా సాధికారత సోషల్ ఇంపాక్ట్, వ్యవస్థాపకత బృందంతో కలిసి 'యువ వేదిక - బూట్‌క్యాంప్' పేరుతో వ్యవస్థాపకతపై అవగా హన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకతను కెరీర్‌గా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ అవగాహన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి తమ కళాశాలకు విచ్చేసి విద్యార్థినులకు ఎంట్రప్రెన్యూర్‌షిప్ గురించి అవగాహన కల్పించినందుకు ఉయ్ హబ్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినులు స్వయం ఉపాధి గురించి అవగాహన పెంచుకోవడంతో పాటు, తమకున్న నైపుణ్యాలకు మరింత మెరుగుపరచుకొని, స్వంత పరిశ్రమల దిశగా ఆలోచించాలని సూచించారు. మహిళా సాధికారత హబ్ సోషల్ ఇంపాక్ట్, వ్యవస్థాపకత డైరెక్టర్ జాహిద్ అక్తర్ షేక్ తమ సంస్థ లక్ష్యాలను, కార్యక్రమాలను పరిచయం చేశారు. ప్రోగ్రాం మేనేజర్ తాజ్దార్ అలీ మహిళా సాధికారత హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, కార్యక్రమాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు అందజేస్తున్న శిక్షణ, ప్రోత్సాహం తదితర అంశాల గురించి, ఆ వెలుగులో గుర్తింపుపొందిన మహిళల విజయ గాథలను వివరించారు. ప్రాజెక్ట్ అసోసియేట్ సౌమ్య విద్యార్థినులతో ఐడియేషన్ ప్రక్రియ ద్వారా పాత న్యూస్ పేపర్లతో క్రాఫ్ట్ ఎలా చేయాలో అభ్యసనం చేయించారు. విద్యార్థినులు ఈ కార్యక్రమం తమ భవిష్యత్తు ప్రణాళికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుమంగళి, పార్వతి, భోజప్ప, కళావతి, నందిని, అఫ్సానా, అనూష తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ విధానంలో పర్యాటకాభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్

**విశాఖ సీఐఐ సమ్మిట్ లో ఎంవోయూ అయిన టూరిజం ఇన్వెస్టర్లతో సచివాలయంలో రెండవ రోజు మంత్రి కందుల దుర్గేష్ భేటీ కలిసి పర్యాటక పురోగతికి పాటుపడదామని వెల్లడి.. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా త్వరితగతిన ప్రాజెక్టులు ట్రాక్ ఎక్కించాలని సూచన..ఇన్వెస్టర్ల సందేహాలను నివృత్తి చేసిన పర్యాటక శాఖ బృందం రెండు రోజుల్లో దాదాపు 50 కి పైగా ఇన్వెస్టర్లతో భేటీ అయిన టూరిజం టీం**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

త్వరితగతిన ప్రాజెక్టులు పట్టాలెక్కించాలని, ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని విశాఖ సీఐఐ సమ్మిట్ లో ఎంవోయూలు కుదుర్చుకున్న టూరిజం ఇన్వెస్ట ర్లతో మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురు వారం కేబినెట్ ముగిసిన అనంతరం వెలగపూడి సచివాలయంలోని 5వ బ్లాక్ లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈఓ ఆమ్రపాలి, టూరిజం అధికారుల బృందం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇన్వెస్టర్ల ప్రతిపాదనలు విన్నారు. ప్రభుత్వం తరపున అందించే సాయన్ని వివరించారు. రెండు రోజుల భేటీ లో భాగంగా టూరిజం టీం 50 కి పైగా ఇన్వెస్టర్ల తో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ లు ఆచరణలోకి త్వరితగతిన తేవాలన్నారు. ప్రాజెక్ట్ లు గ్రౌండ్ చేసే విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. త్వరితగతిన ఆర్థికపరమైన భద్రతను సమకూర్చుకోవాలని, బ్రాండింగ్ కంపెనీలతో టైఅప్ అవ్వాలని, కేటాయించిన ల్యాండ్ పార్సిల్ కి అనుగుణంగా డీపీఆర్ లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయా సంస్థల నేపథ్యం, బ్యాక్ గ్రౌండ్, నెట్ వర్త్ తదితర అంశాలను ఆరా తీశారు. అన్ని డాకుమెంట్స్ సిద్ధం చేసుకుంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుకు వెళ్దామని తెలిపారు. కేబినెట్ లో అనుమతులు పొందిన అనంతరం ప్రాజెక్ట్ లు వేగవంతం చేయాలని అందుకు టూరిజం శాఖ తరపున అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తా మని భరోసా ఇచ్చా రు. ఈ సందర్భంగా పర్యా టక శాఖ అధికా రుల స్పందనపై ఇన్వెస్టర్లు ప్రశం సించారు.. తమకు పర్యాటక శాఖ అధికారులు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారని, అదే విధంగా ల్యాండ్ తో పాటు మౌలిక వసతులు, నీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, రోడ్లు సౌకర్యం కల్పించాలని కోరారు. బ్యాంక్ తరపున లోన్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తప్పకుండా అడిగిన సహకారం అందిస్తా మని టూరిజం టీం హామీ ఇచ్చింది. రెండు రోజుల భేటీలో పాల్గొన్న ఇన్వెస్టర్లు ఎక్కు వ గా విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో తమ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపారు. అదే విధంగా కర్నూల్, శ్రీశైలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా, శ్రీకాకుళం, అనంతపురం, సూర్యలంక, మంగినపూడి, తడ, పేరుపాలెం, కాకినాడ, మారేడుమిల్లిలో ప్రాజెక్టు ల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. సినీ స్టూడియోలు, మౌలిక వసతులు, బీచ్, రివర్ వ్యూ కనిపించేలా హోటల్స్, రిసార్ట్స్, కన్వెన్షన్ సెంటర్లు, కాటేజీలు, క్యారవాన్ పార్క్, వెహికల్స్, రోప్ వే లు, అడ్వెంచర్ ఆక్టివిటీస్, కల్నరీ ఇన్స్టిట్యూట్, ఎకో టూరిజం ఆక్టివిటీస్, వెల్ నెస్ సెంటర్లు, ఏఐ ఆధారిత ఆన్లైన్ ప్లాట్ ఫామ్, డెస్టినేషన్ వెడ్డింగ్, మైస్ సెంటర్స్ తదితర ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో టూరిజం శాఖ ఈడీ (ప్రాజెక్ట్స్) శేషగిరిరావు, కన్సల్టెంట్ సత్యప్రభ, దివ్యశ్రీ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రాజెక్ట్స్, సైబర్ సిటీ బిల్డర్స్, డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, జీఆర్టీ హోటల్స్, క్రెడెన్స్ రియాలిటీ, వరుణ్ గ్రూప్, నవతరం సినీ స్టూడియోస్, దైవిక్ హోటల్స్, సాండీ క్రూజ్ ప్రైవేట్ లిమిటెడ్, వైట్ ఓక్ రియాలిటీ, ఇన్ఫ్రా డెవలపర్స్, మైకా ఫార్మ్స్, వీటీఎస్ హాస్పిటాలిటీ ఎల్ఎల్పీ, వైజాగ్ రీక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, అనంత ఈక్వెస్ట్రియన్ ప్రాజెక్ట్, వింగో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సమృద్ధి ప్రమోట ర్స్ అండ్ డెవలపర్స్, ఉర్ మైకా లీసర్ సర్వీసెస్, అనంత రియాలిటీ, అరకు గోల్డ్ కాఫీ, సిరికి రిసార్ట్స్ అండ్ బేస్వాటర్ నామినీస్ ప్రైవేట్ లిమిటెడ్, వింగ్ మాస్టర్స్ కో, ఎనర్జీ ఏఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ తదితర ఇన్వెస్టర్లు పాల్గొన్నారు.

## సిద్ధవటం-ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలంటూ నిరసనలు

### భాకరాపేటలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:




సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేటలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. "రాయచోటి మాకొద్దు – కడప మా ముద్దు" అంటూ పాల్గొన్న ప్రజలు నినాదాలు చేశారు రెండవ రోజు దీక్షలో కూర్చున్నవారు: కొత్తమద్ది వెంకటసుబ్బయ్య (కేవీ), కాడే శ్రీనివాసులు నాయుడు, కాడే చెంచయ్య నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, సుబ్బరామిరెడ్డి, ఏకుల రాజేశ్వర్ రెడ్డి, సామర్ల సిద్ధయ్య, బాలినేని సుబ్బరాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, ఓబుల్ రెడ్డి తదితరులు.వారు మాట్లాడుతూఒకప్పుడు సిద్ధవటం జిల్లా కేంద్రంగా ఉండేదని, ఆ తర్వాత కడపకు మార్చినా కూడా ఈ రెండు మండలాలకు కడపతో గట్టి అనుబంధం కొనసాగిందని పేర్కొన్నారు. తాజా గెజిట్ ప్రకారం సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని, రాయచోటికి వెళ్లాలంటే దాదాపు 100 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కడప జిల్లాతో ముడిపడి ఉన్నాయని, అందుకే ఈ రెండు మండలాలను మళ్లీ కడప జిల్లా పరిధిలోనే ఉంచాలని డిమాండ్ చేశారు.దీక్షలకు సంఘీభావంగా సింగిల్ విండో అధ్యక్షుడు దారపునేని దశరథ రామానాయుడు, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూరి వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు. సిద్ధవటం కోట, ఒంటిమిట్ట దేవస్థానం వంటి చారిత్రిక–పవిత్ర ప్రదేశాలు ఈ ప్రాంత గౌరవమని వారు గుర్తుచేశారు.భాకరాపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సహా పలువురు స్థానికులు దీక్షాకార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. సిద్ధవటం జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, పలువురు స్కూల్ కరస్పాండెంట్లు, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

– ఎస్సై.రంగారావు



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై రంగారావు హెచ్చరించారు. గురువారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై. రంగారావు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనాథ్ రెడ్డి, నజీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సోమశిల బ్యాక్ వాటర్‌లో చేపపిల్లల వదిలింపు

– మత్స్యకారుల సంక్షేమంపై దృష్టిసారించిన తెదేపా ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

నందలూరు,రాజంపేట నియోజకవర్గం సోమశిల బ్యాక్ వాటర్ ప్రాంతంలో చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని గురువారం నాడు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్, పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ చమర్తి జగన్ మోహన్ రాజు గారు, మత్స్యకారుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు నందలూరు మండలం కోనాపురం ప్రాంతంలోని సోమశిల బ్యాక్ వాటర్‌లో చేపపిల్లలను వదిలిన అనంతరం, చేపల పెంపకంపై అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని చమర్తి ఆదేశించారు. నాణ్యమైన చేపపిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు.





## పార్టీలకు అతీతంగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యం

### రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణంలోని 13వ వార్డులో గురువారంరోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ముఖ్య కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రజలకు పార్టీలకు అతీతంగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం రోడ్లు మాత్రమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు.ప్రతి ఇంటికీ సురక్షితమైన, రక్షిత మంచినీటి సరఫరా అందించడం. మురికివాడలు లేకుండా పట్టణాన్ని శుభ్రంగా ఉంచడానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ , వ్యర్థాల నిర్వహణ మరియు వీధి శుభ్రతను మెరుగుపరచడం.రాత్రి పూట భద్రత మరియు సౌకర్యాన్ని పెంచడానికి అన్ని వీధుల్లో ఎల్ఈడి దీపాల ఏర్పాటు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను, ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం మౌలిక సదుపాయాలు కల్పన లక్ష్యం అని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూరోడ్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడం మున్సిపల్ పాలకవర్గం యొక్క బాధ్యత అని చెప్పారు. "పట్టణ అభివృద్ధిని కేవలం రోడ్ల నిర్మాణంతోనే కొలవలేము. నివాసితులందరికీ మెరుగైన పౌర



సదుపాయాలు అందించడం మా కర్తవ్యం. ఇందులో భాగంగానే, రోడ్ల నిర్మాణ పనులతో పాటు, నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం, అని ఆయన పేర్కొన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కాటగాని శివకుమారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, ప్రముఖులు భారత లక్ష్మీ నారాయణ, పున్నా ఉపేంద్ర,కర్లపాటి కొండ, బత్తిన శీను, తంగెళ్ల శ్రీను, భారత జగన్, మోరె బాబీ,కందిబండ రమేష్, తుమ్మడపు శ్రీను మరియు కౌన్సిల్ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సచివాల సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆర్ అండ్ బి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ జగ్గయ్యపేట పట్టణంలో ఇటీవల కురిసిన మొంత తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్డుకు సంబంధించి జరుగుతున్న ప్యాచ్ వర్క్ పనులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోడ్డు మరమ్మత్తుల నాణ్యత పనుల ప్రగతి ప్యాచ్ వర్క్ లకు అనుసరిస్తున్న ప్రమాణాలను ఎమ్మెల్యే రాజగోపాల్ పరిశీలించి పలు సూచనలను చేశారు.తుఫాను కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్డును యుద్ధప్రాతిపాతికన ఎలాంటి రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల వేగవంతాన్ని పెంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు నేతలు మైనేని రాధాకృష్ణ కానూరి కిషోర్ గట్టిడి దుర్గాప్రసాద్ , కౌన్సిల్ సభ్యులు సంగేపు బుజ్జి బాబు, నకిరికంటి వెంకట్ పేరం సైజేశ్వరరావు నేతలు మల్లెల కొండయ్య గుంజా నరసయ్య కర్నాటి రఘు ఆదిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

– రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చొరవ

– జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగుతోందని, రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ గురువారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురితో కలిసి విస్సన్నపేట, గంపలగూడెం, పెదకొమిరలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. స్థానిక రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు డివిజన్లో 53, నందిగామ డివిజన్‌లో 46, విజయవాడ డివిజన్లో 37 రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 23,21,400 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 70,156 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని.. రైతులకు దాదాపు రూ. 146 కోట్ల నగదు మొత్తాన్ని 24 గంటలలోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఎస్.ఇలక్కియ వెల్లడించారు.

ప్రజాభూమి



శుక్రవారం 12, డిసెంబర్ 2025

## పెదవేగి ఎస్సైగా మాడాల హరి గోపాల్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పెదవేగి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా మడాల హరి గోపాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ని మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరి గోపాల్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.పెదవేగి ఎస్ఐగా పోస్టింగ్ ఇచ్చిన జిల్లా ఎస్పీ యొక్క ఆకాంక్షలకు ఆదేశాలకు అనుగుణంగా, చట్టబద్ధంగా, పారదర్శకంగా తన ఉద్యోగ నిర్వహణ చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.జిల్లా ఎస్పీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐమడాల హరిగోపాల్కి అభినందనలు తెలిపి విధుల్లో విజయం సాధించాలని తెలియజేశారు.

## సత్రంపాడు ఆదిత్య కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ డే. సందర్భంగా అవగాహన సదస్సు.




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు సత్రం పాడు లోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సందర్భంగా అవగాహన విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానవ హక్కుల పై అవగాహన పెంపొం దించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే హరిబాబు సెట్ వెల్ ఆర్గనైజేషన్ సీఈవో కె.ప్రభాకర్ ప్రముఖ న్యాయవాది కూన కృష్ణా రావు, మానవత సంస్థ కమిటీ చైర్మన్ ఎం.అజయ్ బాబు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.మానవ హక్కుల పరిరక్షణ, సమాజంలో ప్రతి వ్యక్తి హక్కుల గౌరవం,యువతలో చైతన్యం పెంపుదల వంటి అంశాలపై వారు విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న పోలీస్ డార్మిటరీని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న నూతన పోలీస్ డార్మిటరీ భవనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.భవన నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన ఎస్పీ పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాజెక్టును వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.నిర్మాణంలో చేపట్టవలసిన కొన్ని ముఖ్యమైన పనుల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు.ఏలూరు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ కు వచ్చే పోలీసు సిబ్బందికి మెరుగైన వసతి కల్పించడం ద్వారా వారి కి మరింత ఆశ్రయము కల్పించ వచ్చును అని ఎస్పీ తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్,మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి యు. రవిచంద్ర, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ర్శీ సత్యనారాయణ, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఏలూరు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు ఆర్. నాగేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు
# టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- ఉపాధ్యాయుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఏలూరు ఎంపీ.
- 2010 ఆగస్టుకి ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి.
- విద్యా హక్కు చట్టానికి సవరణలు చేయాలన్న ఎంపీ.
- ఇటీవల ఎంపీని కలిసి సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు.
- హామీ ఇచ్చిన ప్రకారం లోక్ సభలో 377 నిబంధన కింద టీచర్ల సమస్య ప్రస్తావించిన ఎంపీ.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో (టెట్) లో ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నుంచి 2010 ఆగస్టు నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం లోక్ సభలో 377 నిబంధన కింద టీచర్ల సమస్యను ఏలూరు ఎంపీ లేవనెత్తారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ల లోపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లో ఉత్తీర్ణులు కావాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఉపాధ్యాయుల్లో అనిశ్చిత వాతావరణం సృష్టించిందన్నారు. విద్యా హక్కు చట్టం నియమాలు రూపొందించబడినప్పుడు 23 ఆగస్టు 2010 ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇచ్చారనే విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.15 నుంచి 30 సంవత్సరాలుగా సర్వీసులో ఉండి పాఠశాల విద్యా వ్యవస్థకు వెన్నుముకగా మారిన ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని చెప్పటం ఆందోళన కలిగిస్తోందన్నారు. దశాబ్దాలుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ, తమ కెరీర్లో ఒక దశకు చేరిన ఈ ఉపాధ్యాయులను ఇప్పుడు ఈ ఎంట్రీ లెవెల్ పరీక్ష రాయమని బలవంతం చేయటం వారిని తీవ్రంగా బాధించిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అనేక సంవత్సరాల అనుభవం తర్వాత ఇప్పుడు ఈ పరీక్షలో ఉత్తీర్ణులు కాలేకపోతే ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి వస్తే వేలాది తరగతి గదులు ఉపాధ్యాయులు లేని పాఠశాలలుగా మారవచ్చని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ఆగస్టు 2010కి నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కలిగించేందుకు విద్యా హక్కు చట్టం, ఎన్ సి టి ఈ చట్టం 1993 కి సవరణలు చేయవలసిందిగా ఎంపీ కోరారు. ఇదే సమయంలో ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడేందుకు సరైన చర్యలు తీసుకోవడానికి ఉపాధ్యాయ సంఘాలతో తక్షణం సమావేశాలు నిర్వహించాలని కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. కొద్దిరోజుల కిందటే ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఏలూరు క్యాంపు కార్యాలయంలో కలిసి టెట్ సమస్యను వివరించి ఎంపీ సహకారం కోరారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం సమస్యను పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఎంపీకి ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి.

## తిరుమల, శ్రీశైలం, శబరిమలై పుణ్యక్షేత్రాలలో భక్తులకు తప్పని తిప్పలు

- గర్భగుళ్ళ వద్ద పశువులు మాదిరిగా తోస్తున్న దుస్థితి
- చిన్నారులు, మహిళలకు ప్రాణ భయం
- కనకదుర్గమ్మ దర్శనాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పుణ్యక్షేత్రాలకు చేరుకుని అక్కడ సంతోషంగా ఎలాంటి తోపులాటలు లేకుండా ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకుందామని అనుకుంటున్న భక్తులకు తిరుమల, శ్రీశైలం, అలాగే శబరి మలై పుణ్యక్షేత్రంలలో దైవ దర్శనం చేసుకోవాలంటే గర్భగుడిల వద్ద మరో జన్మ ఎత్తాల్సిన పరిస్థితి వస్తుందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం ఈ దేవస్థానాలకు స్వామివారిలను దర్శించుకునేందుకు నిత్యం వేలాదిమంది వస్తుంటారు. ఇలా వచ్చిన భక్తులను అందర్నీ గర్భగుడి సమీపంలో ఆలయం గాలి గోపురం వరకు భారీ కేడ్లు ద్వారా బాగానే భక్తులను పంపిస్తుంటారు. అయితే ఆలయం లోపలికి వెళ్లే టప్పుడు గాలి గోపురం దాట గానే భక్తులను చూడకుండా పశువుల మాదిరిగా తోచిపడేస్తున్నారు. దీంతో అక్కడ చిన్నారులు కేర్ కేర్ మంటూ ఏడుపులు, మహిళలకు, ఊపిరి శలపక నరకయాతన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కోసారి భక్తులు అధిక అత్యధికంగా వచ్చినప్పుడు






తోపులాటలో ప్రాణం పోయేంత భయం కూడా దాపరిస్తుంది. ఇంత జరుగుతున్న టీటీడీ, శ్రీశైలం, శబరిమలై పాలకవర్గాలు గాని, అధికారులు కానీ పట్టించుకోకపోవడం పట్ల భక్తుల నుంచి విమర్శలు వెలుతున్నాయి.ఇలా దాశాబ్దల కాలం గడచినా మార్పు లేక పోవడం దురదృష్టకరమంటున్నారు.

**కనకదుర్గమ్మ దేవస్థానం మాదిరిగా దర్శనం కల్పించాలి**

విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానంలో దర్శనం చక్కగా ఒక ప్రణాళిక ప్రకారం మూడు లైన్లలో భారీ కేడ్లు గర్భగుడి దర్శనం వరకు పొడిగించి ఎలాంటి తోపులాటలకు ఆస్కారం లేకుండా చేశారు. మొదటి నుంచి భారీకేట్లు ప్రారంభమై దర్శనం వరకు అదేవిధంగా జరగడం అక్కడ ప్రత్యేకత. అందువల్ల ఇదే పరిస్థితిని అతిపెద్ద దేవస్థానాలు అయిన తిరుమల, శ్రీశైలం, దేవస్థానంలో కూడా అమలు చేయాలని భక్తులు కోరుతున్నారు.అలాగే కేరళలోని శబరిమలై రాష్ట్రంలో కూడా బంగారు మెట్లు వరకు కూడా బారికెట్ల విధానాన్ని అమలు చేయాలని అక్కడకు వెళ్తున్న భక్తులు కూడా కోరుతున్నారు. ఈ విషయమై కూటం ప్రభుత్వంలోని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ తన చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## ఈరోజే... ప్రజాదర్బార్



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి వేగంగా పరిష్కరించడమే లక్ష్యమని ఆగిరిపల్లి ఎంపీడీవో బి. భార్గవి తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలుసుకోవడానికి ప్రతి శాఖ అధికారులతో కలిసి ప్రజా దర్బార్‌ను సమగ్రమైన ఏర్పాట్లతో నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగుతుంది. కావున ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ, భూసంబంధిత, సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాలు లేదా ఇతర అర్జీల విషయంలో ఎవరైనా స్వయంగా వచ్చి తమ అర్జీలు సమర్పించుకోవచ్చని అధికారులు తెలిపారు.ప్రతి అర్జీపై సంబంధిత శాఖ వెంటనే స్పందించేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు ఎంపీడీవో భార్గవి పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం సహాయక సిబ్బందిని కూడా నియమించారు.

## ఈనెల 21 నుంచి 23 వరకు జరిగే పల్స్ పోలియో విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో ఈనెల 21 నుండి 23 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 5 సంవత్సరాలలోపు 2 లక్షల 4 మంది చిన్నారులు ఉన్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో లక్షా 49 వేల 470 మంది, పట్టణ ప్రాంతాలలో 29 వేల 827 మంది, గిరిజన ప్రాంతాలలో 20 వేల 707 మంది చిన్నారులు ఉన్నారన్నారు. వారికి అవసరమైన వాక్సిన్ డోసులు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 21వతేదీన ప్రతీ చిన్నారికీ 1707 వ్యాక్సినేషన్ కేంద్రాలు , 72 మొబైల్




కేంద్రాలు ద్వారా పల్స్ పోలియో వాక్సిన్ అందించేలా పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటుచేసి పోలియో వాక్సిన్ వేయాలన్నారు. అనంతరం 22, 23 వ తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో వాక్సిన్ తీసుకొని చిన్నారులను గుర్తించి, వారికి వారి ఇంటివద్దే వాక్సిన్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలియో వాక్సిన్ ప్రతీ చిన్నారికి వేసేలా వాక్సిన్ వేసే తేదీ, సమయం, కేంద్రం వివరాలు గ్రామాలలో టాంటాం ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈనెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది , మహిళా మండలి సభ్యులు, స్థానిక ప్రముఖులను భాగస్వాములు చేయాలన్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియపై సిబ్బందికి ముందస్తుగా శిక్షణ అందించాలన్నారు. వ్యాక్సినేషన్ కేంద్రాలకు ముందు రోజు వాక్సిన్ చేర్చేందుకు అవసరమైన రవాణాకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలనీ, వాక్సిన్ నిల్వ చేసే కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియోపై ముద్రించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భీమేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ శారద, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, డెమో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప, భవాని భక్తులకు ఇతర మాల ధారణ కలిగి ఉన్న భక్తులకు ప్రసాదం వితరణ ఉచిత వైద్య సేవలు

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంట పద్మశ్రీ చండీహెూమం, భవాని మాల దీక్ష విరమణ చేయుటకు పాదచారులుగా ప్రయాణిస్తున్న భవాని మాలదారులు, అయ్యప్ప స్వాములు,సకల మాలధారుల కోసం అల్పాహారం, అన్నదాన ప్రసాదం, ఉచిత వైద్య శిబిరం అలాగే కొంతసమయం విశ్రాంతి పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఏలూరు, పోస్టల్ కాలనీ 7వ రోడ్ ఎదురుగా, మినీ బైపాస్ వద్ద నిర్వహించబడుతుందని వెల్లడించారు.

అల్పాహారం సమయం: ఉదయం 7:00 గంటల నుండి అన్నప్రసాదం కార్యక్రమం మధ్యాహ్నం 12:00 గంటల నుండి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భవాని భక్తులు, అయ్యప్ప భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి



పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గౌడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉం డాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు వెంట జిల్లా కలెక్ట రేటు సూపరింటెండెంటు కె.సి.హెచ్. చల్లన్న దొర,తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు కె. అచ్యు త్ బాబు, యూ. ఆనందం, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి వి. స్టాన్లీ బాబు, బి. ఎస్. పి పార్టీ ప్రతినిధి రాతన్ కాంత్, జనసేన పార్టీ ప్రతినిధి టి. రాంచందు, బిజెపి పార్టీ ప్రతినిధి నెరుసు నెలరాజు, తదితరులు ఉన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 12, డిసెంబర్ 2025

### కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి

# 13,29,500 విలువ చేసే గంజాయి వాహనాలను అదుపులో తీసుకున్న పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి-కిర్లంపూడి




కాకినాడ జిల్లా పోలీస్ ఎస్ పి జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్ డి పి ఓ శ్రీహరి రాజు పర్యవేక్షణలో ఈగల్ టీమ్ సహకారంతో గంజాయి బ్యాచ్ ను పట్టుకున్న కాకినాడ జిల్లా, పెద్దాపురం సబ్ డివిజన్ జగ్గంపేట సర్కిల్, కిర్లంపూడి పోలీసులు ముద్దాయి లను అరెస్టు చేసిన సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్ఐ జి. సతీష్ కిర్లంపూడి పోలీసులు విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఈగల్ టీమ్ సహకారం తో చేసిన దాడిలో భారీగా కమర్షియల్ క్వాంటిటీ గంజాయి పట్టు కొని , 7 గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయం లో, రాజమండ్రి నుండి విశాఖపట్నం వైపు వెళ్లే ఎన్ హెచ్ -16 రహదారిపై పోలవరం కాలువ సమీపంలో బూరుగుపూడి గ్రామ శివారులో, కిర్లంపూడి ఎస్ఐకి విశ్వసనీయ సమాచారం అందడంతో, వెంటనే సీఐ జగ్గంపేట, ఎస్డీపీఓ లా అనుమతితో, ఒక గెజిటెడ్ ఆఫీసర్, మధ్యవర్తులు మరియు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. నిందితులైన నకుల్ సింగ్, హుకుంపేట, పాడేరు, జంపా దుర్గా ప్రసాద్, ప్రస్తుతం పెద్దాపురం,పంచదార స్వామి టిట్కో అపార్ట్మెంట్స్ పెద్దాపురం. వనపర్తి రాజేష్, టిట్కో అపార్ట్మెంట్స్ పెద్దాపురం, సప్ప అశోక్, భాస్కర్ నగర్ కాలనీ, పెద్దాపురం లంక శ్రీ కళ్యాణ్ రామ్, గుర్రాల సెంటర్ పెద్దాపురం. గొంపు అప్పారావు, టిడికో అపార్ట్మెంట్స్ పెద్దాపురం,వీరు విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి పెదపురం వైపు గంజాయి తరలిస్తూ ఉండగా పట్టుబడ్డారు. అందరి వద్ద నుండి మొత్తం 24.690 కిలోల గంజాయి (12 ప్యాకెట్లలో), మూడు టూ-వీలర్లు మరియు నాలుగు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన వస్తువుల మొత్తం 13,29,500 రూపాయలు విలువ ఉంటుందన్నారు. ప్రధానంగా నకుల్ సింగ్ (ఏ -1) గంజాయి సరఫరాదారుడిగా వ్యవహరించినట్లు విచారణలో బయటపడింది. నిందితులు ఏ -1 నకుల్ సింగ్, ఏ -2 జంపా దుర్గాప్రసాద్, ఏ -3 పంచదార స్వామి,ఏ -4 వనపర్తి రాజేష్ కు గతంలో కూడా ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు కాగా,ఏ 5 గా సప్ప అశోక్ కు మర్డర్ కేసు ఉన్నట్లు గుర్తించారు. సీజ్ చేసిన గంజాయి , వాహనాలు మరియు నిందితులను కిర్లంపూడి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఉన్నత అధికారులు సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఎస్ ఐ జి. సతీష్ ఐ డబ్ల్యు కృపా, వీరబాబు, మరియు ఈగల్ టీమ్ ను అభినందించారు.

# వాడపల్లి దేవస్థానం పాలకవర్గానికి అగ్నికుల క్షత్రియ ప్రతినిధి

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- అగ్నికుల క్షత్రియల ఆకాంక్ష పై స్పందించిన చంద్రబాబు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులుకు స్థానం.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గంలో అగ్నికుల క్షత్రియులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆ సంఘీయులు చేసిన అభ్యర్ధన మేరకు ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానితుల నియామకానికి ఆమోదం తెలిపింది. కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన మసకపల్లి త్రిమూర్తులు దేవస్థాన పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదేవిశయమై మంగళవారం రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా అగ్నికుల క్షత్రియుల సమావేశంలో, దేవస్థాన పరిధిలో పినపోతు గజేంద్రుడు విగ్రహం ప్రతిష్ఠ, అదేవిధంగా పాలకమండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని సంఘీయులు



ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, బుధవారం వెలగపూడిలో సీఎం క్యాంపు ఆఫీస్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దేవస్థాన పాలకమండలిలో మత్స్యకార వర్గానికి చెందిన గోసాల అప్పలనరస సభ్యులుగా, అగ్నికుల క్షత్రియులకు చెందిన మసకపల్లి త్రిమూర్తులు ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమితులవడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. పినపోతు గజేంద్రుడు విగ్రహ ప్రతిష్ఠకూ సీఎం అంగీకారం తెలిపినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. వార్తను ఇంకా సంక్షిప్తంగా, లేదా ఈనాడు/ఆంధ్రజ్యోతి ప్రత్యేక శైలిలో కూడా సిద్ధం చేసి అందించగలను.

### శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారిని దర్శించిన

## బీసీ కార్పొరేషన్ చైర్మన్ అనంత కుమారి



ప్రజాభూమి ప్రతినిధి-ఆత్రేయపురం

ఆత్రేయపురం - మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలు రెండవ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి ప్రత్యేక అతిథిగా ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం పొందారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ స్వామి వారి మూలవిరాట్టును దర్శించుకుని, పవిత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కైంకర్యాలలో పాల్గొన్నారు. ఆలయ వేదపండితులు వేదోక్త మంత్రాలతో ఆమెకు ఆశీర్వచనం అందించి, సత్కారం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ర్యాలి ఆలయం చారిత్రక విశిష్టత, పవిత్రోత్సవాల నిర్వహణ తీరు ప్రశంసనీయం అని చైర్మన్ అనంత కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ బి.వి. రమణమూర్తి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13న నేషనల్ లోక్ అదాలత్ - వాడపాలెంలో నిర్వహణ




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - మండలంలోని జూనియర్ సివిల్ కోర్టు వద్ద డిసెంబర్ 13న, నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. హానబుల్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) ఏ. సాయికుమారి ఆధ్వర్యంలో ఈ లోక్ అదాలత్ కార్యక్రమం జరగనుంది. లోక్ అదాలత్లో పెండింగ్లో ఉన్న కేసులతో పాటు నెగోసిబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ కేసులు, చిన్నపాటి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, గిల్టీ కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, వాటర్ టాక్స్ (డబ్ల్యూ ఓ డబ్ల్యూ), బి ఎస్ ఎన్ ఎల్ కేసులు వంటి వివిధ కేసులు సత్వర పరిష్కారానికి తీసుకోబడనున్నాయి. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన, పరస్పర సమ్మతితో పరిష్కరించుకునే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ అవకాశం ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొనే పండగ.

### యేసుక్రీస్తు ప్రేమ శాంతి సౌభ్రాతత్వానికి ప్రతీక

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ 2025 గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు, సోదరీమణులు మరియు దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ భక్తుడైన తన భర్త వరపుల రాజా ఆలోచనలు, ఆశయాలు, సేవా లక్ష్యాలను సాధించేందుకు తాను కృషి చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా వివరించారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా జరుపుకునే మహత్తర పండుగ అని పేర్కొంటూ ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు, గ్రామ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## కార్తికేయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి-యు కొత్తపల్లి

మండలంలోని కొండెవరం గ్రామంలో కార్తికేయ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మొగల్ కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ కర్రి దివ్య పలువురిని పరీక్షించారు. అవసరమైన వాళ్ళకి ఉచితంగా రక్త పరీక్షలన్నీ నిర్వహించి, మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరము నందు 250 మందికి ఉచితంగా వైద్య సేవలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోజనసేన నాయకులు పుల్ల కొండబాబు,మారిశెట్టి సత్తిబాబు,తోట ప్రసాద్,గాది నాని,గాది రాకేష్,మేడిశెట్టి రాజేష్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## కాకినాడ జిల్లాతోనే రామచంద్రపురం నియోజకవర్గ భవిష్యత్తు

- అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.
- పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలో గల కే.గంగవరం, రామచంద్రపురం రూరల్, మున్సిపాలిటీలను కాకినాడ జిల్లాలో కలపటం ద్వారానే నియోజకవర్గానికి భవిష్యత్తు ఉంటుందని రామచంద్రపురం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట రామచంద్రపురం అఖిల పక్ష జేఏసీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణతో పాటు పోస్ట్ కార్డులో ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో రామచంద్రపురం నియోజకవర్గాన్ని విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు విశేష స్పందన వచ్చిందని జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కోకన్వీనర్ బత్తుల సిద్ధూలు పేర్కొన్నారు. ఈమఘరకు గురువారం వీరు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ను నిర్లక్ష్యం చేస్తోందని, గత ఐదు నెలల ఉద్యమాలు, 52 గ్రామ పంచాయతీలు, రెండు మండల ప్రజా పరిషత్, రామచంద్రపురం మున్సిపాలిటీ




తీర్మానాలను పట్టించుకోకపోవడం దౌర్భాగ్యకరమని విమర్శించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ సుముఖత చూపకపోవడం ప్రజలను నిరాశ పరుస్తోందని అన్నారు. కాకినాడ జిల్లాలో విలీనం చేయకపోతే రామచంద్రపురం, కే.గంగవరం మండలాలు దిక్కులేనివిగా మారే ప్రమాదం ఉందని, రెవెన్యూ డివిజన్ కూడా క్రమంగా అదృశ్యం అయ్యే అవకాశముందని జేఏసీ ఈసందర్భంగా హెచ్చరించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేసినట్లు ప్రకటించాలని, లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ కంటే జిల్లాలో విలీనం ఉత్తమ పరిష్కారం అని, అలా చేస్తే కాకినాడ ప్రజలకు చేరువ అవడంతో పాటు రామచంద్రపురం డివిజన్ కూడా శాశ్వతంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలంతా కాకినాడ జిల్లా కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దోమ్మలపాటి సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, కాపవరం నాయకులు విష్ణు, షేక్ వల్లి, లాయర్స్ గంగాధర్, శేషు, కె. సత్యనారాయణ, షేక్ శ్రీనివాస్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు పలివెల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం, ఫ్లెక్సీ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

ఈనెల 21న దేశవ్యాప్తంగా నిర్వహించబోవు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంకు సంబంధించి, గురువారం చింతూరు డివిజన్లో ప్రోజెక్టు అధికారి శ్రీ శుభమ్ నొక్వాల్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించి, ఫ్లెక్సీ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించాల్సిన అవసరాన్ని ముఖ్యంగా పేర్కొన్నారు. డివిజన్లో మొత్తం 10,710 మంది చంటి పిల్లలు (0-5 సంవత్సరాలు) ఉన్నందున, వారికి పోలియో చుక్కలు అందించే ఉద్దేశంతో 377 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం పర్యవేక్షణ కోసం 40 మంది రూట్ ఆఫీసర్లను నియమించామని, ప్రతి బూత్ లో కార్యకలాపాలు సక్రమంగా జరిగేలా ఈ కార్యాచరణను పటిష్టంగా అమలు చేస్తామని వివరించారు. కార్యక్రమ విజయవంతం కోసం వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, విద్యుత్ శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదే విధంగా కార్యక్రమానికి రెండు రోజుల ముందు నుంచి డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో సంబంధిత పంచాయతీల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమంపై చాటింపు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలియో కార్యక్రమం నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కూడా ఆదేశించారు. ఈ సమావేశంలో చింతూరు ఐటిడిఏ ఏపీఓ, నాలుగు మండలాల మండల ప్రజాపరిషత్ అధికారులు, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, శిశు సంక్షేమ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఏ.పి స్టేట్ బిషప్ కౌన్సిల్ వైస్ చైర్మన్గా బిషప్ విలియమ్స్

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఎఫ్రాయిమ్ ఇంటర్నేషనల్ చారిటిబుల్ ట్రస్ట్ పేరుతో తన కుమారుడు మనషా తో కలిసి అనేక దైవ, సేవా కార్యక్రమాలు చేస్తున్న తాళ్ళపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన డా.బిషప్ విలియమ్స్ కు రాష్ట్ర బిషప్ కౌన్సిల్ వైస్ చైర్మన్ పదవి వరించింది. అంబెడ్కర్ కోనసీమ జిల్లా లో బిషప్ కౌన్సిల్ అద్వర్యంలో జరిగిన గ్రాండ్ క్రిస్మస్ వేదికపై డా.బిషప్ విలియమ్స్ కు రాష్ట్ర బిషప్ కౌన్సిల్ వైస్ చైర్మన్ గా నేషనల్ కౌన్సిల్ ప్రకటించింది.



రాష్ట్రంలో 937 మంది బిషప్ లున్నారని 175 నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో సువార్త వినిపించాలన్నది ధ్యేయం అని బిషప్ కౌన్సిల్ నేషనల్ అధ్యక్షులు బిషప్ ఎం.రత్నకుమార్ వెల్లడించారు. ఎఫ్రాయిమ్ ఇంటర్నేషనల్ చారిటిబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్న బిషప్ విలియమ్స్, మనష్ష లను కోనసీమ బిషప్ కౌన్సిల్ అభినందిస్తూ సత్కరించారు. బిషప్ లు బాలరాజు, శ్యామ్యూల్, జోసఫ్ లతో పాటు బిషప్ విలియమ్స్ బృందం పాల్గొన్నారు.

## సర్పంచ్ పై ఫిర్యాదు చేస్తున్న గర్భిణీ మహిళ



ప్రజా భూమి-యు. కొత్తపల్లి

ఆశ కార్యకర్తల నోటిఫికేషన్ రావడంతో తీర్మాన అప్లికేషన్ పై సంతకం కోసం ప్రయత్నించిన ఎండపల్లి సర్పంచ్ సంతకం చేయక పోవడంతో గురువారం నూతటి చాందిని సర్పంచి పై ఎంపీడీవో లక్ష్మీ రెడ్డికి ఫిర్యాదు చేసింది ఆమె తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం కొత్తపల్లి పిహెచ్సి నుండి తీర్మానం సంతకాలు పెట్టించి ప్రాథమిక వైద్యం కేంద్రానికి తీసుకురావాలని తెలపడంతో విహెచ్ ఎన్ సి సంతకం కోసం గ్రామ సచివాలయానికి వెళ్ళగా సర్పంచ్ అక్కడ లేకపోవడంతో అక్కడనుండి తీర్మానం మీద సంతకం చేయాలని ఆఖరి రోజు సార్ అని బ్రతిమిలాడిన గర్భిణీ మహిళఅని చూడకుండా అరుస్తూ కేకలు వేశారని ఆమె తెలిపింది సంతకం చేయకుండా అటు ఇటు తిప్పుతూ సర్పంచ్ తిప్పుతున్నారని ఎంపీడీవో ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.

## అమలాపురంలో మాదిగల ఆత్మీయ కలయికలో, మాలలు మాదిగలు ఒకటే

### -ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మాదిగలు ఆత్మీయ కలయిక ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ ఆధ్వర్యంలో అమలాపురం పట్టణం కొంకాపల్లి లో నిర్వహించారు. టీడీపీ, జనసేన పార్టీ లో ఉన్నవారికి చంద్ర బాబు ఎమ్మెల్సీ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఎమ్మెల్సీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో మాకు సీట్లు కేటాంచాలి, లేకపోతే మా మాదిగలు ఐక్యత ఏంటి అనేది చూపిస్తాం. వర్గీకరణ విషయంలో మాకు,మాల సోదరుల కి చిన్న చిన్నవి ఉండవచ్చు గాని, మా దళిత సోదరులకు ఆపద వస్తే మాల మాదిగలు కలిసి పోరాటం చేస్తాం. ఇంకాపైనా జరిగే కార్యకమలకు మాల సోదరులు ను పిలుస్తాం. వాళ్ళు కార్యకమలకు మేము వెళ్ళి దళిత ఐక్యత చాటి మిగతా కులస్తులకు లోకువ కాదు అని చాటి చెపుతాము. మేము అందరం అన్నదమ్ములుము అంటూ వేదిక పై భావిద్వేగానికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ లోనయ్యారు.

## అనంతపురం పార్లమెంట్ పరిధిలోని పోస్టాఫీసుల పునరావృత మార్పుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పార్లమెంట్ లో ప్రస్తావించిన: ఎంపీ




ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కూడేరు, కంబదూరు, గుత్తి మండలాలలో పోస్టాఫీసుల పునరావృత మార్పుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. పార్లమెంటులో ఎంపీ అంబిక ప్రస్తావిస్తూ ఈ మండలాలలో శాశ్వత పోస్టాఫీస్ భవనాలు లేకపోవడం వల్ల ప్రజలు అత్యవసర పోస్టల్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పోస్టల్ శాఖ ఇప్పటికే సొంత భూములు కలిగి ఉన్నప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం వల్ల సేవల అందుబాటు ఆలస్యం కావడమే కాదు, ఆ భూములు ఆక్రమణకు గురయ్యే ప్రమాదం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లోక్ సభలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రస్తావనపై స్పందించిన కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కూడేరు, కంబదూరు, గుత్తి మండలాలలో ఉన్న శాఖ స్థలాలలో శాశ్వత పోస్టాఫీస్ భవనాల నిర్మాణంపై సమీక్ష చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మధ్యప్రదేశ్ సీఎంని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**-వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వచ్చిన సీఎం మోహన్ యాదవ్**
**-ధర్మవరంలో ఆయనకు స్వాగతం పలికిన సునీత, శ్రీరామ్**
**-వాజ్ పేయి దేశం గర్వించదగ్గ నాయకుడన్న సునీత, శ్రీరామ్**

ప్రజా భూమి, ధర్మవరం





భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కోసం ధర్మవరంకి వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కలిశారు. వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం మోహన్ యాదవ్ ధర్మవరం వచ్చారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ ని.. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో పాటు పలువురు కూటమి నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ వాజ్ పేయి దేశం గర్వించదగ్గ నాయకుడన్నారు. అలాంటి మహానీయుని విగ్రహాన్ని ధర్మవరంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు...

## కర్నూలు బిజెపి సభకు ఆలూరు నుండి 100 వాహనాలు తరలింపు



ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు:

ఈనెల 12 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం కర్నూలు నగరంలో జరగనున్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం నుండి దాదాపు 100 వాహనాల్లో వెయ్యి మంది దాకా కార్యకర్తలు తరలి వెళ్ళనున్నట్లు ఆలూరు నియోజకవర్గం బిజెపి నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ పేర్కొన్నారు. మాజీ ప్రధాని వాజ్పేయి శతజయంతి సందర్భంగా కర్నూలు నగరంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఆదోనిని జిల్లాగా ప్రకటించాలి

### - నేటి నుంచి ఆలూరులో నిరసన దీక్షలు

### - ఆలూరు జాయింట్ యాక్షన్ కమిటి నిర్ణయం



ప్రజా భూమి ప్రతినిధి,ఆలూరు:

ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని ఆలూరు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో జె ఏ సి నాయకులు కత్తి రామాంజినేయులు, ఆలూరు బ్రాంచ్ కెనాల్ అధ్యక్షులు నగర డోన కిష్టప్ప,భూపేష్,రామ్ బీమ్ నాయుడు,అశోక్,భాస్కర్ మాట్లాడుతూ ఆలూరు లో ప్రాజెక్ట్ లు పూర్తి కావాలన్న,అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలన్నారు.ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమానికి కలసి రావాలన్నారు. ఆలూరు లో శుక్రవారం నుంచి ఆదోని జాయింట్ యాక్షన్ కమిటి సూచన మేరకు ఆలూరు అంబేద్కర్ కూడలిలో నిర్వహిస్తున్న రిలే దీక్షలకు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ , కుల సంఘాలు, న్యాయవాదులు,జర్నలిస్టులు,వ్యాపార సంఘాలు మద్దతు ఇవ్వాలన్నారు..పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో నాయకులు రాము యాదవ్, శేషం రామాంజినేయులు వరుణ్,రాముడు,కృష్ణం నాయుడు,చంద్రకాంత్ రెడ్డి,వెంకటేష్,దేవరాజు, శీన పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినమండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు



ప్రజాభూమి, పుట్లూరు.

మండల సమాఖ్య కార్యాలయం యందు జరుగుతున్న ( విజన్ బిల్డింగ్ ) శిక్షణ కార్యక్రమంనకు గౌరవ మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు హాజరు అయ్యారు. మండలంలో అమలు అవుతున్న అక్షర ఆంధ్ర కార్యక్రమం గురించి వివో లీడర్లు, వివో ఏ లు మరియు సమాఖ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అందరూ చదువు కోవలసిన అవసరం గురించి విద్య గొప్పతనం గురించి వివరించడం జరిగింది.మండలంలో వాలంటీర్స్ సహనంతో నిరక్షరాస్యులను అక్ష్య రాశులుగా తీర్చిదిద్దాలని, దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రేమ్ కుమార్ , ఏపీఎం, సీసీ లు, వివో లీడర్లు, వివో ఏ లు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ప్రజాస్వామ్య విజయం: ఎంపీ అంబిక, ఎమ్మెల్యే అమిలినేని

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి






అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేనితో కలిసి కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో గురువారం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్నారు. వాల్మీకి సమాజానికి చెందిన తలారి గౌతమి సోమశేఖర్ తెలుగుదేశం పార్టీ తరపున మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం కళ్యాణదుర్గం అభివృద్ధి పట్ల, కూటమి ప్రభుత్వ పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి పథంలో అడుగులు వేయడానికి అండగా నిలిచిన కౌన్సిలర్లకు చైర్మన్గా ఎన్నికైన గౌతమి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ్ దుర్గం మున్సిపల్ చైర్మన్ పదవి టిడిపి కైవసం చేసుకుంది. ఎక్స్ అఫీషియో హోదాలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చైర్మన్ ఎన్నిక జరగగా అధికార పార్టీ టిడిపికి 14 మంది మద్దతు తెలుపగా, ప్రతిపక్షం 11 మంది వైసిపి కి మద్దతు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గా తలారి శ్రీమతి గౌతమీ సోమశేఖర్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. వైసీపీ ఎన్నో అడ్డంకులు సృష్టించినా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని నాయకత్వంలో కళ్యాణదుర్గం రూపురేఖలు మారుతున్నాయి అన్నారు. మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. తెలుగుదేశం అభ్యర్థి చైర్మన్‌గా గెలవడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు నూతన ఉత్సాహంతో ప్రారంభమవుతున్నాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి పండుగల సంబరాలు జరుపుకున్నారన్నారు. అదృష్టం కూడా మా వైపే వారి పార్టీకి '11' ప్రత్యేకమైనా, ఇక్కడ కూడా 11 మంది కౌన్సిలర్లు మా పక్షం నిలవడం, అదీ 11వ తేదీన జరగడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# చెరువులకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తాం..!

### - చంద్రాయుని కుంట రిజర్వాయర్ కు నీటి విడుదల కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు(గుత్తి):

చెరువులకు సాగునీరు అందించి పల్లెలను సస్యశ్యామలం చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలం చెర్లోపల్లి వద్ద ఉన్న చంద్రాయుని కుంట రిజర్వాయర్ కు గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన జల హారతి పట్టారు. అనంతరం ఏర్పాటైన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం చంద్రాయుని కుంట రిజర్వాయర్ లో 0.7 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ఈ రిజర్వాయర్ పరిధిలో పలు గ్రామాల్లో 7300 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందన్నారు. అయితే ప్రస్తుతం 800 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు సద్వినియోగం అవుతోందన్నారు. అలాగే సమీపంలో ఉన్న పి.ఎర్రగుడి, పూలకుంట, అయ్యవారిపల్లి గ్రామ చెరువులకు రానున్న కాలంలో నవంబరు మాసం నుండే సాగునీటిని విడుదల చేయించేందుకు కృషి చేస్తామన్నారు. చెరువులు, కాలువలకు సమృద్ధిగా నీరు అందితే భూగర్భ జలాలు పెంపొంది తాగు సాగునీటికి ఇలాంటి ఇబ్బంది ఉండదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే కాలువల మరమ్మత్తులు, లైనింగ్ వంటి తదితర పనులకు అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తే వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వాటిని ప్రవేశపెట్టి ఇరిగేషన్ మంత్రి ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైన్లు వంటి అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ యాదవ్, గుంతకల్లు మండల టిడిపి కన్వీనర్ రామన్న చౌదరి,హెచ్ ఎల్ సి అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, గుత్తి, గుంతకల్లు మండలాల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ధర్మవరంలో బిజెపి సభ గ్రాండ్ సక్సెస్ పట్టు కేంద్రంలోవాజ్పేయి విగ్రహావిష్కరణ

### -ముఖ్య అతిథులుగా హాజరైన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యేలు - సంస్కృతి సేవాసమితి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు 1098 సైకిళ్ళు పంపిణీ

### భారీ ఎత్తున హాజరైన ప్రజానీకం - కూటమిలో మిన్నుముట్టిన ఐక్యత రాగం - కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవాలు





ప్రజా భూమి, ధర్మవరం

అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా పట్టు కేంద్రమైన ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవష్కరణచేపట్టారు. ఈ సభ బిజెపి టిడిపి జనసేన ఐక్యంగా ముందుకు రావడంతో సభ గ్రాండ్ సక్సెస్ కావడం పట్ల కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిస్తున్నాయి. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సారధ్యంలో వాజ్పాయి శత జయంతోత్సవాలను పురస్కరించుకొని 11వ తేదీ నుంచి ఐదో తేదీ వరకు సుపరిపాలన యాత్రలు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టారు. అందులో భాగంగా ఈ రథయాత్ర ధర్మవరం పట్టణముంచే ప్రారంభించడమే కాకుండా మొదటిసారిగా వాజ్పేయి విగ్రహాన్ని ధర్మవరంలోని కాలేజీ సర్కిల్ నందు గురువారం అటహాసంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఆవిష్కరింపజేశారు. ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి... అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సన్నిహితులు వాజ్పేయి పుట్టిన గడ్డ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు సిద్దూర రెడ్డి, ఎంఎస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి, తో పాటు పలువురు కూటమి నాయకులు హాజరయ్యారు.

**భారీఎత్తున హాజరైన అభిమానులు కార్యకర్తలు ప్రజలు....**

మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా అందించి అద్భుత పాలనకు కారకుడైన వాజ్పేయి విగ్రహాన్ని ధర్మవరంలో ఏర్పాటు చేయటంతో ఈ విగ్రహాన్ని తిలకించడానికి భారీ ఎత్తున అభిమానులు బిజెపి నాయకులు కార్యకర్తలు కూటమినాయకులు వేలాదిమంది తరలి రావడంతో పట్టు కేంద్రం అభిమానులతో పులకించిపోయింది. విగ్రహావిష్కరణకు చేరుకున్న ప్రజలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా అటు పోలీసు యంత్రాంగం ఇది బిజెపి నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్, కుమార్తె సంస్కృతి స్వచ్ఛంద సంస్థ పేరుతో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు1098 సైకిళ్ళు ను హై స్కూల్ మైదానం నందు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి యోజన పథకం కింద గృహ నిర్మాణాల పత్రాలను అందజేశారు. అంతకుమునుపు నృత్య కళాకారుడు బాబు బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూచిపూడి భరతనాట్యం పలువురినీ ఆకట్టుకుంది.

**కూటమి శ్రేణుల్లో విరిసిన ఆనంద హేల....**

అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా గురువారం ధర్మవరం పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహావిష్కరణలో కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం, జనసేన నాయకులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడంతోపాటు అధినాయకులు సైతం ఐక్యతలో ముందు ఉండడం పట్ల ఆయా పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. దీంతో కూటమి నాయకుల్లో భవిష్యత్తులో ఈ స్నేహం ఇలాగే కొనసాగి వైసీపీ కి సమాధి కట్టాలని పలువురు పేర్కొనడం విశేషం. ఇందులో బాగంగా హరీష్ బాబు, వంశీకృష్ణ, రమేష్ నాయుడు, తదితరులు స్థానిక మాజీ ఎమ్మెల్యే, కేతిరెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పై ప్రస్తావించగా సభికుల నుంచి చప్పట్లతో మారు మోగాయి.

# మండలాభివృద్ధికి నిబద్ధతతో పని చేయండి

- రామగిరి నూతన ఎంపీపీ, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- ఎంపీపీ ఎన్నిక తర్వాత ఎమ్మెల్యే సునీతను కలిసిన సాయిలీల, ఎంపీటీసీలు
- నూతన ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత






ప్రజాభూమి, ధర్మవరం

మండలాభివృద్ధికి నిబద్ధతతో పని చేయాలని నూతన ఎంపీపీ సాయిలీల, ఇతర ఎంపీటీసీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. గురువారం రామగిరి ఎంపీడీఓ కార్యాలయంలోఎంపీపీ ఎన్నిక నిర్వహించగా.. సభ్యులు కుంటిమద్ది ఎంపీటీసీ సాయిలీలను ఎంపీపీగా ఎన్నుకున్నారు. అధికారిక ప్రకటనతర్వాత నూతన ఎంపీపీ సాయిలీలతో పాటు ఇతర సభ్యులు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎంపీపీతో పాటు ఎంపీటీసీలకు శాలువాలు వేసి ఎమ్మెల్యే సునీత సత్కరించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సునీతకు కూడా సభ్యులు పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇన్ని రోజులు ఎంపీపీ లేక కొన్ని అభివృద్ధి పనులకు అడ్డంకిగా మారిందన్నారు. ఇప్పుడు ఉన్నది తక్కువ సమయం అయినప్పటికీ ప్రజలకు దగ్గరగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. మీకు నావైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## సిపిఐ శతజయంతి ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి. టి. రామాంజనేయుల



ప్రజాభూమి, పుట్లూరు.–

భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలకలు అనంతపురం జిల్లాలో కమ్యూనిస్ట్ ఉద్యమాలలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు గౌరవ పురస్కార సభకు శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం నుంచి సిపిఐ పార్టీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగినది. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షుడు శివ, మారుతీ, వి. టి. జగన్, సత్తార్ రమణయ్య,తదితరులు ఎన్. గోపాలకృష్ణ, మండల గౌరవ అధ్యక్షుడు బి. చిన్న కృష్ణుడు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. చిన్న కుళ్ళాయప్ప, మండల సహాయ కార్యదర్శులు ఎం. చంద్రశేఖర్ యాదవ్, టి. వీరయ్య,మండల పూజారి కుళ్ళాయప్ప, మండల కమిటీ నాయకులు బి. ఓబులరెడ్డి, రామకృష్ణ,

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శుక్రవారం 12 డిసెంబర్ 2025


# పోరుమామిళ్ల పట్టణంలో దొంగల హల్చల్, భయాందోళనను షాపు యజమానులు

## పట్టణంలో దొంగలు ఎక్కువయ్యారు , ఇంటి యజమానులు జాగ్రత్త పడాలని సిపిఐ ప్రజలకు విన్నపం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో మెయిన్ రోడ్డు పై ఉన్న షాపుల లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి అధికారులు జాగ్రత్త వహించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్,సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్,లు పోలీసు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో గత 30 రోజుల నుండి దొంగలు షాపుల్లో, హోటళ్లల్లో, ఇండ్లలో ఆరు మోటార్, ఎలక్ట్రికల్ రివైండింగ్ షాపుల్లో, నిన్న రాత్రి సాయిబాబా గుడి సందు లో చిల్లర అంగడి వంకదారి జయరాములు షాపు లో సామాన్లు, మెయిన్ రోడ్డు గాజుల టీ అంగడి ఆనుకొని నాలుగు షాపుల్లో బీగాలు పగలగొట్టి దొంగలించారు, మరియు ఒక హోటల్లో, నర్సింగ్ పల్లె ప్రాంతంలో రెండు ట్రాన్స్ఫార్మర్లు దొంగలు దొంగలించి అందులోని రాగిణి , అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని ఇంతమందిని ఈ విధంగా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని వారన్నారు అలాగే ఒక షాపులో దొంగతనం జరిగినప్పుడు పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటే ఇంకో షాపు యజమాని బలైపోయాడు కాదని వారు ఆవేదన చెందారు. ఇప్పుడు మెయిన్ రోడ్డు వరకే దొంగతనాలు జరుగుతున్నాయి అవే వీధులలోకి చొరబడితే పట్టణంలోని ఎవరికి కూడా నిద్రలేని రాత్రులు గడపాల్సిన అవసరం ఉన్నది. దీనిపైన ప్రజలందరూ దృష్టి పెట్టి దొంగలను పోలీసు వారికి పట్టించండి మీరు భాగస్వాములు కావాలని, అందరూ మూసివేసి వెళ్లిపోవడం వలన దొంగలకు మంచి అవకాశం వచ్చినది పట్టణంలోని ఇంటి యజమానులు దొంగలు ఎక్కువయ్యారు విలువైన వస్తువులు ,బంగారు ఆభరణాలు రాగి వెండి లాంటివి జాగ్రత్త పంచుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రజలకు విన్నవించడం జరిగింది. పట్టణంలోని గాజుల టీ షాప్ భాషా షాపులో 40 వేలు, ఆరు మోటార్ రివైండింగ్ షాపుల్లో దాదాపు రెండు లక్షలకు పైబడి రాగి కాపర్ వైర్ ఎత్తుకెళ్లడం జరిగినది. హోటల్ ఆంజనేయులు షాపులో 30000 దొంగలు తీసుకెళ్లారు అందుకోసం ప్రజలు అప్రమత్తం కావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బాధితులు చెన్నారెడ్డి, విష్ణు, రమణయ్య, సఫా, అబ్దుల్ బాషా, సురేష్, శ్రీను, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రజలకు అవగాహన వచ్చే విధంగా తెలియజేశారు కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పోలీస్ అధికారులు మెయిన్ రోడ్ లోని రోడ్డు రిపేరు వలన సీసీ కెమెరాలు మొత్తం కూడా తొలగించడం వలన ఈ సమస్యలు వస్తున్నాయి ప్రధానంగా చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున 9 గంటల లోపే షాపు యజమానులు

# విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలి

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : జిల్లా విద్యుత్ శాఖ సుపరింటెండింగ్ ఇంజనీర్ రమణ

ప్రజాభూమి, పులివెందుల



విద్యుత్ చౌర్యాన్ని అరికట్టి, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి అని జిల్లా విద్యుత్ శాఖ సుపరింటెండింగ్ ఇంజనీర్ రమణ విద్యుత్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన పులివెందు ల సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థ పట్ల ప్రజల సంతృప్తిని పెంచే విధంగా సేవలపై దృష్టి పెట్టాలని సూచించారు.లో వోల్టేజ్, సరఫరా అంతరాయం వంటి విద్యుత్ సమస్యల పై ప్రజల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం కల్పించాలన్నారు. సిబ్బంది, అధికారులు నియమిత కేంద్రాల్లో (హెడ్ క్వార్టర్స్‌లో) నివసిస్తూ అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల పర్యవేక్షణ ద్వారా అంతరాయంలేని నిరంతర విద్యుత్ అందించవచ్చని తెలియ చేసా రు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి నెట్వర్క్ బలోపేతం ద్వారా లో వోల్టేజ్ సమస్య శాశ్వతంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.అలాగే వినియోగదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసుల విడుదలలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరిం చారు. ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతా ల్లో త్రీఫేస్ 5 వైర్ ఎల్టి లైన్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. చట్టరీత్యా నేరమైన విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు దాడులు నిర్వహించి, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురుమోహన్ రెడ్డి, ఇతర ఎఇలు, జేఈలు, అకౌంట్స్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమగంపల్లి పంచాయతీ లో విలీనం చేయొద్దు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడపజిల్లా శ్రీఅవధూత కాశినాయన మండలం అమగంపల్లి గ్రామ పంచా యతిలో ఇటుగుళ్ల పాడు గ్రామపంచాయతీలోని అక్కంపేట, కొట్టాలపల్లి గ్రామాలు విలీనం చేయొద్దని అమగంపల్లి గ్రామ పంచాయతీ ప్రజలందరు ముక్తకంఠంతో చేతులు జోడించి నమస్కరించి జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తున్నారు. అమగంపల్లి కేంద్రంగా అమగంపల్లి, అంబవరం, జ్యానేసుపేట, రామచంద్రాపురం గ్రామాలతో 2000 సంవత్సరంలో గ్రామ పంచాయతిగా ఏర్పడింది. అప్పటి నుండి నేటివరకు అమగం పల్లి గ్రామ పంచాయితీలో గుడిమె చిన్నమ్మ (ఎస్సి), గుండ్లకుంట శ్రీరాములు (బిసి), షేక్ మున్ని (ఓసి), ప్రస్తుతం అయ్యపు సౌమ్య దీప్తి (ఓసి) లు సర్పంచులుగా ఎలాంటి మచ్చ లేకుండా ఒత్తిడిలు గానీ, గలా టలు, కక్ష్యలు గాని, కార్పణ్యాలు, పోలింగ్ బూతుల్లో అలజడి గాని లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగి ప్రజలకు ఎలాంటి సమస్యలు, లేకుండా సౌకర్యవంతమైన పాలనా అందిస్తున్నారు. అయితే ప్రతి ఎన్నికల్లో అక్కంపేట, కొట్టాల పల్లి గ్రామాలకు చెందిన నాయకు లు, ప్రజలు ప్రతి చిన్న దానికీఘర్షణ లుపెట్టుకొని,అశాంతికలిగిస్తూశాతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండ టంతో పాటు ఎన్నికల భూతులో ఘర్షణలు పడుతూ ప్రజలను ఓట్లు వేయనీయకుండ భయాందోళనలు కలిగిస్తున్నారన్నారు.ఇది గమనించి న ప్రభుత్వం అమగంపల్లి నుపంచా యతీ గాచేశారు.అక్కంపేట,కొట్టాల పల్లి గ్రామాలకు చెందిన కొందరు రాజకీయ స్వార్థనాయకులుఇటుగు ళ్లపాడు గ్రామ పంచాయతీ నుండి అమగంపల్లి పంచాయతీ లో చేర్చా లని రాజకీయ పావులు కదుపుతు న్నారని,వాటిని పరిగణనలోకి తీసుకోకుండాఅమగంపల్లిలోవేటినికలప కుండాయధావిధిగాఉంచి,ప్రశాంతంగాప్రజలుఉండేలాచూడాలనికోరారు. రాజకీయ పంథాతో విలీన దిశ గా అడుగులు వేస్తే న్యాయస్థానం ఆశ్రయిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి కి ఇప్పటికే విలీన రిజల్వేషన్లు పంపా లని లేఖలు పంపారన్నారు. వాటిని విరమించు కోవాలని కోరారు.

# సిద్ధవటం-ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలంటూ నిరసనలు

## - భాకరాపేటలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు




ప్రజా భూమి ఒంటిమిట్ట,:

సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేటలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. "రాయచోటి మాకొద్దు %-% కడప మా ముద్దు" అంటూ పాల్గొన్న ప్రజలు నినాదాలు చేశారు రెండవ రోజు దీక్షలో కూర్చున్నవారు: కొత్తమద్ది వెంకటసుబ్బయ్య (కేవీ), కాడే శ్రీనివాసులు నాయుడు, కాడే చెంచయ్య నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, సుబ్బరామిరెడ్డి, ఏకుల రాజేశ్వర్ రెడ్డి, సామర్ల సిద్ధయ్య, బాలినేని సుబ్బరాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, ఓబుల్ రెడ్డి తదితరులు.వారు మాట్లాడుతూ ఒకప్పుడు సిద్ధవటం జిల్లా కేంద్రంగా ఉండేదని, ఆ తర్వాత కడపకు మార్చినా కూడా ఈ రెండు మండలాలకు కడపతో గట్టి అనుబంధం కొనసాగిందని పేర్కొన్నారు. తాజా గెజిట్ ప్రకారం సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని, రాయచోటికి వెళ్లాలంటే దాదాపు 100 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కడప జిల్లాతో ముడిపడి ఉన్నాయని, అందుకే ఈ రెండు మండలాలను మళ్లీ కడప జిల్లా పరిధిలోనే ఉంచాలని డిమాండ్ చేశారు.దీక్షలకు సంఘీభావంగా సింగిల్ విండో అధ్యక్షుడు దారపునేని దశరథ రామానాయుడు, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూరి వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు. సిద్ధవటం కోట, ఒంటిమిట్ట దేవస్థానం వంటి చారిత్రిక%-%పవిత్ర ప్రదేశాలు ఈ ప్రాంత గౌరవమని వారు గుర్తుచేశారు.భాకరాపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సహా పలువురు స్థానికులు దీక్షాకార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. సిద్ధవటం జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, పలువురు స్కూల్ కరస్పాండెంట్లు, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధులకు ఉచితంగా దుస్తులు, దుప్పట్ల పంపిణీ




ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల లోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు, చలి దుప్పట్లను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాద్ రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి గారల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట గ్రామపంచాయితీ సర్పంచ్ కల్లూరు రమణారెడ్డి చేతుల మీదుగా చుట్టుపక్కల గ్రామాల టేకురు పేట, టేకూరు, సిద్ధవరం, తోకల పల్లె, ఫాతిమాపురం, కప్పలపల్లె, తిరువెంగళపురం, ముసల్ రెడ్డి పల్లె నుండి వచ్చిన 150 మంది వృద్ధులకు ఉచితంగా దుస్తులు, చలి దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద వృద్ధులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు మా పంచాయతీ పరిధిలోని గ్రామాలలో అందజేయాలని కోరుచున్నాము అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వృద్ధులు, గ్రామ సర్పంచి సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కడపలో కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపనలు

## ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి

ప్రజాభూమి,కడప సిటీ :

గురువారంకడప నగరం 4వ డివిజన్ శాంతి నగర్లో 41.30 లక్షల, రోడ్డు నిర్మాణం, 4.2 లక్షలతో కొత్త బోర్ వెల్,4 లక్ష లతో డ్రైనేజీ కల్వర్టుల నిర్మాణం కోసం గురువారం స్థానిక ఎ మ్మెల్యే మాధవిరెడ్డి భూమిపూ జ కార్యక్రమం నిర్వహించ్చారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకడపనగరాన్నిఅభివృద్ధి పరుస్తూ వెళుతున్నాం. నగరం లోఅన్ని ప్రాంతాల్లో మౌళిక వస తుల కల్పనకు కుటమి ప్రభు త్వం కృషి చేస్తున్నాము అన్నా రు.ఈ కార్యక్రమంలో ఆఫకాఫ్ చైర్మన్,4 వ డివిజన్ ఇంచార్జి యాటగిరి రాంప్రసాద్, టిడిపి నేతలు చల్లా రాజా, ఆవుల వెంకటేష్, పసుపులేటి వినోద్, ప్రసన్న,తదితరులు పాల్గొన్నా రు.



# పులివెందుల ఎస్ఐ గా తిమోతి బాధ్యతలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా తిమోతి బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహి స్తున్న ట్రైనీ ఎస్ఐ అనిల్ కుమార్ కలసపాడు కు బదిలీ కాగా ఆయన స్థానంలో కలసపాడు ఎస్సైగా పనిచేస్తున్న తిమోతి పులివెందుల ఎస్సైగా నియమితులైనారు.గురువారం పోలీస్ స్టేషన్లో బాధ్యత లు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు అలాగే మట్కా,పేకాట, క్రికెట్ జూదాలను అరికడతామని ఆయన తెలిపారు.

# రవాణా మరియు క్రీడా యువజనుల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలిసిన మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో



రవాణా మరియు క్రీడా యువజన శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా లక్కిరెడ్డిపల్లి మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఏపీఐఐసీ జోనల్ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి సిద్ధక వెంకట్రామిరెడ్డి మర్యాదపూర్వక కలిశారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల అభివృద్ధి గురించి పలు విషయాలకు చర్చించినట్లు తెలిపారు.

# యువత ప్రతిభకు కూటమి ప్రభుత్వం భరోసా

## -అండర్-17 హాకీ ఫైనల్ మ్యాచ్ కు ఎమ్మెల్సీ

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని ధ్యాన్చంద్ క్రీడా మైన మైదానంలో ఎస్ జి ఎఫ్ వారు నిర్వహించిన 69వ ఆంధ్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్న మెంట్ లో భాగంగా జరిగిన అండర్-17 హాకీ ఫైనల్ మ్యాచ్ కు ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి హాజర య్యారు. ఈ సంద ర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసు కున్నారు. అనంతరం ఆయన మ్యాచ్ తిలకించారు. ఈ హాకీ టోర్నమెంటులో మొదటి స్థానం కడపటీం, రెండవ స్థానం విశాఖపట్నం, మూడో స్థానం పశ్చిమగోదావరి జిల్లా టీమ్ లు గెలుపొం దాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత ప్రతిభకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుంద న్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి టోర్నమెంటులో పాల్గొని ఎన్నో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ముఖ్యంగా విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడతాయని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం లభిస్తుందన్నారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కిరణ్, రాగేష్ బాబు, విక్టరీ, కొండారెడ్డి, విజయప్రసాద్ రెడ్డి రమేష్ బాబు, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

## -వైకాపా కార్యకర్తను కొట్టిన టిడిపి కార్యకర్త

## -ఎంపీకి విన్నవించుకున్న బాధ్యుడు రఫీ

ప్రజాభూమి, పులివెందుల టౌన్



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన రఫీ ని మూడు రోజుల కిందట టిడిపి కార్యకర్త దాడి చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీ వైఎస్ అవినా ష్ రెడ్డిని రఫీ వైకాపా నాయకులు కలిసి విషయాన్ని ఆయనకు తెలియజేశారు. దీంతో అసహనం వ్యక్తం చేసినఎంపి వైయస్ అవినాష్ రెడ్డి తొందర పడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి జగనన్న చెప్పిన మాట ప్రకారం మనం నడుచుకుందామన్నారు. కర్మ ఫలాలు ఎవరిని వదిలిపెట్ట మన్నారు. కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి,పక్రుదిన్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# దేవరాజ్ మృతదేహానికి నివాళులర్పించిన చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల టౌన్



పట్టణంలోని క్రిస్టియన్ లైన్ కు చెందిన వైకాపా కార్యకర్త దేవరాజ్ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మున్సివల్ చైర్మన్ డా వల్లెపు వరప్రసాద్ దేవరాజ్ మృత దేహానికి వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. కార్యకర్తలకు వైకాపా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

## -జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

ప్రజా భూమి అన్నమయ్య జిల్లా బ్యూరో



రామాపురం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పి జి ఆర్ ఎస్ ,రి సర్వే తదితర అంశాలపై సమీక్షించి కార్యాలయం సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం రాయచోటి డివిజన్లోని 08 మండలాలకు సంబంధించిన 41 వెబ్ ల్యాండ్ మార్పుల దస్త్రాలపై చర్యలు తీసుకునేందుకు స్వయంగా క్షేత్ర క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత మండల తాసిల్దారులతో చర్చించి సదరు దస్త్రాలపై చర్యలు తీసుకున్నారు.

# ప్రజా శ్రేయస్సే మా అభిలాష

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్లో కొన్ని పార్సిల్ లారీల సర్వీస్ వల్ల నిత్యం ప్రజలు వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదేమని అడిగితే స్థానికుల పై వ్యాపారస్తుల పై పార్సిల్ లారీ వాళ్ళు తిరగబడుతూ దుర్భాషలాడుకుంటున్నారు. నెల్లూరు నుంచి గూడూరు నుంచి నిత్యం పలు వ్యాపారాలకు సంబంధించిన వస్తువులను కొన్ని కంపెనీలకు చెందిన పార్సిల్ సర్వీస్ వారు విద్యానగర్ కోట ప్రాంతాలకు తీసుకువస్తూ..వాటిని ఈ ప్రాంత వ్యాపారస్తులకు అందించే నిమిత్తం గూడూరు దుగరాజపట్నం రోడ్డు పై విద్యానగర్ గాంధీ బొమ్మ వద్ద రోడ్డు పై సగం లారీ నుంచి అటు ట్రాఫిక్కు ఇటు స్థానిక చిన్న చిన్న



వ్యాపారాలు చేసే వారికి ఇబ్బందికరంగా మారుతున్నారు. రోడ్డుకు అటు ఇటు పెద్ద వ్యాపారాల వారు కాకుండా చిన్న చిన్న చిరు వ్యాపారాలు లారీ పార్సెల్ సర్వీస్ వారి చేష్టలకు వారి వ్యాపారాలు జరగక ఇదేమని ప్రశ్నిస్తే చిరు వ్యాపారుల పై లారీ డ్రైవర్లు మండిపడుతూ వివాదాలకు దిగుతున్నారు. స్థానికంగా ఉండే పెద్ద వ్యాపారులకు చిరు ధాన్యాలు మెడికల్ సంబంధించిన పార్సెల్లు ఇలా ఎన్నో రకాల వ్యాపారాలకు సంబంధించి నెల్లూరు నుంచి పార్సెల్ సర్వీస్ వారు లారీల ద్వారా పంపుతున్న వస్తువులను దింపే సమయంలో ఈ మార్గంలో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులు దీని గురించి ప్రశ్నిస్తే అక్కడ వివాదాలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఇదే తంతు జరుగుతోంది. దీనిని అరికట్టాల్సిన నియంత్రించాల్సిన కోట పోలీస్ స్టేషన్ వారు ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొని ఉంది. గతంలో విద్యానగర్ గాంధీ బొమ్మ వద్ద ట్రాఫిక్ నియంత్రించేందుకు పోలీసులను స్థానిక కోట రక్షణ నిలయ అధికారి నియమించేవారు. ఇప్పుడు ట్రాఫిక్ ను నియంత్రించడంలో కోట పోలీసు వారు విఫలమయ్యారు. వారానికి ఒకసారి ట్రాఫిక్ లో నియంత్రించాల్సిన పోలీసు సిబ్బంది గాంధీ బొమ్మ వద్ద వారి వాహనాన్ని రోడ్డు పై ఉంచి వాహనాలను చెక్ చేస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నిత్యం రద్దీగా ఉండే విద్యానార్ గాంధీ బొమ్మ వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమించి ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలని విద్యానగర్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు...

## ఫార్మసీ కళాశాలల్లో ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి : ఫార్మా కౌన్సిల్ ఆఫ్ ఇండియా

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాలలో గురువారం నాడు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్



అటెండెన్స్ సిస్టమ్ పై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపల్ మరియు నోడల్ అధికారుల కోసం ప్రత్యేక ఓరియంటేషన వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డా. యం. నీరంజన్ బాబు మాట్లాడుతూ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి అని, జనవరి 1, 2026 నుండి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రములో ఏఈ బీఏఎస్ నమోదు, ఫ్యాకల్టీ ఐడి ఆధారిత ధృవీకరణ, బయో మెట్రిక్ పరికరాల రిజిస్ట్రేషన్ మరియు డిసెంబర్ 31, 2025 వ తేది లోపు పూర్తి చేయాల్సిన తప్పనిసరి దశలను, వర్క్ షాప్ లో వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, నో డల్ ఆఫీసర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైఫ్ ప్రెసిడెంట్ జషు భాయ్ హిరాభాయ్ చౌదరి రాజరై మాట్లాడుతూ ఫార్మసీ కౌన్సిల్ ఆమోదిత ఫార్మసీ విద్యాసంస్థలు తప్పనిసరిగా అనుసరించవలసిన తప్పనిసరిగా అనుసరించవలసిన కంప్లయెన్స్ విధానాలను సవినయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఐ.టి. ఛైర్మెన్ సత్యమూర్తి గౌరవ అతిధిగా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కైలాసం కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి

నారాయణవనం



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కైలాసం అతని భార్య తిరుపతిలోని రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురు వారం ఎమ్మెల్యే ఆదిమూలం తనయుడు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ పరామర్శించారు. భీముని చెరువు పంచాయతీకి చెందిన నడ్డి కైలాసం కుటుంబం కళ్యాణపురం పంచాయతీ పద్మావతి నగర్ లో కాపురం ఉంటున్నారు. రెండు రోజుల క్రితం సిద్ధార్థ ఇంజనీర్ కళాశాల వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు ఏర్పడ్డాయి. సమాచారం తెలుసుకున్న సుమన్ కుమార్ వారిని పరామర్శించి వారికి మెరుగైన సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వపరంగా తమ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## శ్రీ సిటీ ఫేజ్ -2 కు భూసేకరణ పనులు వేగవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

శ్రీ సిటీ ఫేజ్ -2 కు సంబందించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు శ్రీ సిటీ ఫేజ్ -2 కి సంబందించి వెబ్ ల్యాండ్, ఎల్ జి ఫేజ్-1,2 పెండింగ్ భూసేకరణ పనులు, కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ -2, ఎల్ జి ఫేజ్ -1,2కు సంబందించి పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సత్యవేడు వరదయ్యపాలెం తహసీల్దార్లు,ఆర్ఐ లు, విఆర్ఓ లు, కలెక్టరేట్ భూసేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి -సీఐ సత్యనారాయణ

ప్రజాభూమి-ప్రతినిధి – రాపూరు:

మండల పరిధిలోనే భోజనపల్లి రోడ్డు వద్ద ఎస్.ఐ వెంకట్ రాజేష్,తమ సిబ్బంది తో కలిసి గురువారం పలు వాహనాలకు తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ద్విచక్రవాహ దారులు హెల్మెంట్ ధరించని వారికీ,డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సరైన పత్రలు లేకపోయినా,మితిమించిన వేగంతో వాహనాలు నడిపిన,అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి చలానా విధించడం జరిగింది.అంతే కాకుండా ఎస్.ఐ వెంకట రాజేష్ వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది.



## మండలంలో ప్రతి వ్యవసాయ రైతుకు యూరియా అందిస్తాము

### రబీ సీజన్ వరి రైతులు ఆందోళన చెందవద్దు - మండల వ్యవసాయ అధికారి మమత

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలంలో వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకి యూరియా అందిస్తామని, రబీ సీజన్లో వరి పంట పెట్టే రైతులకు దశలవారీగా యూరియా అందిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సింగల్ విండో కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో యూరియా పంపిణీలో అవకతవకలపై





వస్తున్న వార్తలో అవాస్తవమని తెలిపారు. తను రైతులను నేరుగా కలిసి వారి యొక్క పొలాలను సందర్శించి యూరియా మీకు ఎందుకు అందలేదు అనే వాస్తవాలను తెలుసుకున్నానని, వాళ్లకి యూరియా ఇప్పట్లో అవసరం లేదని ఒక మూట ఇచ్చినందున తదుపరి యూరియా అవసర పడుతుందని అనే విషయం పైనే ఆందోళన చెందారని రైతులు తెలియజేశారు అన్నారు. మండలంలో రైతుకి యూరియా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే వరి పంట పెట్టేరైతులకు దశలవారీగా ప్రతి ఒక్క పులివర్తి నాని సహాయ సహకారాలతో ప్రతి వ్యవసాయ రైతుకి యూరియా అందిస్తామని తెలిపారు. సచివాలయాల్లో యూరియా తీసుకునే సందర్భంలో రైతులు కొంత సమయం వేచి ఉండాల్సిన అవసరం ఉందని కారణం రైతు యొక్క వివరాలు నమోదు ప్రక్రియ, డబ్బులు జమ చేసుకోవడం వల్ల కొంచెం ఆలస్యం అవుతుంది తప్ప గంటల తరబడి రైతులను ఎప్పుడు వేచి ఉంచ లేదన్నారు. ఎలాంటి రాజకీయాలకి తావు లేకుండా ప్రతి రైతుకు యూరియా అందించడం మా బాధ్యత అని తెలియజేశారు.మండలంలో 2255 బ్యాగులఏరియా పంపిణీ జరిగిందని తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5జి మొబైల్స్

### - అందజేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5జి మొబైల్స్ అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2,492 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, 97 మంది సూపర్వైజర్లకు, మరియు 12 మంది బ్లాక్ కో-ఆర్డినేటర్లకు నూతన శాంసంగ్ 5జి మొబైల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంక్షేమం, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కొ ఆర్డినేటర్ లకు 5జి మొబైల్ ఫోన్లను అందజేయడం జరిగిందని, అంగన్వాడీ కార్యకర్తలు విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న సేవలను అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు సంబంధించిన వివరాలు నమోదు, ప్రభుత్వ పథకాల అమలులో సమర్థతను పెంచడానికి ఈ మొబైల్స్ ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మొబైల్ ఫోన్స్ ధర ఒక్కొకటి రూ.14000 వంతున మొత్తం 2601 మొబైల్స్ కి సుమారుగా రూ.3.64 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అధునాతన మొబైలు ఫోన్ లు వినియోగించుకుని రోజువారీ విధులలో వేగం పెంచి పారదర్శకంగా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని అంగన్వాడీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మొబైల్ పంపిణీ ద్వారా జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంత బాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంత బాయి, నోడల్ ఆఫీసర్ వాసంతి, రేణిగుంట సిడిపిఓ కృష్ణవేణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించిన మంత్రాలయం పీఠాధిపతి

### - సాంకేతిక వినియోగంలో టీటీడీ ప్రణాళికలు

### అమోఘమని కితాబు



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన సందర్భంగా టీటీడీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భక్తులకు మేలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. భక్తులకు ఎప్పటికప్పుడు మేలు చేసే విధంగా సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అభినందనలు తెలియజేశారు. ఆ తర్వాత స్వామీజీ తిరుమలలో టీటీడీ నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 (పిఏసి-5) ను సందర్శించారు. భక్తుల కోసం టీటీడీ చేస్తున్న ఏర్పాట్లు అనిర్వచనీయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవోతో స్వామీజీ మాట్లడుతూ మంత్రాలయంలో కూడా ఈ తరహా విధానాలను అనుసరించి భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపడతానని తెలియజేశారు.

## పిజిఆర్ఎస్ అర్జీ పై డిపిఓ విచారణ

ప్రజాభూమి ప్రతినిధి – సైదాపురం:



మండలం పరిధిలోని అన్నమరాజు పల్లి గ్రామస్తురాలు కృష్ణవేణి పిజిఆర్ఎస్ లో తమ పొలంలో నీరు నిల్వ ఉన్నందున.వర్షపు నీటిని తొలగించు విషయమై అర్జీ నమోదు చేయగా.జిల్లా పంచాయతీ అధికారిణి వసుమతి, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తదుపరి చర్యల నిమిత్తం నెల్లూరు జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు.

## తిరుమలలో ప్రయోగాత్మకంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై అదనపు ఈవో సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో ప్రయోగాత్మకంగా తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-5 (పిఏసి-5) లో ఏర్పాటు చేసిన రెక్లెయిమ్ డిపాజిట్ రీఫండ్ మిషన్లకు విశేష స్పందన రావడంతో తిరుమలలో ఈ మిషన్లను మరి కొన్నింటిని పరిశీలనాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తిరుమలలో టెట్రాపాక్ మరియు టిన్ లలో పానీయాలను స్వీకరించిన అనంతరం భక్తులు ఎక్కడంటే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ రీఫండ్ మెషిన్ల లో వేస్తే తిరుమలలో పరిశుభ్రత మరింత మెరుగు పడేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ విషయం పై తిరుమలలోని వ్యాపారులు, టెట్రా ప్యాక్ డీలర్లు కూడా తోటి వారిలో అవగాహన కల్పించాలని కోరారు. స్వచ్ఛ తిరుమలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడంలో భాగంగా ఒక ఉద్యమంలా రెక్లెమ్ రీసైకిల్ మెషిన్లపై భక్తులకు విస్తృతంగా అవగాహన కల్పించి తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో మరిన్ని మెషిన్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ ఫణి కుమార్ నాయుడు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, వేంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధు సూదన్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, రెక్లెమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓ.బి.ఆర్ కండ్రిగ రోడ్డు మరమ్మతులకు రు.2.28 కోట్లు మంజూరు



ప్రజాభూమి ప్రతినిధి – వడమాలపేట

మండలం ఓ.బి.ఆర్ కండ్రిగ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బ తిని గుంతలమయంగా మారింది. రోడ్డు గతుకులుగా ఏర్పడడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డును గత పాలకులు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ సమస్యను ప్రజలు గ్రీవెన్స్ నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులకు రు.2.28 కోట్లు మంజూరు చేశారు.

# టిటిడి డైరీలు, క్యాలెండర్లకు భక్తుల నుండి విశేష స్పందన

## • ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు • డిడి తీసి పంపినా పొందవచ్చు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



టీటీడీ ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తుల నుండి విశేష స్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సరం 12 పేజీల క్యాలెండర్లు – 13 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు – 75 వేలు, పెద్ద డైరీలు – 8.50 లక్షలు, చిన్నడైరీలు – 3 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.50 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు – 2.50 లక్షలు, శ్రీపద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు – 10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు – 3 లక్షలు, టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లు – 10 వేలు అత్యంత ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచింది. ధరలు ఇలా ఉన్నాయి. 12 పేజీల క్యాలెండర్ 130 రూపాయలు, డీలక్స్ డైరీ రూ.150, చిన్న డైరీ రూ.120, టేబుల్ టాప్ క్యాలెండర్ 75 రూపాయలు, 6 పేజీల 3డి డిజిటల్ క్యాలెండర్ రూ.450 శ్రీవారి పెద్ద క్యాలెండర్ రూ.20, శ్రీ పద్మావతి అమ్మవారి క్యాలెండర్ రూ.20, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్ రూ.15, తెలుగు పంచాంగం క్యాలెండర్ – రూ.30, టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లు – రూ.130,

**తిరుమల, తిరుపతిలో** తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయి.

**బయటి ప్రాంతాల్లో :** చెన్నైలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలు విక్రయిస్తున్నారు. అదేవిధంగా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తుల కోసం డైరీలు, క్యాలెండర్లు సిద్ధంగా ఉంచారు.

**ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు :** అదేవిధంగా డైరీలు, క్యాలెండర్లు టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులకు విక్రయిస్తోంది. ఇందులో 12 పేజీల క్యాలెండర్, డీలక్స్ డైరీ, చిన్న డైరీ, టేబుల్ టాప్ క్యాలెండర్, 6 పేజీల 3డి క్యాలెండర్ లను టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న భక్తులకు తపాలా శాఖ ద్వారా పంపబడుతుంది.

**డిడి తీసి పంపొచ్చు :** భక్తులు డిడి తీసి పంపినా టిటిడి క్యాలెండర్, డైరీలను పొందవచ్చు. ఇందుకోసం " కార్యనిర్వహణాధికారి, టిటిడి, తిరుపతి " పేరిట ఏదైనా జాతీయ బ్యాంకులో డిడి తీసి కవరింగ్ లెటర్‌తో కలిపి ష డెప్యూటీ ఈవో, పుస్తక ప్రచురణల విక్రయ విభాగం, ప్రెస్ కాంపౌండ్, కెటి.రోడ్, తిరుపతి " అనే చిరునామాకు పంపాల్సి ఉంటుంది. తపాలా శాఖ ద్వారా భక్తులకు టిటిడి క్యాలెండర్, డైరీలను పంపడం జరుగుతుంది. రవాణా ఛార్జీలను అదనంగా తపాలా శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. క్యాలెండర్, డైరీలకు సంబంధించిన ఇతర సమాచారం కోసం 0877–2264209 నంబర్లలో సంప్రదించవచ్చు అని టీటీడీ తెలిపింది.

# యూరియా పై రాజకీయం చేస్తే రైతులు క్షమించరు : టిడిపి అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి

## మండలంలో ప్రతి వ్యవసాయ రైతుకు యూరియా అందిస్తున్నాం -ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



యూరియా పంపిణీ పై రైతులతో రాజకీయం చేయడం వైసిపి పార్టీ కి తగదని రామచంద్రాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. ఇప్పటివరకు మండలంలో ఉన్న రైతులకు 2255 యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరో రెండు రోజుల్లో 1200 యూరియా బస్తాలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలో సింగల్ విండో కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ మండలంలో యూరియా పంపిణీ లో అవకతవకలు జరగాయని వస్తున్న వార్తలు అవాస్తవమని తెలియజేశారు. వైకాపా పార్టీ రైతులతో రాజకీయాలు చేస్తుందని, గత ఐదేళ్లలో రైతులను కూలీలుగా మార్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు. ప్రతి రైతుకు యూరియా అందించడం కూటమి ప్రభుత్వ బాధ్యతని తెలియజేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి రాజకీయ ప్రమేయాలు లేవని ప్రతి రైతుకు పారదర్శకంగా యూరియా అందించామని తెలిపారు. రభి సీజన్లో వరి పంట వేసే ప్రతి రైతుకు దశలవారీగా యూరియా అందిస్తామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండా ఎమ్మెల్యే పులివర్తి నాని అనుక్షణం వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసి ప్రతి మండలంలోని రైతులకు యూరియా అందించాలని ఉద్దేశంతో రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గానికి ఎక్కువ మోతాదులో యూరియా తెప్పించారని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 2255 బస్తాల యూరియా పంపిణీ చేశామన్నారు. రాజకీయాల కతీతంగా రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు చేకూరి జనార్దన్ చౌదరి. నాయకులు రావిల్ల గిరి నాయుడు, కోలా హరిప్రసాద్, మధుసూదన్ రెడ్డి, జగదీష్, కోటీశ్వర్ రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రయాణం లో హెల్మెట్ తప్పనిసరి- సిఐ సంగమేశ్వర రావు, ఎస్సై నాగరాజు

- ద్విచక్ర వాహనదారులకు పోలీస్ వారి విజ్ఞప్తి!
- సెక్షన్ 194(డి) ఆఫ్ మూవీ యాక్ట్ ప్రకారం హెల్మెట్ ధరించండి తప్పనిసరి
- డిసెంబర్ 15వ తేదీ 2025 నుండి అమలు నో హెల్మెంట్ - నో పెట్రోల్





ప్రజాభూమిప్రతినిధి – పెళ్లకూరు

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు,నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ప్రాణాలను రక్షించే కవచమని, దానిని ఒక అభిరుచి కాకుండా బాధ్యతగా తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనం నడపడం ఒక హక్కు అయితే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఒక బాధ్యత అని చెప్పారు.దీనికి తోడు వాహనదారులు లైసెన్స్,ఆర్ సి,ఇన్సూరెన్స్,పియూసి పత్రాలు కలిగి ఉండటం, ఎక్కువ మంది ద్విచక్రవాహనంపై ప్రయాణించకపోవడం వంటి నియమాల్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న చర్యలను అందరూ అర్థం చేసుకుని సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పెళ్లకూరు ఎస్సై నాగరాజు, తన సిబ్బందితో కలిసి పాల్గొని రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన పెంచేలా పిలుపునిచ్చారు.

# పెరుమాలపల్లిలో భారీ దొంగతనం

## •10 లక్షల విలువ గల నగలు దోపిడి •320 గ్రాముల బంగారం అపహరణ

ప్రజాభూమిప్రతినిధి – తిరపతి నెరవిభాగం



తిరుపతి రూరల్ మండలం, పెరుమాళ్ళ పల్లి పంచాయతీ ఎస్వి నగర్ ఓ ఇంటిలో 10 లక్షల నగదు, 320 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ జరిగింది అని బాధితులు పోలీసులకు పిర్యాదు చేసారు. తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెరుమాలపల్లి పంచాయతీ ఎస్వి నగర్లో కాపురం ఉంటున్న మురళీమోహన్ (55) టిటిడి పరిధిలో తిరుచానూరు అమ్మవారి టెంపుల్ లో దబేదర్గా విధులు నిర్వహిస్తున్నారు. అతను తన ఇంటిలో దొంగతనం జరిగింది అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎం ఆర్ పల్లి సిఐ టి చిన్న గోవిందు తెలిపిన వివరాల మేరకు పదవ తారీఖున 12 గంటల 30 నిమిషాలకు డ్యూటీ నిమిత్తం మురళీమోహన్ ఇంటి నుండి వెళ్ళాడు అదే రోజు అతని భార్య వల్లేటి జ్యోతి, తమ కూతురు ఎంగేజ్మెంట్‌కు సంబంధించి బెంగళూరు వెళ్లే ముందు ఇంటిలో ఉన్న రూ.10,00,000/- నగదు మరియు సుమారు 320 గ్రా. బంగారు నగలను రెండు వేర్వేరు బీరువాలలో భద్రపరిచి, బీరువాలకు తాళాలు వేసి, తాళాలు బీరువా పైనే, పక్కనున్న హ్యాంగర్‌కు తగిలించారు. ఇంటి మెయిన్ తలుపుకు తాళం వేసి ఆ కీస్‌ను తమ అన్నగారి భార్య రాణమ్మకు ఇచ్చి వెళ్లారు. 11వ తరికన ఉదయం 11 గంటల సమయంలో ఫిర్యాదుదారుని చిన్న కుమార్తె గాయత్రి, రాణమ్మ వద్ద నుండి తాళం తీసుకుని ఇంటికి వెళ్లగా తలుపు కొద్దిగా తెరచి ఉండటం, తాళం బలవంతంగా పగులగొట్టబడిన ఆనవాళు ఉండటం గమనించింది. ఇంట్లోకి వెళ్లి చూడగా రెండు బెడ్‌రూమ్‌లు మొత్తం అస్తవ్యస్తంగా ఉండటం, బీరువాలు తెరిచి బట్టలు చిందరవందరగా పడివుండటం, బంగారం పెట్టిన బాక్సులు ఖాళీగా ఉండటం గమనించింది. వెంటనే తండ్రికి సమాచారం ఇచ్చి, ఫిర్యాదుదారుడు ఇంటికి వచ్చి పరిశీలించగా ఇంటి వెనుక భాగం/పై భాగం నుండి ప్రవేశించిన సూచనలు, పగులగొట్టిన తాళం, బీరువా కీస్ తీసుకుని తెరిచిన గుర్తులు కనిపించాయి. తనిఖీలో రూ.10 లక్షలు నగదు, 320 గ్రా. విలువైన బంగారం పూర్తిగా దొంగిలించబడినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అటల్ - మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయండీ

## - భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా వారి సేవలకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్. మాధవ్ సారథ్యంలో చేపడుతున్న అటల్–మోదీ సుపరిపాలన యాత్ర ను విజయవంతం చేయాలని కోలా ఆనంద్ బీజేపీ కార్యకర్తలును కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక బీజేపీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ పాల్గొన్నారు. కోలా ఆనంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ 14 వ తేదీన సాయంత్రం 3.00 గంటలకు రేణిగుంట మండలంలో మర్రిగుంట నేషనల్ హైవే సర్కిల్ వద్ద విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కోలా గోవర్ధన్, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రజ్ఞాశ్రీ, కన్నా వెంకటేశ్వర్లు, కుప్ప ప్రసాద్, యుగంధర్, గోవర్ధన్, శ్రీపురం సుధాకర్, సీనియర్ నేతలు చిలకా రంగయ్య, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, తానికొండ్ల భరత్, రామ్ ఉమా సింగ్, చెందు, రవి తేజ, తులసీ, ఇత్తడి మహేష్, కిరణ్ పాల్గొన్నారు.

# సృజనాత్మక పోటీలు బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతుల విద్యార్థుల కోసం వ్యాసరచన, స్పీచ్, డ్రాయింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. అనంతరం బాల్యవివాహాల నివారణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించే లక్ష్యంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి శంకర్ నారాయణ జేమ్స్ డిక్షనరీ, రెండవ బహుమతి, ఈజీ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్, మూడవ బహుమతి, అమృత అడ్వాన్స్ స్పోకెన్ ఇంగ్లీష్ లు ఉన్నారు. విజేతలకు బహుమతులు అందజేసిన వారిలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఐసి డి ఎస్ సూపర్వైజర్ యమున విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని వారు తెలియజేశారు.

# ఏపీలో వైద్య విద్యా రంగాన్ని కాపాడాలి పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి డిమాండ్

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి



ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యా రంగంలో నెలకొన్న ప్రస్తుత సంక్షోభంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాలలో బాగంగా మంగళవారం అత్యంత ముఖ్యమైన ప్రజా సమస్యలు ప్రస్తావించే అధికరణ 377 కింద రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజల ధనంతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యను విస్తరించాలనే సదుద్దేశంతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది. వీటిలో ఇప్పటికే 7 కాలేజీల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరికొన్ని చివరి దశలో ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారు. అయితే, నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న కాలేజీలకు కూడా అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న అనవసర జాప్యం అత్యంత దురదృష్టకరమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం కారణంగా, ఈ విద్యాసంవత్సరంలో సుమారు 1000కి పైగా ఎంబీబీఎస్ సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండటంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని డాక్టర్ గురుమూర్తి తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యాలు కేవలం లాభాపేక్షతో పనిచేస్తాయని, అదే జరిగితే పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు వైద్య సేవలు దూరమవుతాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కాలేజీలకు వెంటనే అనుమతులు మంజూరు చేసి, ఏపీలో ప్రభుత్వ వైద్య విద్యా రంగాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


# గ్రామ పరిశుభ్రత నా బాధ్యత సర్పంచ్ బందిలి పోలమ్మ

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీ రెవెన్యూ గ్రామాలలో దిత్వా తుఫాను అధిక వర్షాల కారణంగా నీరు నిల్వ చేరిపోయి అంగన్వాడీ భవనం,పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల లు,రోడ్లు,గుడి తదితర ప్రదేశాలు మురికి నీరు నిల్వ చేరిపోయి విషపూరితమైన రోగాలు ప్రబలించే దోమలు వాటి గుడ్లు పెరిగి పోయి నందువలన వైసీపీ నాయకుడు బందిలి వెంకటయ్య సతీమణి పంచాయతీ సర్పంచ్ బందిలి.పోలమ్మ గ్రామస్తుల కోసం బ్లీచింగ్ పౌడర్ ను పంచాయతీ కార్మికుల దగ్గర పిచికారి చేపించింది.నెల్లిపూడి పంచాయతీ కొరకు బందిలి వెంకటయ్య గ్రామ అభివృద్ధి విషయాలలో గ్రామ ప్రజల ఇబ్బందుల కొరకు ప్రతి విషయంలో ముందుండి అధికారుల దగ్గర నుంచి పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేస్తారన్నది గ్రామస్తులు తెలియజేస్తున్నారు.మండలంలోని ప్రతి పంచాయతీ తమ బాధ్యతగా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని వర్షాల కారణంగా మురికి గుంటల్లో,గ్రామంలో రోగాలు బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన బాధ్యత ప్రతి సర్పంచ్ పై ఉందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నెల్లిపూడి పంచాయతీ సర్పంచ్ బదిలీ పోలమ్మ బ్లీచింగ్ పౌడర్ ను శానిటైజేషన్ చేపిస్తున్నందుకు గ్రామస్తులు హర్షధ్వనాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజాదర్బార్



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు, వాటి పరిష్కారానికై శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజా దర్బార్ ఏర్పాటు చేయబడింది. నేడు శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ నందు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపడం లక్ష్యంగా ఈ దర్బార్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి వెల్లడించారు. ప్రజల వద్దకు అధికారులు, ప్రజాప్రతినిధులు చేరే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోందని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు.

# శ్రీవారిమెట్టు మార్గంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పర్యవేక్షణకు వివిధ విభాగాల అధికారులు హాజరు ..!

**– శ్రీవారిమెట్టు మార్గంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన..**



ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు, శ్రీవారిమెట్టు నడక మార్గంలో టీటీడీ మరియు జిల్లా స్థాయి అధికారుల బృందం పర్యటించింది. పర్యటనలో పాల్గొన్న అధికారులు: టీటీడీ సి వి ఎస్ ఓ,తిరుపతి జిల్లాఎస్ పి ,ఏఎస్పి,టీటీడీ వి జి ఓ, పోలీస్ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆరోగ్య విభాగం అధికారులు, వీరితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అధికారులు ఈ బృంద పర్యటనలో ముఖ్యంగా క్రింది అంశాలను పరిశీలించారు.

**భద్రతా ఏర్పాట్లు:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా రద్దీని నియంత్రించడం, భక్తుల భద్రత కోసం పలు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. నడక మార్గంలో విద్యుత్, తాగునీరు, క్యూలైన్ల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు. భక్తుల ఆరోగ్య సంరక్షణ, ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు మరియు పారిశుద్ధ్య నిర్వహణ. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు అత్యుత్తమ సేవలు అందించేందుకు ఈ పర్యవేక్షణ జరిగింది.

# ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్ , ఐ సి ఆర్ పి లకు వర్క్ షాప్ , క్షేత్ర సందర్శన



ప్రజా భూమి ప్రతినిధితిరుపతి రూరల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరణ మరియు శిక్షణ కొరకు, తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం వారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్ మరియు ఐ సి ఆర్ పి కు ఐదు రోజులు రాస్ కె వి కె లో శిక్షణ లో భాగంగా గురువారం తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో ఆదర్శ రైతు దామా అయ్యప్ప నాయుడు పొలంలో ఒక్కరోజు ఫీల్డ్ విజిట్స్ మరియు వర్క్ షాప్ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలైన చెరుకు,మామిడి, మల్బరీ, వరి పంటలు, ప్రకృతి వ్యవసాయ మోడల్స్ ఎటిఎం, ఏ గ్రేడ్,పిఎండిఎస్ ప్రత్యక్షంగా చూడడం జరిగింది, పంటల పురుగుల నివారణకు ఉపయోగించే కషాయాలను బిఆర్సి సెంటర్లో తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభి రెడ్డి ఎన్ఎఫ్ఏ మధు, నీలమ్మ , 150 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పునాది అక్షరాస్యత సంఖ్యాజ్ఞానంపై ఉపాధ్యాయులకు అవగాహన





ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బియన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం గ్యారంటీ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి–1 కె. రవీంద్రనాథ్, మండల విద్యాశాఖ అధికారి–2 ఏ. ముని సుబ్రహ్మణ్యం, అలాగే సీఆర్‌సీ ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. చిన్నారుల అభ్యాసంలో పఠన–లేఖన నైపుణ్యాలు, సంఖ్యల పై అవగాహన బలపడేందుకు ఈ కార్యక్రమం కీలకమని వారు తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో అక్షరాస్యత పునాది బలపడేందుకు తగిన బోధనా పద్ధతులు ఉపయోగించాలని సూచించారు.

# నిరుపేద కార్మికుని ఆదుకోండి అంజూరు తారక శ్రీనివాసులు





ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో విద్యుత్ విభాగ కార్మికుడిగా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన రాము విద్యుత్ దీపాల పునరుద్ధరణ పనులలో భాగంగా పనిచేస్తున్నప్పుడు ప్రమాదానికి లోనై గాయపడి ఎంజీఎం హాస్పిటల్ నందు ఆపరేషన్ చేసిన సందర్భంగా కార్మికుని కలిసి ఏ పరిస్థితుల్లో ప్రమాదం ఎలా జరిగిందని తెలుసుకో వడం కోసం అక్కడ ఉన్న డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించమని కోరడం జరిగింది. అయితే ఈ సందర్భంగా ఆలయ ఈవో బాపి రెడ్డి ఈ నిరుపేద కార్మికుడి విషయంలో అన్ని విధాల ఆదుకుని ఆ కుటుంబానికి అండగా దేవస్థానం పాలకమండలి నిలవాలనిసి మీడియా ద్వారా తెలియజేస్తున్నాను అని తెలిపారు. అంత పెద్ద లేడర్ పంపించినప్పుడు నలుగురు కార్మికులు పంపించాల్సింది ఇద్దరితో చేయడం వలనే ఈ ప్రమాదం జరగడం జరిగింది కాబట్టి మానవతా దృక్పథం భావించి ఆ కుటుంబాన్ని పూర్తిగా ఆదుకొని వైద్యానికి అయ్యే ఖర్చు కూడా దేవస్థానం భరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి నెలవారి జీతభత్యాలు వచ్చే విధంగా కమిషన్ ఆర్డర్ తీసుకురావాలని ఈ సందర్భంగా ఈవో నీ కోరారు. రాముని పరామర్శించిన వారిలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు సురా సురేష్, ప్రసాద్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే జీవిత పరమార్థం -షణ్ముఖి ప్రియా

**• రాజ్ వృద్ధాశ్రమానికి దుప్పట్లు వితరణ • షణ్ముఖ ప్రియ పై వెల్లువెత్తిన అభినందనలు.**

ప్రజాభూమి:యర్రావారిపాలెం.





ప్రజా సేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందని యర్రావారిపాలెం మండలానికి చెందిన షణ్ముఖ ప్రియా అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లులో రాస్ సంస్థ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి దుప్పట్లను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా షణ్ముఖ ప్రియా మాట్లాడుతూ బస్టాండు, హాస్పిటల్ వంటి తదితర ప్రాంతాలలో నిరస్రాయులుగా ఉంటూ చలికి తట్టుకోలేక పోతున్న వృద్ధులు అక్కడక్కడ తన కంట పడడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు.ఎలాగైనా వారికి సహాయం చేయాలనే తపన వంటి ప్రేరణ తనకు స్ఫూర్తిని కలిగించిందని అన్నారు. తన వంతు సహాయంగా వృద్ధాశ్రమంలో 30 మందికి పైగా ఉన్న వృద్ధులకు ఒక్కొక్కరికి ఒక్కొక్కటి రగ్గులు వంటి దుప్పట్లను పంచిపెట్టామన్నారు. దేవుడిచ్చిన కృపను బట్టి ఆశ్రమ నివాసులకు తన వంతు వారికీ సహాయం చేయడం తనకేంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. వృద్ధులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. రాస్ సూపర్డెంట్ లక్ష్మీపతి నాయుడు మాట్లాడుతూ ఎంతోమంది దాతల సహకారంతో అందిస్తున్న సహాయార్థం ఆశ్రమ నివాసులకు కొండంత ధైర్యాన్ని ఇస్తున్నదని అన్నారు. నేడు షణ్ముఖప్రియ అందించిన సహాయం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. మీడియా కోఆర్డినేటర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ షణ్ముఖప్రియ అందించిన గోరంత సహాయం ఆశ్రమ నివాసులకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. షణ్ముఖ ప్రియ దాతృత్వాన్ని కొనియాడుతూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.సుధాకర్ మాట్లాడుతూ సణ్ముఖ ప్రియ అందించిన సహాయం పలువురికి స్ఫూర్తి నిచ్చిందన్నారు. సణ్ముఖ ప్రియ వంటి దాతలు మరింత మంది వచ్చి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అమర్నాథ్ భాస్కర్ సుధాకర్ హరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపతి రాజును వరించిన ఎంపీపీ పదవి

## -40 ఏళ్ల తర్వాత రాజుల సామాజిక వర్గానికి దక్కిన ఎంపీపీ పదవి

ప్రజాభూమి ప్రతినిధి – విజయపురం



మండల పరిధిలో 2021లో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా శ్రీహరిపురం ఎంపీటీసీగా లక్ష్మీపతి రాజును ఎన్నుకున్నారు. ఆ ఎన్నికలలో మండలంలో మొత్తం తొమ్మిది మంది ఎంపీటీసీలు వైసీపీ పార్టీకి చెందిన వారే విజయం సాధించారు. అప్పట్లో లక్ష్మి పతి రాజు ఎంపీపీ అభ్యర్థి అవుతారని అందరు కూడా అనుకున్నారు. కానీ అనూహ్యంగా లక్ష్మీపతి రాజును తప్పించి అప్పటి ఎమ్మెల్యే ఆర్కే రోజా ఇతరులకు కట్టబెట్టింది. ఆ తర్వాత 2024 ఎన్నికల ముందు ఆర్కే రోజాను విభేదించి లక్ష్మీపతి రాజు వైసీపీ నుంచి టిడిపిలో చేరి ప్రస్తుత ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విజయానికి కృషి చేశారు. 2021లో ఎంపీపీగా ఎన్నుకున్న ఆమెను ఆర్కే రోజా ఒత్తిడి మేరకు రాజీనామా చేయించారు. ఇదిలా ఉండగా 9 మంది ఎంపీటీసీలలో ఒకరు రాజీనామా చేయగా ప్రస్తుతం ఉన్న ఎనిమిది మంది ఎంపీటీసీలలో ఎంపీపీ పదవికి గురువారం జరిగిన ఎన్నికలో నలుగురు లక్ష్మీపతి రాజు కు మద్దతు తెలపడంతో ఆయన ఎంపీపీగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ఇందిరా దేవి, రాజేంద్ర ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎంపీపీ లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నాకు సపోర్ట్ చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు, ఎంపీటీసీలు జమున, రాజగోపాల్, అంబికా, ఇతర మండల టిడిపి నాయకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు లక్ష్మీపతి రాజును దృశ్యాలువలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ రాజు, కోసల నగరం, అగరం రామకృష్ణ సింగిల్ విండో అధ్యక్షులు బాబు యాదవ్, బాబు నాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు ధనుంజయ యాదవ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రమణ్యం రాజు, మండల నాయకులు లోకేష్ రాజు, వేణుగోపాల్ నాయుడు, దశరథ రాజు, గజేంద్ర నాయుడు, ముని భాస్కర రాజు, సుధాకర్ రాజు, శివలింగం, నారాయణ రాజు, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి- నగరి ఆర్డీవోకి యు టి ఎఫ్ నేతలు వినతి

ప్రజాభూమి ప్రతినిధి – నగరి




ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి.నగరి ఆర్డీవోకి అనుపమ కు గురువారం నగరి డివిజన్ యు టి ఎఫ్ నేతలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిటిషన్లు వేయాలని కోరుతూ కార్యాచరణ చేపట్టుట గురించి.సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ రెండు సంవత్సరాలలోపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) తప్పని సరిగా పాస్ కావాలని, లేకుంటే వారిని సర్వీస్ నుండి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1 గౌరవ సుప్రీంకోర్టు తీర్పు వెలువరచిన సంగతి తెలిసిందే.అయితే సదరు తీర్పు ప్రాస్పెక్టివ్ గా కాకుండా రేట్రాస్పెక్టివ్ గా వర్తించే విధంగా యున్నందున 2011కు ముందు రిక్రూట్ అయిన వారికి కూడా వర్తిస్తున్న కారణంగా మన రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష పాస్ కావలసి వస్తుందని అంచనా. దీనిపట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని చేసిన యు టి ఎఫ్ ప్రాతినిధ్యం మేరకు గౌరవ విద్యాశాఖా మంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు ప్రకటించారు. కాని, ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది, సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేగవంతం చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయడం లేదా విద్యాహక్కు చట్టంలో తగు మార్పులు చేయవలసి ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సర్వీసులో ఉన్న న్యాయం చేయాలని నగరి డివిజన్ ఆర్డీవోకి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యాచరణలో మెమోరాండం ఇచ్చిన వారిలో జిల్లా కార్యదర్శి ఎన్ మణిగండన్, రాష్ట్ర కౌన్సిలర్ పి ఆర్ మునిరత్నం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రవీంద్ర బాబు, వంశీ కృష్ణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,డివిజన్,మండలాల్లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడమే..మా లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి – కోట





తిరుపతి జిల్లా కోట మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీ రాజ్ శాఖ నిర్మించిన అనేక సిమెంట్ రోడ్లు సిమెంట్ రోడ్లు కాకా..కంకర రోడ్లుగా దర్శనమిస్తున్నాయి. సిమెంట్ రోడ్డు నిర్మించిన మూడు నాళ్లకే నాసిరకంగా నిర్మించడంతో... రోడ్డు వేసిన అనంతరం క్యూరింగ్ కోసం నీరు పట్టాల్సి ఉండగా నీరు పోయేక పోవడంతో అవి సంవత్సరం కూడా కాక ని గులకరాళు తేలిపోయి. కంకల్ రోడ్డుగా..దర్శినిస్తున్నాయి. గతంలో ఉన్న గ్రావెల్ రోడ్ల స్థానంలో ఉప ముఖ్య మంత్రి గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అందంగా ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లు నిర్మించాలని లక్ష్యంతో ప్రతి పంచాయతీకి నిధులు మంజూరు చేయడంతో స్థానిక శాసన సభ్యులు సూచించిన కాంట్రాక్టర్లకే ఆ రోడ్డు నిర్మాణ పనులు కేటాయించడంతో నిర్మాణ సమయంలో నిబంధనలు పాటించకనే రోడ్లు చకచగా వేశారు. బిల్లులు చకచకా తీసుకున్నారు. సిమెంటు రోడ్డు వేయగానే ప్రతి రోడ్డుకు క్యూరింగ్ కోసం ట్యాంకర్ ద్వారా నీరు తెచ్చి పోయాల్సి ఉండగా ఆ నిధులను జేబులో వేసుకొని ఎవరి ఇంటి వద్ద వారు నీళ్లు పోయాల్సిందిగా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై నీరు సరఫరా మరచారు. దీంతో పర్సంటేజ్ ల పర్వం సాఫీగానే జరిగిన సిమెంట్ రోడ్లు మాత్రం గుంతల మయంగా కంకర తేలిపోయి మధ్య మధ్యలో బీటలు వారి నిర్మించిన కొద్ది రోజులకే కంకర తేలిపోయి గ్రావెల్ రోడ్లే నయమన్నట్లు ప్రస్తుత సిమెంటు రోడ్ల పరిస్థితి నెలకొని ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పాలకుల లక్ష్యం కాంట్రాక్టర్లు అధికారుల నిర్లక్ష్యం కారణంగా..ఈ సిమెంట్ రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి. కోట మండలంలో అన్ని రోడ్ల పరిస్థితి ఇలానే ఉందని ప్రజలు వాపోతున్నారు...

# భూసార పరీక్షా ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

ప్రజభూమి ప్రతినిధి దక్కిలి





తిరుపతి జిల్లా దక్కిలి మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వరల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేను ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందపచ్చని తెలియచేశారు.దక్కిలి మండల వ్యవసాయాధికారి శిరీష మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు.ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వరల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారుల సిబ్బంది,మరియు దక్కిలి మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శుక్రవారం 12 డిసెంబర్ 2025

# శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు ఎంపీపీ పదవి టీడీపీ కైవసం





ప్రజాభూమిప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఎంపీపీ గా ఆదిలక్ష్మి ఎన్నికైనారు. టిడిపి కి భారీగా ఎంపీటీసీ ల మద్దతు తెలిపారు. వైసీపీకి ఎంపిటిసిలు షాకిచ్చారు. వీరిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వానించారు.గురువారం ఏర్పేడు మండలానికి చెందిన 9మంది వైసీపీ ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ప్రజాస్వామ్యబద్ధంగా సామరస్యంగా ఎటువంటి గొడవలకు తావు లేకుండా గత ప్రభుత్వంలో మాదిరి గందరగోళానికి గురి చెయ్యకుండా తొమ్మిది మంది ఎంపీటీసీలు అందరూ కలుసుకొని ఏకగ్రీవంగా పంగురు గ్రామానికి చెందిన ఆది లక్ష్మమ్మను ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిగా, ఏర్పేడు టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం ధనం జయులు నాయుడు , చెంచయ్య నాయుడు శివశంకరరెడ్డి , పాపిరెడ్డి , నైనూరు పున్నారావు , ఏర్పేడు పిఏసిఎస్ ఛైర్మన్ మహేష్ రెడ్డి , క్రిష్ణవేణి, రాఘవేంద్ర, శివాజీ రెడ్డి,గోపాల్ రెడ్డి చంద్రశేఖర్ నాయుడు, బాబు నాయుడు, గిరి నాయుడు, రవి నాయుడు, జగదీష్, కేశినేని సుబ్రహ్మణ్యం, రాచటి సుబ్రహ్మణ్యం, గుణాయాదవ్, కెకె రమణ, హేమాక్షి, మోహన్ రెడ్డి, రామదాసు, గోల్డుమెన్, నాగేష్, సురేష్, రాజా, వెంకయ్య, తాళ్లపాకు సుధాకర్ రెడ్డి, మునీశ్వర్, రమేష్ యాదవ్, శీను, నరసింహులు, సుధాకర్ నాయుడు, దినకర్ నాయుడు, మనోహర్ నాయుడు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల శ్రమను గుర్తిద్దాం.. వారికి గౌరవం ఇద్దాం - టి.ధనంజయ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – నారాయణవనం



సంస్థల అభివృద్ధికి మూల స్తంభాలు మహిళా సంస్థలని మహిళల శ్రమను గుర్తిద్దాం. వారికి గౌరవం ఇద్దామని ఏ.పి.ఎం.టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణవనంలోని మండల మహిళా సమాఖ్య నందు గురువారం ఎం.ఎస్ కార్యవర్గలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో మూడవరోజు ప్రతి ఒక్కరూ కలగని విజయంతో ఆలోచించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. పటిష్టంగా ఎర్పడిన మహిళా సంఘాలద్వారా అన్ని రకాల అంశాల పై అవగాహన పొంది గ్రామ సమస్యలు పరిష్కరించుకుంటారని గేమ్ ద్వారా వివరించారు. మహిళా సంఘాల




చైతన్యంతో ఆర్థికంగాను సామాజికంగాను, నాయకత్వపరంగానూ సాధికారిక సాధించవలనని కోరారు. మైక్రో ల్యాబ్ పరిశోధనల వలె అభివృద్ధిని ఆదర్శంగా ప్రజాభాగస్వామ్య సంస్థలు గ్రామ సంఘాలు,మండల సమైఖ్యలు మహిళలను చైతన్యవంతులు చేయాలని కోరారు. సముద్రపు అలలు వలే వచ్చే ఆటుపోట్లను ప్రతి ఒక్కరూ అధిగమించి తన జీవితంలో వచ్చిన చిక్కుముడులన్నీ తొలగించుకొని అభివృద్ధి గమ్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. దారపు ముక్కలా కాకుండా అన్నీ కలిపి చేంతాడులా ఐకమత్యం పొంది సంఘాలు పటిష్టపరిచి, రుణాలు పొంది. ఆస్తులను సమకూర్చుకోవాలని ఆకాంక్షించారు. ఆ దశగా ప్రస్తుత స్థితి ఊహాస్థితి ఆశిస్తున్న ఫలితాన్ని అందరూ తెలుసుకొని ఆరోగ్యం, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, త్రాగు నీరు, దురలవాటును మాన్పించడం ప్రభుత్వ సేవలు పొందడం వంటి ప్రాధాన్యత అంశాలను గుర్తించి గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. నాలుగు రోజుల శిక్షణానంతరం గ్రామ స్థాయిలో రెండు రోజులు సంఘ సభ్యుల స్థాయి వరకు వారి భాగ స్వామ్యంతో ప్రణాళికలు తయారు చేసుకుని ఆదర్శ గ్రామాలు, ఆదర్శ మండల సమాఖ్యగా నారాయణవనం మండలంను అందరి భాగస్వామ్యంతో దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.సిలు రాజేశ్వరి, నాగేంద్రం రావు, నిమ్మి, అరుణ్ కుమార్, అకౌంటెంట్ మల్లిక, మండల సమైక్య అధ్యక్షులు రామతులసి, కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు...

# పరిశ్రమలకు ఊతమిచ్చే సంస్కరణలు తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వం

- నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే పీఎంకేఎస్‌వై ఫుడ్ పార్క్స్ ప్రాజెక్టులు
- ఆంధ్ర ప్రదేశ్ కు మంజూరైన మూడు పిఎంకెఎస్వై ఫుడ్ పార్క్స్ ప్రాజెక్టులు
- భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- పిఎంకెఎస్ వై క్రింద ఆమోదించబడిన మెగా ఫుడ్ పార్క్స్ ప్రాజెక్ట్‌ల వివరాలను కోరిన చిత్తూరు ఎంపీ
- లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ

ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు బ్యూరో



కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలకు ఊతమిచ్చే సంస్కరణలు తీసుకొస్తూ.., దేశ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపే పీఎంకేఎస్‌వై ఫుడ్ పార్క్ ప్రాజెక్టుల స్థాపనకు పూనుకోవడం హర్షనీయమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత ప్రభుత్వ కృషిని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్కు మూడు పిఎంకెఎస్ వై ఫుడ్ పార్క్ ప్రాజెక్టులను ముంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరులో శ్రీని మెగా ఫుడ్ పార్కు ఏర్పాటు చేయడం పై ఆనందం వ్యక్తం చేశారు. న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన (పిఎంకెఎస్ వై) క్రింద ఆమోదించబడిన మెగా ఫుడ్ పార్క్ ప్రాజెక్టల జాబితా, ప్రాజెక్ట్ పూర్తి అయ్యే అంచనా సమయం, ప్రారంభం నుండి వాటి కార్యాచరణ స్థితి.అలాగే ప్రతి మెగా ఫుడ్ పార్క్ల మొత్తం ప్రాజెక్ట్ వ్యయం, ఈ మెగా ఫుడ్ పార్క్‌లకు సంబంధించి ఆమోదించబడి.విడుదల చేసిన మొత్తం ఆర్థిక సహాయం.అదేవిధంగా మెగా ఫుడ్ పార్క్‌ల ద్వారా పొందిన మొత్తం ప్రైవేట్ పెట్టుబడి, ఈ మెగా ఫుడ్ పార్క్‌ల వల్ల ఉత్పన్నమైన ఉపాధి.పార్క్ వారీగా లిఖిత పూర్వకంగా వివరాలను కోరారు.దీనికి తక్షణం స్పందించిన కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్.మెగా ఫుడ్ పార్క్‌లకు సంబంధించిన సమాచారాన్ని లిఖిత పూర్వకంగా అందించినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం మీడియాకు తెలియజేసారు.మెగా ఫుడ్ పార్క్‌ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌ను కల్పించడం అన్నదాతలకు ఆదాయం పెంచడం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి చెందేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు.2008 నుంచి 2021 వరకూ ప్రధానమంత్రి కిసాన్ సంపద మెగా ఫుడ్ పార్క్ స్కీం (పిఎంకెఎస్ వై) అమలైందని, మెగా ఫుడ్ పార్క్ ఎం ఎఫ్ పి అమలు, యాజమాన్యం, నిర్వహణ బాధ్యత స్పెషియల్ పర్పస్ వెహికల్ ఎస్ పి వి ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ ఏఐ తో ఉంటుందనీ,పథకం మార్గదర్శకాల ప్రకారం, అంతిమ ఆమోదం తేదీ నుండి ప్రాజెక్టలను పూర్తి చేయడానికి 30 నెలల గడువు ఇస్తుందని కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన పిఎంకెఎస్ వై క్రింద, 41 మెగా ఫుడ్ పార్క్ ప్రాజెక్టలు ఆమోదించబడ్డాయనీ, వీటిలో 24 ప్రాజెక్టలు కార్యాచరణలో ఉన్నాయనీ సంబంధిత శాఖ వివరించినట్లు చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,ఈ ప్రాజెక్టలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లో ఉన్నట్లు విశదీకరించారు.

# నింద్ర, విజయపురం ఎం.పీ.పీ పీఠం టిడిపి కైవశం

## నింద్ర ఎంపీపీ గా రెడ్డి వారి భాస్కర్ రెడ్డి - విజయపురం ఎంపీపీ గా లక్ష్మీపతి రాజు

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



నియోజకవర్గంలోని నింద్ర, విజయపురం మండలంలో ఎన్నికలు గురువారం జరిగాయి ఎం.పీ.పీ పీఠంను టిడిపి కైవశం చేసుకుంది. లాటరీ పద్ధతిలో నింద్ర ఎంపీపీ గా రెడ్డి వారి భాస్కర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ గా లక్ష్మీపతి రాజులు ఎన్నికకావడంతో నింద్ర మండలం ఎంపీపీ రెడ్డి వారి భాస్కర్ రెడ్డిని, విజయపురం ఎంపీపీ గా లక్ష్మీపతి రాజులులను పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, స్థానిక ప్రజలు ఘనంగాస త్కరించారు.అనంతరం నగరి నియోజకవర్గం లో విజయపురం, నింద్ర మండలాలు ఎంపీపీలుగా ఎన్నికైన వారికి చొరవాణి ధార ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం, మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు.

# దుగురాజపట్నం పంచాయతీని విభజించాలని తాసిల్దార్ కు వినతి

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం పరిధిలోని దుగరాజపట్నం పంచాయతీని విభజించాలని గురువారం తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ కు మత్స్యకార నాయకుడు మహేంద్ర ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సుమారు1,100 మంది మత్యకారులు దుగరాజపట్నం పంచాయతీలో ఉన్నారు. ఈ 1,100 మంది మత్యకారులను కలిపి పంచాయతీగా గుర్తిస్తే పరిపాలన సౌలభ్యంతో పాటు. మకు సౌకర్యంగా ఉంటుందని మత్స్యకార నాయకుడు మహేంద్ర, మత్యకార కాపులు మత్స్యకారులు తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గ్రామ సభ ద్వారా తీర్మానం చేయడం జరిగిందని తాసిల్దార్ కు వివరించారు...

# నాగలాపురం - చినపాండూరు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ--11 కోట్లతో రోడ్డు నిర్మాణం- ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి



సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం మధ్యాహ్నం నాగలాపురం సబ్‌స్టేషన్ వద్ద నాగలాపురం– చిన్న పాండూరు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి చిన్న పాండూరు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాపలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం కోసం పది ఏళ్లు శ్రమించానని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సీఎంతో సమస్యను విన్నవించానని, అసెంబ్లీలో పలుమార్లు నా వాణి వినిపించానని ఆయన అన్నారు. నాగలాపురం టిపి కోట రోడ్డు సమస్య ప్రధానమైందని ఈ రోడ్డు పనులు తప్పక చేపట్టాల్సి ఉందని ఎమ్మెల్యే కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి నాగలాపురం చిన్న పాండూరు రోడ్డు నిర్మాణానికి 11 కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ప్రసాద్ రాజు, ఇళంగోవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మురళి, ఎస్ ఎం సురేష్, మాజీ వైస్ ఎంపీపీ అంబు, శేఖర్ మొదలి, రాజమాణిక్యం, యువ నాయకుడు మహేష్, మండల అధికారులు పాల్గొన్నారు.

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 70 వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మహేష్, భాను ప్రకాష్,నవీన్, ప్రదీప్ కుమార్, పసల సురేష్,లక్ష్మణ్, మహర్షి, మనీ, పసల ఎలిసా, కళ్లిపూడి వెంకటేష్, రాజా, చందు, సాయి, వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ,పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడుఏనుగుల వాసు నాయుడుకాపు వీధి గురమ్మ కర్మ క్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని నాగయ్య పల్లె కుచెందిన టిడిపి నాయకుడు ఏనుగుల వాసు నాయుడు,చంద్రగిరి కాపు వీధికి చెందిన గురమ్మ కర్మ క్రియలకుస్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసిఎమ్మెల్యే పులివర్తినాని హాజరై వారికుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌస్ భాష,వీరం రమేష్ రెడ్డి,ఏజీపల్లి బాల, కొండూరు ప్రవీణ్ రాయల్,నక్కు రిధనుంజయ రెడ్డి,రాజులు వినోద్ కుమార్ రెడ్డి,సతీష్, సునీల్,ఉగ్రాణం గురునాథం రెడ్డి, డిస్ గోపి,తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో పద్మావతి ఘాట్ ను పరిశీలించిన తుడా చైర్మన్

## - స్వాగతం పలికి ఘన సన్మానం కూటమి నాయకులు

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు



తిరుచానూరు స్వర్ణముఖి నది తీరాన ఏర్పాటు చేయనున్న పద్మావతి ఘాట్ ను గురువారం సాయంత్రం తుడా చైర్మన్ టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తి చేసి వెంటనే ముఖ్యమంత్రి ఆదేశాలతో ఘాట్ నిర్మాణం ప్రారంభించి,వాటర్ స్టోరేజ్ ,పిల్టర్ చేసి,గంగా హారతి అన్ని రకాలుగా సౌకర్యాలతో ఘాట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ఈ పరిశీలనలో తుడా చైర్మన్ తో కలిసి తిరుచానూరు కూటమి నాయకులు పాల్గొని పద్మావతి ఘాట్ నిర్మాణం, స్థానికులకు ,భక్తులకు శుభ పరిణామమని, తుడా చైర్మన్ గా మీరు వేసే ప్రతీ అడుగు అటు పార్టీకి,పదవికి వన్నె తెచ్చిందని అభినందిస్తూ, సన్మానం చేశారు. టీడీపీ ,జనసేన ,బిజెపి నాయకులు తిరుచానూరు టీడీపీ నాయకులు 7 వ వార్డు సభ్యులు రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి,శేషాద్రి, దామినేడు రమేష్, బాలాజీ, డిస్కొ శివ,జనసేన నాయకులు తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్,ప్రతాప్,సమరసింహా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు విజయ్ కుమార్, వెంకటేష్, తిరుచానూరు గ్రామ అధ్యక్షులు ఇంద్రారెడ్డి,బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు రెడ్డి,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రిక్ టన్నుల బియ్యం పంపడం చరిత్రాత్మక రికార్డు

## –మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రారంభమైన 15 రోజుల్లోనే FCI (CMR) కు 1,71,651 మెట్రిక్ టన్నుల బియ్యం పంపడం చరిత్రాత్మక రికార్డు అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్య కొనుగోళ్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డిసెంబర్ 10వ తేదీ ఒక్కరోజులోనే 1,46,607 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరగడం భారీ రికార్డు అని అన్నారు. ఇప్పటివరకు 3,24,296 మంది రైతుల నుంచి 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి తెలిపారు.రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు ₹4,609.89 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం తక్షణ రవాణా కోసం 32,000 లారీలు,ట్రాక్టర్లు & మినీ ట్రాక్టర్లు, ప్రత్యేక రైళ్లు వినియోగిస్తున్నట్లు వివరించారు. కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అధిక దిగుబడి, అలాగే వర్షాలు మరియు దిత్వా తుఫాను ప్రభావం నేపథ్యంలో అత్యవసర చర్యలు చేపట్టామని తెలిపారు. కృష్ణా జిల్లాలోని 106 రైస్ మిల్లులకు ఇంటర్-డిస్ట్రిక్ట్ మూమెంట్ అనుమతులు మంజూరు చేసినట్లు వివరించారు. రైతులకు అండగా ప్రభుత్వంపారదర్శక కొనుగోళ్లు, సమయానికి చెల్లింపులు, మిల్లర్లపై కఠిన నిఘా—ఇవన్నీ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా చేపడుతున్న కీలక చర్యలని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి జెసి శివ్ నారాయణ్ శర్మ



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అహుడ పరిధిలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని అహుడా కార్యాలయంలో అహుడాపై జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కింద వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ లోని అతిపెద్ద లేఔట్ అయిన ధర్మవరం కునుతూరు లేఅవుట్ లోని ప్లాట్లు కొనుగోలు కోసం వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోవడానికి అనంతపురం అహుడ కార్యాలయంలో, ధర్మవరం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. సదురు ఫెసిలిటీ సెంటర్ లను దరఖాస్తుదారులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.



లేఅవుట్ లలో మూడేళ్లు దాటినా చెప్పిన ప్రకారం పనులు చేయని డెవెలపర్లు, రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణలో మరింత పురోగతి సాధించాలన్నారు. ఎంఐజి లే అవుట్ లు ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ లలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గ్రీవెన్స్ డే లో అర్జీలను స్వీకరించిన జాయింట్ కలెక్టర్ అంతకుముందు అహుడా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే లో పాల్గొని వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ అండ్ వైస్ చైర్మన్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల నుండి సమస్యలను సావధానంగా తెలుసుకొని అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని జెసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, డీఈ రేవంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, ఏఓ రవిచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సన్మానం

ప్రజాభూమి, పుట్లూరు



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 సంవత్సరాల శత వసంతాల సందర్భంగా పుట్లూరు మండలం సిపిఐ నాయకులు అమరుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సన్మానం.డిసెంబర్ 11వ తేదీ సిపిఐ శత వసంతాల వేడుకలు అనంతపురం నగ రంలో లలిత కళాపరిషత్ హాల్ నందు జరగనున్న



అమరవీరుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, పాళ్యం, నారాయణ స్వామి అధ్యక్ష తవహించాగా ముఖ్యఅతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్, రాజ , జాతీయ కార్యదర్శి,కామ్రేడ్ K, రామకృష్ణ ఎక్స్ ఎమ్మెల్యే , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్, గుజ్జల, ఈశ్వరి ఈశ్వరయ్య , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్D, జగదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ C, జాఫర్ , జిల్లా సహాయ కార్యదర్శులు, మల్లికార్జున , రాజా రెడ్డి పాల్గొన్నారు. పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామ అమర వీరులు, కామ్రేడ్ దేవర నాగన్న,, కామ్రేడ్ దేవర నాగరాజు. అరకటవేముల గ్రామ అమరవీరుడు, కామ్రేడ్ అశ్వత్తమ్మ గారి పెద్ద కొండయ్య, గార్ల కుటుంబ సభ్యులకు ఆత్మీయ సన్మాన జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులుD, పెద్దయ్య, మండల సహాయ కార్యదర్శులు, పెద్దిరాజు, బాలు, డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు, పెద్దన్న, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షులు, ఓబులపతి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు, వెంకట శివ, నడిపి నారాయణ, నారాయణ, పెద్దక్క, నారాయణమ్మ, ఓబులమ్మ, బాల రంగప్ప, వంశీ, రమేష్, దేవర వీర, కంబిగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం....

### -మానవత్వం చాటుకున్న పాత్రికేయులు
### -బాధిత అమ్మాయిలకు ఆర్థిక సహకారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తల్లి, తండ్రి లేరని అధైర్య పడకూడదని పాత్రికేయులందరూ అండగా ఉంటామని అనాథలైన అమ్మాయిలకు హిందూపురం పాత్రికేయులు భరోసా ఇచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాలనీలో నివాసముంటున్న భజంత్రీ గోపాల్ ఇటీవల మృతి చెందారు. ఇతనితో పాటు గత ఎనిమిది సంవత్సరాల క్రితం భార్య సైతం మృతి చెందింది. తల్లిదండ్రులు ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడంతో వారిద్దరికీ ఉన్న ఇద్దరు ఆడబిడ్డలు అనాథలైనారు. ఇందులో పెద్ద కూతురు అక్షిత పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసి చదువుతోంది. ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకు గాను 436 సాధించింది. చదువులో రాణిస్తున్న ఆ అమ్మాయిలను ఆదుకోవడంతో పాటు వారికి అండగా నిలవాలని హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 46 మంది పాత్రికేయులు రూ. 61 వేలు నగదును ఆడబిడ్డల ఉన్నత చదువుల కోసం గురువారం వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత అమ్మాయిలకు భరోసాన్ని ఇస్తూ పాత్రికేయులందరూ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే సహాయాన్ని అందిస్తామన్నారు. ఇదే విధంగానే చదువులో రాణిస్తున్న ఆ అమ్మాయిలను ఆదుకోవడానికి దాతృత్వంతో దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని పాత్రికేయులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, ప్రశాంత్, సీనియర్ పాత్రికేయులు రమేష్, షబ్బీర్, గంగప్ప, ఆంజనేయులు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందించిన నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



లింగాల మండల వైకాపా నాయకులు క్రిష్టిపాటి గంగిరెడ్డి తదితరులు 41 రోజు అయ్యప్ప స్వామి మాల ధరించి నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామి ని దర్శించుకుని గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనకు అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దీవెనలు వైయస్ కుటుంబ సభ్యులకు, ఎల్లవేళలా ఉండాల ని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు పూజారి పవన్ కుమార్ రెడ్డి, బొర్రా కేశవ,బొర్రా సాయి తదితరులు పాల్గొన్నారు.



# అటల్ బిహారీ వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలు మరుపురానివి..

### టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి, ధర్మవరం



అటల్ బిహారీ వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలు మరుపు రానివని టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో మాజీ ప్రధాని వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తో పాటు పాల్గొన్నారు. అనంతరం పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతి సేవా సమితి సహకారంతో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సభకు భారీ ఎత్తున ప్రజానీకం హాజరు కావడం చరిత్రకు ఒక శుభ సూచకమని తెలిపారు. దీంతో కూటమి శ్రేణుల్లో ఆనంద ఉత్సవాలు సంతరించుకున్నాయని తెలిపారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్ ఆనాడు వాజ్ పాయ్ అడుగుపెట్టడం జరిగిందని, వారు అందరికీ ఆదర్శప్రాయులని, నీతి నిజాయితీ వారి లక్ష్యము అని వారు తెలిపారు. సుపరిపాలన యాత్రలు చేయడం ఎన్డీఏ కూటమికి మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని భవిష్యత్ తరాలకు మార్గదర్శక అందించడం జరిగిందని తెలిపారు. ఈ సభకు ఎన్డీఏ కూటమి పార్టీలైన బిజెపి టిడిపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ సహాయ సహకారములు అందించడం వల్లనే విజయదుందుభి మోగిచ్చిందని తెలిపారు. కూటమి నాయకుల్లో మరింత ఉత్సాహాన్ని ఘనపరిచినట్లు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే రాజు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక సహాయ కేంద్రం - మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘ వ్యాప్తంగా అనధికార నిర్మాణాలు, లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బి.పి.ఎస్), లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీం (ఎల్.ఆర్.ఎస్) ఫిర్యాదులు సందేహాలు దరఖాస్తులకు సంబంధించి ప్రత్యేక సహాయ కేంద్రాన్ని పురపాలక సంఘ కార్యాలయంలోని పాత మీసేవ భవనంలో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ విషయంపై గురువారం ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘంలో అక్రమ కట్టడాలతో పాటు అక్రమ లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రత్యేక పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణాలు చేసుకున్న ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ నిర్మాణాలను క్రమబద్దీకరించుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు కాకుండా అక్రమ నిర్మాణాలన్నింటిపై ప్రభుత్వం సూచించిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పథకాలపై ఎవరికైనా సందేహాలు ఉంటే కార్యాలయ పని వేళల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో అధికారులతో కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.



# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం

### - ఖర్చులు తగ్గించడం కోసమే ఈ ఆటోలతో చెత్త సేకరణ
### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. పురపాలక సంఘంలో ఇంటింటా చెత్త సేకరణ కోసం నూతనంగా వచ్చిన ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించడంతోపాటు పలు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి చైర్మన్ ఇంటింటా చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ కోసం గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి పట్టణవాసులను లూటీ చేసి వారికి అనుకూలంగా ఉన్నవారికి దోచి పెట్టడం జరిగిందన్నారు.

అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారి ఆటలను కట్టించి, పురపాలక సంఘంపై డీజిల్ భారం పడకుండా ఎలక్ట్రిక్ ఆటోలను తీసుకురావడం జరిగిందన్నారు. 15వ ఆర్థిక సంఘం విధుల నుంచి 9 ఆటోలను ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఆటోల ద్వారా ఇంటింటా చెత్త సేకరణ చేసి సేకరించిన చెత్తను నేరుగా డంపింగ్ యార్డ్ కు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు వార్డు ఇన్చార్జిలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### -సిపిఐ నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైతులు పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మెంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలను రైతులకు సక్రమంగా అందడం లేదన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర లేక అనేకమంది అప్పుల పాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల వల్ల ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన రైతు కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు డి. బాబు, చౌళూరు రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అటల్ బిహారీ వాజ్ పాయ్ ది ఎత్తైన హిమాలయాలాంటి మనస్తత్వం

**- కాంగ్రెస్ కు వ్యతిరేకంగా 27 పార్టీలను ఏకం చేసి నడిపిన ఘనత వాజ్పాయిదే.**
**ఆ మహనీయుడు పుట్టిన గడ్డపై సీఎంగా ఉండడం గర్వంగా ఉంది**
**ఆంధ్రాలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది**
**బాబు నాయకత్వంలో ఐటి ఏఐ టెక్నాలజీ పురోగతి అద్భుతం**
**మోదీ - బాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధిలో పరుగులు పెడుతోంది**
**వాజ్ పాయ్ సుపరిపాలనను ఒక ఉద్యమంగా తీసుకెళ్దాం.. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్**
**సత్య సాయి జిల్లా ధర్మవరంలో వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ**





ప్రజాభూమి, ధర్మవరం

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత, రాజకీయ దురంధరుడు స్నేహశీలి అటల్ బిహారీ వాజ్ పాయ్ ఎత్తైన హిమాలయా లాంటి మనస్తత్వమని లాల్ కృష్ణ అద్వానీ తో కలిసి బిజెపిని స్థాపించి అంచెలంచెలుగా దేశాన్ని పాలించే స్థాయికి తీసుకురావడం ఆయన రాజనీతికి నిదర్శనమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన వాజ్ పాయ్ కాంస్య విగ్రహాన్ని వేలాదిమంది అభిమానులు, ప్రజలు కూటమినేతల మధ్య అటహాసంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అక్కడే ప్రభుత్వ కాలేజీ మైదానము నందు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడారు... 1924 డిసెంబర్ 25న సాధారణ కుటుంబం నుంచి జన్మించిన అటల్ బిహారీ వాజ్ పాయ్ భారతీయులకు ఒక గౌరవాన్ని కీర్తిని తీసుకొచ్చాడు అన్నారు. లాల్ కృష్ణ అద్వానీ తో కలిసి బిజెపి పార్టీని స్థాపించి పార్టీ బాధ్యతలు పవిత్రంగా నిర్వహిస్తూ నీతివంతమైన రాజకీయాలు వంట పట్టించుకున్న వ్యక్తి వాజ్పేయి అన్నారు. గంగా యమునా నదుల లాగా ఆయనది ఎంతో పవిత్రమైన వ్యక్తిత్వమన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఎన్డీఏ కూటమి ఏర్పాటుచేసిన వాజ్పాయ్ ఎన్డీఏకు చంద్రబాబు నాయుడుది అధ్యక్షుడిగా చేసిన ఘనత వాజ్పేయి దే అన్నారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన వాజ్పాయ్ అణు పరీక్షలు ఎలా నిర్వహించారు అందరికి తెలిసిందే అన్నారు. గతంలో లాగా ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో టిడిపి భాగస్వామిగా ఉందని ముమ్మందు కూడా ఇదే పరంపర పవన్ తో కలిసి కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీకృష్ణుడికి సేవకుడిగా భక్తుడిగా ఎలా చేశారు వాజ్పేయి శత జయదోత్సవాలు ఆంధ్రాలో పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో కొనసాగుతుండడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఐటీ ఏఐ టెక్నాలజీ తోపాటు అభివృద్ధి సంక్షేమంలో పరుగులు తీస్తోందని ఆయన కితాబిచ్చారు. అంతేకా కుండా మౌలిక సదుపాయాలు పరిశ్రమలు పెట్టుబడులు ఏపీకి వరుస కడుతుండడం చంద్రబాబు పాలన దక్షతకు ఇదే తార్కారమన్నారు. చంద్రబాబుకు ప్రధాన మంత్రి మోడీ సహకారం ఉందన్నారు. శ్రీకృష్ణునీ పుట్టిన తనకు ప్రధాని మోదీ మధ్యప్రదేశ్ కు సీఎం గా అవకాశం ఇవ్వగా ఆంధ్రాలో సత్య కుమార్ యాదవ్ కు మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. ఇక్కడ పరిస్థితులు బట్టి చూస్తుంటే మధ్యప్రదేశ్లో ఉన్నానన్న భావన ఇక్కడ కనిపిస్తోందన్నారు. చంద్రబాబు అద్భుతమైన పాలనకు మోదీ సహాయం ఉండడంతో అద్భుతమైన పాలన ఆయుష్మాన్ భారత్ లా వెలిగి పోతోందన్నారు.వాజ్పాయ్ సమైక్యత స్ఫూర్తి ఎందరికో ఆదర్శం.... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఏపీ యావత్తు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అటల్ మోదీ సుపరిపాలన పేరుతో యాత్రను సాగిస్తున్నామన్నారు. వాజ్పాయ్ మధ్యప్రదేశ్ గ్వాలియర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తే మోహన్ యాదవ్ ఉజ్జయిని నుంచి ప్రాతిద్యం వహించి ముఖ్యమంత్రి గా రావడం అదృష్టమన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో సేనానిగా అనేక పోరాటాలు కేసీఆర్ అన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్లో దూరం చేసేందుకు కాంగ్రెస్ వ్యతిరేక శక్తులను ఏకం చేసి 27 పార్టీలను తీసుకొచ్చి ఎన్డీఏ కూటమిగా సమన్వయం చేసిన ఘనత వాజ్పేయిదే అన్నారు. వాజ్పాయ్ సమైక్యత స్ఫూర్తికి ఇదొక నిదర్శనం అన్నారు. ఆంధ్రాలో చంద్రబాబు పవన్ తో కలిసి వాజ్పాయ్ మోదీ స్ఫూర్తితో రాష్ట్రాన్నీ అభివృద్ధి పదం వైపు నడిపిస్తూ వాజ్పాయ్ విగ్రహాల ఏర్పాటుకు కారకులుగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. అటల్ వాజ్పాయ్ నీ స్ఫూర్తిగా తీసుకొని నరేంద్ర మోడీ అనేక సుపరిపాలనలు తీసుకొస్తున్నారన్నారు. ఈనెల 25న అమరావతిలో చంద్రబాబు నాయుడు సమక్షంలో వాజ్పాయి విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు.అద్భుతమైన పాలకుడు వాజ్పాయ్.... మంత్రి సత్యకుమార్ యాదవ్....దేశంలోనే కాదు ప్రపంచంలోనే అద్భుతమైన పాలకుడు అటల్ బిహారి వాజ్పాయ్ అని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. వ్యవసాయం దారులు పై ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ సడక్ యోజన కింద 8 లక్షలు కిలోమీటర్లు రహదారులు నిర్మించిన ఘనత వాజ్పేయి అన్నారు. పనికి ఆహార పథకం కింద గ్రామీణ ఉపాధి పనులు కల్పించి ఎందరికో ఉపాధి మార్గాలు కల్పించారన్నారు. ప్రస్తుతం ఎన్ఆర్ఈ జీఎస్ గా రూపాంతరం చెందిందన్నారు. హైవేలకు కనెక్టివిటీ చేస్తూ దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు ఏర్పాటు చేసి సంక్షేమం, అభివృద్ధి సమాన దృష్టితో చూశారన్నారు. ఈ 11 సంవత్సరాల్లో మోదీ 25 లక్షల కిలోమీటర్లు హైవేలు ఏర్పాటు చేశారన్నారు. తనను గెలిపించిన ధర్మవరం ప్రజల కోసం రుణపడి ఉంటాను అన్నారు. ధర్మవర నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానన్నారు. ఇంకా అనేక పథకాలు తీసుకొచ్చి ప్రజలకు అండగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# ఫోక్సో చట్టం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఎస్పీకె ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాలపై సైబర్ నేరాలు, పోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల వాడకం వలన కలుగు దుష్పరిణామలపై నూజివీడు రూరల్ సిఐ కె రామ కృష్ణ,ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ ప్రజలకు సోషల్ మీడియా ఫ్రాడ్ లు క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ పై అవగాహన ఆగిరిపల్లి మండలం ఈదుల గూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు గ్రామీణ సీఐ కె రామకృష్ణ ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాలు, మహిళల మరియు మైనర్ బాలికల చట్టాలను గురించి వివరించారు.మాదక ద్రవ్యాలను వినియోగించిన, కలిగి వున్న విక్రయించిన, రవాణా చేసిన




చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామనీ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఫేస్బుక్, ట్విట్టర్ వంటి సోషల్ నెట్వర్క్ ను, జీ మెయిల్ను అవసరం మేరకు వాడాలని, ఫొటోలు, వ్యక్తిగత సమాచారం పోస్ట్ చేయవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇంటర్నెట్ సమాచార సేకరణకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

సోషల్ మీడియా మధ్యమలలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని సోషల్ మీడియా మాధ్యమాలలో వచ్చి లింకులను గాని మెసేజ్ లను గాని యాప్ ను గాని తెలియని వారు పంపించినటువంటివి ఓపెన్ చేస్తే మీ యొక్క గోప్యమైనటువంటి సమాచారం తస్కరిస్తారని తెలియజేశారు.బ్యాంక్ అధికారులు ఇవన్నీ లేదా ఇతర అధికారులు మని చెప్పి మీ యొక్క ఓ.టీ.పీ ని అడిగిన ఎడల మీరు అధికారులు యొక్క వివరాలను తెలుసుకున్న తర్వాత మాత్రమే తెలియచేయాలని లేకపోతే ఓటీపీ చెప్పిన వెంటనే మీ బ్యాంకు లోను ఉన్న అమౌంట్ లు సైబర్ నేరగాళు దొంగిలిస్తారని,మీరు అవగాహన నడిపించుకుని మీ కుటుంబ సభ్యులకు కూడా అవగాహనను కల్పించాలని పోలీస్ అధికారులు విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేసినారు. మీ చుట్టూ ప్రక్కల జరిగే అన్యాయలను గురించి లేదా అసాంఘిక కార్యకలాపాలను గురించి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు గాని లేదా డయల్ 112 తెలియజేసిన యెడల సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యము గా ఉంచుతామని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం అందరి భాధ్యత

ప్రజాభూమి ప్రతి నిధి–పాలకొల్లు

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మనుషుల అక్రమ రవాణా పైన అవగాహనా కార్యక్రమం పాలకొల్లు మండల ఎంపీడీఓ భవనం హాల్ నందు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు మరియు డిప్యూటీ ఎంపీడీవో మూర్తిబాబు మరియు రెవెన్యూ ఆఫీసర్ నాగరాజు, ఏవో రామదాసు నాయుడు మరియు ఎం జి ఓ పద్మాజీ రావు మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని ముఖ్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని అన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు. ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 29200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగింది.



ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడం లో అందరు భాగస్వామ్యం కావాలి అని మరియు ప్రతి గ్రామలలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురి అయినా పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ మరియు లైంగిక దోపిడీ కి అమ్ముతున్నారు.ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ చెన్నకేశవులు మాట్లాడుతూ నేటి కాలం లో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్కి గురి అవుతున్నారు, అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయినా సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. గ్రామం పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశ తో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహలకు అమ్ముతున్నారు, అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు.మనకు ఉన్న చట్టాలు వాటిని ఎలా ఉపయోగించాలి అని టీచర్లకి లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ సంతోషం మన్వయ కర్త . మహిళ పంచాయతీ రాజ్ పోలీస్‌లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలలకు దుస్తులు పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

మానవ సేవే మాధవ సేవని తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ప్రముఖ సువార్త ప్రసంగికురాలు చంద్రు కళ్యాణి అన్నారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ లో 25 మంది హెచ్ఐవి బాధిత బాలలకు గురువారం ఆమె ధన సహాయంతో నూతన దుస్తులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడమే నిజమైన దైవత్వం అనిపించుకుంటుందని, ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులతో పాటు హాస్పిటల్ వైద్యురాలు, మానవత ఆత్మీయ కమిటీ డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీవాత్సవ ప్రదీప్, సభ్యులు చిలుకూరి భీమన్న, బోళ్ల శ్రీనివాస్, ఆరుమిల్లి సురేష్, గుబ్బల ఫౌండేషన్ చైర్మన్ గుబ్బల ప్రసాదు, ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ వేతనం చెల్లించాలని జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తమ ఎంపిటిసి, జెడ్పిటిసి ల గౌరవ వేతనం చెల్లించాలని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల గౌరవ వేతనం చెల్లింపు కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని కోరుతూ తాళ్లపూడి మండల పలువురు ఎంపిటిసి లు సర్పంచ్ లు తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ ఛాంబర్ అధ్యక్షులు కొమ్మి రెడ్డి పరశు రామారావు, గజ్జరం ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, వేగేశ్వర పురం ఎంపీటీసీ లక్ష్మణ రావులు పాల్గొన్నారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ మేగ్ స్వరూప్ స్పందిస్తూ వివరాలు అడిగి ఆయన వెంటనే స్పందించి ఎంపీటీసీ జడ్పీటీసీ సభ్యుల గౌరవ వేతనం త్వరగా వచ్చేలా చూడాలని జెడిపి సి.ఈ.ఓ ను ఆదేశించడం జరిగింది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## రామిశెట్టి సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి–ముదినేపల్లి

ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో ఎంపీపీ సత్యనారాయణ అధ్యక్షతన హాస్పిటల్ అభివృద్ధి కమిటి సమావేశం జరిగింది. ముందుగా అభివృద్ధి అంశాలపై చర్చించారు ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు మందులు,ఇతర సామగ్రి అందుబాటులో ఉండాలన్నారు .ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది చూడాలని సూచించారు..ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిం చేవారిపై పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం ఆసుపత్రిని సందర్శించి హాస్పిటల్ లో.. స్లాప్ లీక్ లను పరిశీలించారు. వీలైనంత త్వరగా రిపేర్ వర్క్ చేపిస్తామని అన్నారు.. అలాగే.వైద్య సిబ్బంది సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు.తమను నమ్ముకోని ఆసుపత్రికి వచ్చిన రోగులకు సిబ్బంది సమయపాలన పాటిస్తు సేవలం దించాలని కోరారు.ఈ కార్యక్రమం లో.. MPDO Y రామకృష్ణ .. ముదినేపల్లి PHC.. వైద్య అధికారిని శాంతి మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ( పీఎం– శ్రీ ) పథకంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని విద్యార్థులకు భూసార పరీక్షల అవసరం, వాటి ద్వారా లభించే ప్రయోజనాలు వివరించారు.

రైతులు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు సాధించడానికి భూసార పరీక్షలు ఎంత ఉపయోగపడతాయో, పంటలకు అవసరమైన ఎరువుల మోతాదును భూసార నివేదికల ఆధారంగా నిర్ణయించుకోవాల్సిన ముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నూజివీడు భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయాధికారి కృష్ణవేణిగా భూసార పరీక్ష ఎలా చేయాలనే దానిని విద్యార్థులతో చూపించారు. కార్యక్రమంలో జె. భవాని, వ్యవసాయ అధికారి కృష్ణవేణి, ఉద్యాన సహాయకులు మైమున్నీసా, జయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి. రమణ, ఉపాధ్యాయులు, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తాం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దెవం.పంచాయతీ పరిధి లోని రావూరుపాడు గ్రామం లో సి.ఎం.ఆర్.సి.ఈ.టి అనే సంస్థ సృజనాత్మక సేవా కార్యక్రమాలు చేపట్టింది. పర్యావరణం, విద్యా సదుపాయాలు నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక సేవ కార్యక్రమాలు చేపట్టింది. దీని లో భాగంగా రావూరుపాడు పాఠశాలలో హరిత బీజం అనే కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి విత్తనాల నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల మరియు చెట్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, విద్యార్థుల్లో ప్రకృతిపట్ల ప్రేమను పెంచారు. పాఠశాల విద్యా సదుపాయాలను మెరుగుపరచడానికి పాఠశాలకు ఒక ప్రింటర్ అందజేశారు. శుద్ధ జల్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు ఒక వాటర్ ప్యూరిఫైర్ అందించి విద్యార్థులు స్వచ్ఛమైన తాగునీటిని పొందేలా చేశారు. చదువు పై ఆసక్తి పెంచేందుకు పాఠశాల లైబ్రరీకి పలు పుస్తకాలు అందజేసారు. రావూరుపాడులో నిర్వహించిన ఈ ఐదు ప్రత్యేక కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మరియు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. తమ సంస్థ ద్వారా భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు డివిజనల్ ప్రెసిడెంట్, చికట్ల రాజరాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమం లో కో–ఆర్డినటర్లు నిశాంత్, పల్లవి, అమీర్, చరణ్, తరుణ్, సరయు తదితరులువీరితో స్థానిక నాయకులు తోట రామకష్ణ, రేకపల్లి ముత్యాల రావు, వైస్ ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగించిన, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ఉపేక్షించవద్దు.

**–పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు.**



ప్రజా భూమి ప్రతినిధి–పెదవేగి

దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన పెదవేగి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ మడాల హరి గోపాల్.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యం వివాదాలు, అక్రమాలు, అసాంఘిక కార్యక్రమాలు, అమాయకులపై తప్పుడు కేసులు, దాడులతో దెందులూరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, గ్రామాలన్నీ ఎంతో ప్రశాంతంగా ఐకమత్యంగా ఉంటున్నాయని, అటువంటి వాటిని తిరిగి మరోసారి అలజడులు సృష్టించి , గ్రామాల్లో ప్రశాంతత దెబ్బతీయాలని ఎవరు ప్రయత్నించినా, అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలు అక్రమాలకు ఎవరు పాల్పడినా కూడా వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకుని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పోలీస్ అధికారులకు సూచించారు.ఇటీవల పెదవేగి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మడాల హరి గోపాల్ దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్కి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపదలో ఆపన్నహస్తం అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**–బాధితురాలి వైద్యానికి రూ.6లక్షల ఎల్ ఓ సి మంజూరు**



ప్రజాభూమి ప్రతినిధి–పెదవేగి

ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించి అండగా నిలుస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పెదవేగి మండలం భోగాపురం గ్రామానికి చెందిన మందలపు వరలక్ష్మి అనే మహిళకు వైద్య చికిత్స నిమిత్తం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో మంజూరైన రూ.6లక్షల రూపాయల ఎల్ ఓ సి ప్రతిని కుటుంబ సభ్యులకు అందచేశారు. అదేవిధంగా బాధితురాలికి మెరుగైన చికిత్స అందించి త్వరితగతిన కోలుకునేలా చూడాలని సంబంధిత ఆసుపత్రి వైద్యులకు సూచించారు.అన్ని విధాల అండగా ఉంటాను అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు..ఈ సందర్భంగా తమ కుటుంబానికి ఆపదలో అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి సేద్య వ్యవసాయ విస్తరణపై మండల కన్వర్జెన్సీ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధిం–ఆగిరిపల్లి

మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో కన్వర్జెన్సీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగా ఎనిమిది గ్రామాలను ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా ఎంపిక చేసి, ఆయా గ్రామాలలోని అన్ని రైతులకు ప్రకృతి సేద్య విధానాలను తీసుకెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు.సభకు మండల ఇన్చార్జి అల్పన్నా రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ సహాయకులు, ఉద్యాన శాఖ సిబ్బంది, మండల ప్రాజెక్టు నిర్వాహకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు రియాజ్‌తో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

అగిరిపల్లి సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు, అమ్మవారిగూడెం సర్పంచ్‌లు మాట్లాడుతూ ఎంపికైన గ్రామాల్లో ప్రతి రైతు వద్దకు చేరుకుని ప్రకృతి సేద్య పద్ధతులను వివరించాలని సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించేలా చేయడంలో గ్రామ పంచాయతీల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో ప్రకృతి సేద్య వ్యవసాయం ఎలా ప్రారంభించాలి, అందులో ఉన్న పలు నమూనాలు, విధానాలపై విపులంగా వివరణ ఇచ్చారు. మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
శుక్రవారం 12, డిసెంబర్ 2025

## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి వార్షిక ధనుర్మాస వేడుకకు సన్నాహాలు



ప్రజాభూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయము నందు వార్షిక ధనుర్మాస వేడుకలు ఈనెల 16వ తారీకు మంగళవారం ఉదయం నుండి. జనవరి 15వ తారీకు వరకు జరుగుతాయని కార్య నిర్వహణ అధికారి నున్న శ్రీరాములు అర్చకులు విజయ జనార్ధనాచార్యులు తెలిపారు 16వ తారీకు ఉదయం 8. గంటలకు స్వామివారి స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం సహస్రనామార్చన 30వ తారీకు మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష పంచామృతాభిషేకం ప్రత్యేక అలకరణ విశేష అర్చన జనవరి 15వ తారీకు కనుమ పండుగ రోజు స్వామివారికి విశేష అర్చనలు అనంతరం గరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరుగుతాయి. ధనుర్మాస పూజలు నిర్వహించుకునే భక్తులు అదేవిధంగా స్థానిక సంగీత జనకులం శిష్య బృందంచే ప్రతిరోజు ఉదయం తిరుప్పావై పారాయణ జరుగుతుంది భక్తులు ఈ ధనుర్మాస వేడుకలలో స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించాలని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి సభ్యులు తెలిపారు.

## ఆత్రేయపురం మండలానికి కొత్త డిప్యూటీ ఎం.పి.డి.ఓగా కె. రమేశ్ బాబు బాధ్యతలు స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – ఆత్రేయపురం మండలంలోని గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణకు ప్రత్యేకంగా నియమిత డిప్యూటీ ఎం.పి.డి.ఓగా కె. రమేశ్ బాబు గురువారం ఉదయం బాధ్య తలు స్వీకరించారు. కోరుకొండ మండలం, కోరుకొండ గ్రామ పంచాయతీ గ్రేడ్–1 కార్యదర్శిగా పనిచేసున్న ఆయన పదోన్నతితో ఈ పదవికి ఎంపికయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం



ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్ ని మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. తదుపరి మండలంలోని పంచాయతీ కార్యదర్శులం దరూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎం.పి.డి.ఓ కె. రమేశ్ బాబు ని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# రామచంద్రపురం నియోజవర్గంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- నిర్మాణానికి రూ.22.22 కోట్లు మంజూరు.
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజక వర్గం లోని పలు మారుమూల ప్రాంతాల్లో లింక్ రోడ్లకు మోక్షం కలగనుంది. రామచంద్రపురం నియోజవర్గంలో రామచంద్రపురం, కాజులూరు, కె. గంగవరం మండలాల్లోని 13 రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా రూ. 22.22 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి నట్లు మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో లో పేర్కొన్నారు గడచిన 18 నెలల కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు 150 కోట్లతో నియోజవర్గాన్ని అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మంజూరైన నిధులతో కాజులూరు మండలంలో రూ. 15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు, కె.గంగవరం మండలంలో రూ. 4.76 కోట్లతో మూడు రోడ్లు, రామచంద్రపురం లో ఒక రోడ్డు రూ. 1.49 కోట్లు దీంతో వెరసి మొత్తం రూ.22.22 కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మించనున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గుంతల మయంగా, అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి ప్రభుత్వం దప దఫాలుగా బాగు చేస్తున్న సంగతి ప్రజలకు తెలిసిందే. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఈ నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో నియోజవర్గంలో రోడ్లు దాదాపు కొత్త రూపు సంతరించుకుంటాయని భావిస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్లు నిధులుతో అభివృద్ధి చేయడం మంత్రి సుభాష్ చేస్తున్న కృషి, పట్టుదల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మంజూరైన రోడ్లు ఇవే...**

కాజులూరు మండలంలో ఆంద్రంగి నుంచి దుగ్గుదూరు 6.262 కిలోమీటర్ల రోడ్డు రూ. 4.90 కోట్లు, ఆర్యవటం నుంచి వయా జగన్నాథగిరి , టి.మామిడాడ ,తర్లంపూడి 6.262 కిలోమీటర్ల రోడ్డు రూ. 2.61 కోట్లు, తుమ్మలపల్లి లంక నుంచి ముతుకుమిల్లి వయా ఆర్యవటం బంధనపూడి 4.931 కెఎం రోడ్డు రూ. 2.51 కోట్లు, గొప్పిరేవు నుంచి పల్లిపాలెం వరకు వయా నామవానిపాలెం 3.232 కిమీ రోడ్డురూ. 1.78 కోట్లు, కోలంక టు చలివేంద్రపాడు 2.717 కిమీ రోడ్డు రూ. 1.14 కోట్లు, కోలంక నుంచి పెదలంక 2.415 కిమీ రోడ్డు 0.49 లక్షలు, అలాగే పల్లిపాలెం నుంచి ఎర్రగుంట పేట 1.228 కిమీ రోడ్డు 0.68 లక్షలు, వై డి రోడ్ నుంచి పొలమూరు పాడు 0.847 మీ రోడ్డు రూ. 0.47 లక్షలుతో మొత్తం రూ. 15.97 కోట్లతో రోడ్లు నిర్మించనున్నారు. అలాగే రామచంద్రపురం మండలంలో కేఎన్ఎఫ్ ( కాకినాడ నర్సాపురం పెర్రి రోడ్డు ) నుంచి వెంకటాయపాలెం టు గణపతి నగరం 2.622 కిమీ రూ. 1.49 కోట్లు.కె గంగవరం మండలంలో కే ఎన్ ఎఫ్ రోడ్ నుంచి సుందరపల్లి వయా కొత్తపేట 3.289 కిమీ రోడ్డు రూ. 1.92 కోట్లు, పేకేరు నుంచి పొలమూరు పాడు నుండి దుగ్గుదూరు 2.686 కిమీ రోడ్డు రూ. 1.48 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొత్తకొంపలు వయా కుడుపూరు సావరం 2.475 కిమీ రోడ్డు రూ. 1.36 కోట్లు వెరసి మొత్తం రూ. 22.22 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు .ప్రజల మౌలిక సదుపాయాలైన రోడ్ల నిర్మాణం, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తుందని మంత్రి శుభాష్ సందర్భంగా పేర్కొన్నారు.

# నియోజకవర్గంలో 9 రహదారుల నిర్మాణానికి రూ.14.93 కోట్లు మంజూరు

- పంచాయతీ రాజ్ నిధులతో నిర్మాణం
- ఫలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



రావులపాలెం – కొత్తపేట నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి నిధులు మంజూరయ్యాయి ఈ మేరకు జీవో విడుదల అయ్యింది. నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే బండారు ఆయనకు నివేదించారు. నిధులు మంజూరు చేస్తానని ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు ఇచ్చిన హామీ మేరకు నేడు నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాణం జరగనున్న రహదారులు 1) పొడగట్లపల్లి నుంచి జానిరెడ్డివారిపాలెం వరకూ 0.821 కి.మీల రహదారి నిర్మాణానికి రూ.60లక్షలు. 2) జాతీయరహదారి 216 గౌతమి గోదావరి నుండి వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి వరకు ఏటిగట్టు రహదారి 7.000 కి.మీలకు రూ.6కోట్లు. ) పలివెల నుండి పూజారిపాలెం వరకూ 2.975 కి.మీల రహదారి నిర్మాణానికి రూ.1.64కోట్లు. 4) నక్కవారిపేట నుండి మసాయిపేట యెలిశెట్టివారిపాలెం బిళ్ళకర్రు వరకూ 2.122 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.4 కోట్లు. 5) పలివెల నుంచి పెదపేట వరకూ 1.635 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.16కోట్లు. 6.) అమలాపురం కెనాల్ దేగలవారివారిపాలెం బ్రిడ్జ్ నుంచి శ్రీరామ్ నగర్ వరకూ 1.390 కి.మీ రహదారి నిర్మాణానికి 76లక్షలు. 7) ఆత్రేయపురం ఎస్సీ పేట నుండి ర్యాలీ పుంత మెర్లపాలెం వరకు 1.935 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.64 కోట్లు 8) ఆత్రేయపురం నుంచి యూజీ పాలెం వరకూ 0.946 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.52 లక్షలు, 9) ఆలమూరు మండలం పినపళ్ళ నుండి వరహాల కాలువ రహదారి వరకూ 2.003 కి.మీల రహదారి నిర్మాణానికి రూ.1.21కోట్లు. మొత్తం 9 రహదారుల నిర్మాణానికి రూ.14.93 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు మంత్రి కందుల దుర్గేష్ ఘాటు కౌంటర్

- 100 పడకల ఆస్పత్రి హడావిడి చేస్తే రాదు .. పూర్తిస్థాయి పరిపాలన, ఆర్థిక, వైద్య సిబ్బంది నియామక అనుమతులు సాధిస్తే వస్తుందని స్పష్టం
- పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం లేకుండా బిల్డింగ్ నిర్మించి ప్రయోజనమేంటి.. మీరు అన్నట్లుగా వైద్య సిబ్బంది నియామకం ఎక్కడ జరిగిందో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించిన మంత్రి దుర్గేష్
- వాస్తవంగా 100 పడకల ఆస్పత్రికి తగ్గ వైద్య సిబ్బంది ఉంటే ప్రజలు రాజమహేంద్రవరం, తణుకు, తాడేపల్లిగూడెం ఎందుకు వెళ్తారు..ఆ దుస్థితికి కారణం మీరు కాదా?
- నాబార్డు ద్వారా లోన్ కి ప్రతిపాదనలు పంపించినంత మాత్రాన ఆస్పత్రి నిర్మాణం జరుగదు.. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇచ్చినట్లు నటించి విడుదల చేయకుండా అర్థం లేని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఫైర్
- ఎన్నికల ముందు హడావిడిగా శంకుస్థాపనలు చేస్తే ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందా?
- గడిచిన ఐదేళ్ల కాలంలో విద్య, వైద్య సేవలు ప్రజల హక్కు అని గుర్తురాలేదా అని మండిపాటు
- కూటమి ప్రభుత్వ హయాంలోనే నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం చేసి చూపిస్తామని వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

నిడదవోలు 100 పడకల ఆస్పత్రి అప్ గ్రేడేషన్ అంశంపై మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు చేసిన విమర్శలకు మంత్రి కందుల దుర్గేష్ గట్టి సమాధానం ఇచ్చారు. ఆస్పత్రి అప్‌గ్రేడ్ అవ్వాలంటే కేవలం హడావిడి కాదు, పూర్తిస్థాయి ఆర్థిక, పరిపాలన, సిబ్బంది నియామక అనుమతులు తప్పనిసరని స్పష్టం చేశారు. 100 పడకల ఆస్పత్రికి 66 మంది వైద్య సిబ్బంది పోస్టులు అవసరమని, వారి జీతభత్యాలు, ఇతర అంశాలకు కలిపి దాదాపు ఏటా రూ.4.49 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్ ... పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం లేకుండా బిల్డింగ్ నిర్మించి ప్రయోజనమేంటి అని ప్రశ్నించారు. శ్రీనివాసులు నాయుడు అన్నట్లుగా వైద్య సిబ్బంది నియామకం జరిగి ఉంటే సంబంధిత వివరాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవంగా 100 పడకల ఆస్పత్రికి తగ్గ వైద్య సిబ్బంది ఉండి ఉంటే ప్రజలు రాజమహేంద్రవరం, తణుకు, తాడేపల్లిగూడెం ఎందుకు వెళ్తారని, ఆ దుస్థితికి కారణం గత ప్రభుత్వం కాదా అని నిలదీశారు. ఇవేవీ తెలియకుండా ప్రభుత్వ ఆస్పత్రి, వైద్య సిబ్బంది, మౌలిక వసతులపై అవగాహన రాహిత్యంతో శ్రీనివాసులు నాయుడు మీడియా ముందుకొచ్చి అవాస్తవాలు చెబితే వాస్తవం అయిపోదని ఆగ్రహించారు. అన్ని అనుమతులతో కూటమి ప్రభుత్వ హయాంలోనే నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం చేసి చూపిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

**కేవలం ప్రతిపాదనలు పంపిస్తే ఆస్పత్రి అప్ గ్రేడేషన్ అవుతుందా?**

నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం 2023–24లో నాబార్డ్ అధికారులు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) క్రింద రూ.19 కోట్లు మంజూరు చేశారు. ఇందులో నాబార్డ్ రుణంగా రూ.15.23 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.3.73 కోట్లుగా చెల్లించాలన్న నిబంధన ఉంది. మరి రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించాలని, వైద్య సిబ్బందికి అనుమతులు తీసుకోవాలని అంత క్లియర్ గా ఉంటే మీరెందుకు ప్రతిపాదనలు మాత్రమే పెట్టి వదిలేశారు? కేవలం కాగితం మీద అనుమతులు ఉండి, సిబ్బంది నియామకం లేకుండా ఆస్పత్రి అప్ గ్రేడేషన్ అవుతుందా? నాబార్డు నిధులు వస్తాయని నమ్మి, వైద్య సిబ్బంది నియామక అనుమతులు లేకుండా హడావిడిగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ఎన్నికల ముందు అర్ధాంతరంగా ఆపింది మీరు కాదా? మీ హయాంలో నిధులు కాగితాలపైనే ఉన్నాయి.. నిర్మాణాలు పునాదులకే పరిమితమయ్యాయి.. ఇదొక ఎలక్షన్ స్టంట్ గానే ప్రజలు భావించారు కాబట్టే మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఈ అంశంలో మమ్మల్ని నిందిస్తే రాజకీయ లబ్ధి కలుగుతుందని విశ్వసిస్తున్నారా? తాను ఆస్పత్రి నిర్మాణాన్ని ఆపానని చెప్పడానికి రుజువులేమిటి? ప్రజలకు పూర్తి వైద్య సేవలు అందకపోవడానికి వైసీపీ అలసత్వం కారణం కాదా? ఎన్నికల ముందే 100 పడకల ఆస్పత్రి నిర్మాణం ఎందుకు గుర్తొచ్చింది? ఐదేళ్లలో చేయలేని పని ఎన్నికల ముందు హడావిడిగా చేస్తే పూర్తవుతుందా? పైగా సమయం సరిపోలేదని తడుముకుంటారా?

**గతంలో జరిగిందేంటే**

2011లో నాడు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న బూరుగుపల్లి శేషారావు నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిని 10 పడకల నుండి 30 బెడ్ల ఆస్పత్రిగా మారేందుకు చొరవ తీసుకున్నారు. ఆ జీవో 2018లో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ లో విలీనం చేయడం జరిగింది. 122 హాస్పిటళ్లను నాడు ఏపీ ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రులుగా మార్చిన సందర్భంలో అందులో నిడదవోలు ఒకటిగా నిలిచింది. అదే సందర్భంలో 30 పడకల ఆస్పత్రికి అవసరమైన 8 మంది వైద్య సిబ్బందికి ఏపీవీవీపీ దరఖాస్తు చేసింది. అనంతరం 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీనివాసులు నాయుడు 2023 వరకు కూడా వైద్య సిబ్బంది ప్రక్రియ పూర్తి చేయలేకపోయారు. ఇది చేతగానితనం కాదా? వైద్య సిబ్బందినే తేలేకపోయిన వ్యక్తి 100 పడకల ఆస్పత్రిని తీసుకొస్తాడంటే ప్రజలు నమ్మరు. 2020 కరోనా సమయంలో నిడదవోలు ప్రభుత్వాసుపత్రిలో రుబీనా అనే డాక్టర్ ఒక్కరే నాలుగేళ్లు పనిచేశారు. ఆ తర్వాత 2021లో పోస్ట్ కోవిడ్ తర్వాత వందల సంఖ్యలో ప్రజలు చనిపోవడం చూసి ఏపీవీవీపీ కమిషనర్ వినోద్ కుమార్ స్టాఫ్ ప్యాటర్న్ ను స్టార్ట్ చేశారు. రెండేళ్ల కాలంలో 2023 నాటికి 8 మంది వైద్య సిబ్బందికిగానూ ఆరుగురిని నియమించారు. 30 పడకల ఆస్పత్రికే వైద్య సిబ్బందిని తేవడం చేతకాని శ్రీనివాసులు నాయుడు 100 పడకల ఆస్పత్రికి పర్మిషన్ ఎలా తెచ్చారో, ఏ విధానంలో వైద్యసిబ్బందిని శాంక్షన్ చేయించారో ప్రజలకు సమాధానం చెప్పాలి.. శ్రీనివాసులు నాయుడు తెచ్చింది కేవలం కన్ స్ట్రక్షన్ పర్మిషన్నే.. కన్ స్ట్రక్షన్ లో ఒక పునాది రాయే మీరు వేసింది. ఒక్క రాయి వేసిన మీరు కన్ స్ట్రక్షన్ మొత్తం పూర్తి చేయలేదని మాపై నిందలు వేస్తే అది రాజకీయం అనిపించుకోదు. నిజంగా మీరు



100 పడకల ఆస్పత్రి కట్టి ఉంటే నిడదవోలు నియోజకవర్గ ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఏంటి ? ఏపీవీవీపీలో హెచ్ ఆర్ పాలసీ పూర్తవకుండా 100 పడకల ఆస్పత్రికి గుర్తింపు రాదనే కనీస జ్ఞానం కూడా లేకపోతే ఎలా? 2021లో పోస్ట్ కోవిడ్ తర్వాత 50 ఆక్సిజన్ కాన్ సన్ ట్రేటర్లు,5 వెంటిలేటర్లు నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రికి ఇస్తే అవి కూడా వినియోగించలేని శ్రీనివాసులు నాయుడా మాపై నిందలు మోపేది? 2018 నుండి 2023 వరకు ఇచ్చిన ఎక్విప్ మెంట్ వాడక పోవడం వల్ల అవి తుప్పు పట్టే దశకు చేరాయి.. ఇప్పటికీ 5 వెంటిలేటర్లు స్టోర్ రూమ్ లోనే మూలుగుతున్నాయి. దానిపై పీఎం కేర్ అని రాసి ఉంటుంది. అవి కూడా నాడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే. ఇవేవీ తెలియకుండా నిడదవోలు ఆస్పత్రిని తామే అభివృద్ధి చేశామని ఎందుకు చెప్పుకోవడం? ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది కాక మాపై అపనిందలు మోపితే చూస్తూ ఊరుకోం.

**100 పడకల అప్ గ్రేడేషన్‌కు పూర్తి అనుమతులు సాధించిన జీవోలు చూపించగలరా?**

నాడు 31.10.2023న జీవో ఎంఎస్ నంబర్ 195, 196లో రాష్ట్రవ్యాప్తంగా రూ.577 కోట్లతో 125 ఆస్పత్రులను అప్ గ్రేడేషన్ చేసేందుకు అనుమతి కోరుతూ, మెడికల్ కాలేజీలు, ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి మంజూరు చేసిన జీవో పత్రాలు మీడియా ముఖంగా చూపిస్తున్నారు.. ఆ పత్రాల్లో నిడదవోలు 100 పడకల ఆస్పత్రి అప్ గ్రేడేషన్ కు సిబ్బంది నియామకంతో సహా పూర్తి అనుమతులు సాధించినట్లైతే చూపించండి.. నాబార్డ్ లోన్ కు ఒప్పుకున్నా కూడా వైద్య సిబ్బందిని నియమాక అనుమతులు లేకపోవడంవల్లే బిల్డింగ్ నిర్మాణం ఆగిన మాట వాస్తవం కాదా? మీరు చేసిన తప్పుకు మేం బలి అవ్వాలా? హామీలు ఇస్తే సరిపోతుందా అమలు చేసే బాధ్యత కూడా ఉండాలి కదా అని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. 100 పడకల ఆస్పత్రిగా మారితే 66 మంది వైద్య సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంటుంది. 8 పడకల ఆస్పత్రికి వైద్య సిబ్బందిని తేవడానికే కిందామీద పడిన శ్రీనివాసులు నాయుడు కావాల్సిన డాక్టర్లను, వైద్య సిబ్బందిని ఎక్కడి నుండి తెస్తారు? హెచ్ ఆర్ పాలసీ పూర్తి కాకుండా ఏపీవీవీపీలో అనుమతులు రావన్న కనీస జ్ఞానం లేని శ్రీనివాసులు నాయుడు అవగాహన రాహిత్యం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వ చర్యలు:**

100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ అవ్వాలంటే కావాల్సింది పూర్తి స్థాయి పరిపాలన, ఆర్థిక, సిబ్బంది నియామక అనుమతులని మంత్రి దుర్గేష్ అన్నారు. వాటిని అర్థం చేసుకొని పూర్తి అంచనాలతో కూడిన ప్రతిపాదనలు మళ్లీ ప్రభుత్వానికి పంపించి అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేవలం బిల్డింగ్ నిర్మాణం ఒక్కటే కాదు, బెడ్ల ఏర్పాటు, హెచ్.ఆర్. ఎక్స్ పెండేచర్ (డాక్టర్లు, సిబ్బంది జీతాలు) సహా పూర్తి స్థాయి అనుమతులు సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 23 ప్రాజెక్టుల్లో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, ఆసుపత్రుల ఆధునికీకరణ కోసం నాబార్డ్ నుండి రూ.471 కోట్లు రుణం తీసుకునేందుకు అంగీకారం కుదిరిందని, రూ.106 కోట్లు రాష్ట్ర వాటాగా చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నిడదవోలు 100 పడకల ఆస్పత్రి కోసం నాన్–రికరింగ్ క్రింద రూ.19.5 కోట్లు (లోన్), రికరింగ్ క్రింద (జీతాలు, మందుల కోసం) రూ.4.49 కోట్లు రాష్ట్ర వాటా చెల్లించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో సంబంధిత అంశానికి ఆమోదం పొందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రికరింగ్ క్రింద అంటే వైద్య సిబ్బంది జీతభత్యాలు, మందులు తదితరాల క్రింద రూ.4.49 కోట్లు ప్రతి ఏటా జమ అవుతాయి. త్వరలోనే శుభవార్త వస్తుందని ఆశిస్తున్నాం. ఒక రాయి పునాదిగా వేసి బిల్డింగ్ కట్టేశాం, వంద పడకలుగా మార్చేశామని ప్రజలను మభ్య పెట్టడం సరికాదని హితవు పలికారు. నిజంగా మీరు అన్ని అనుమతులు సాధిస్తే మేం మళ్లీ ఆర్థిక అనుమతుల కోసం ఫైనాన్స్ శాఖను ఎందుకు సంప్రదిస్తాం? కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు, ఇతరత్రా కార్యక్రమాలు చేసేందుకు అనుమతులు తెచ్చామంటే సరిపోదని హెచ్చరించారు. శ్రీనివాస్ నాయుడు అజ్ఞాని అని చెప్పడానికి ఇంతకన్నా వివరణ అవసరం లేదనుకుంటున్నాను అని మంత్రి దుర్గేష్ అన్నారు.

**ఇకనైనా బుద్ధి మార్చుకోండని మంత్రి దుర్గేష్ హితవు**

వైసీపీ నేతల అజ్ఞానం, చేతగానితనం, అలసత్వం, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగానే నిడదవోలు ఆస్పత్రి 100 పడకలుగా రూపాంతరం చెందేందుకు ఆలస్యమవుతోంది. మీరేంటో, మీ విధానాలేంటో తెలిసే కదా ప్రజలు మిమ్మల్ని 11కు పరిమితం చేసింది.. అయినా కూడా బుద్ధి మార్చుకోకపోతే ఎలా ? ఇలాగే అర్థరహిత వ్యాఖ్యలు చేస్తే సింగిల్ డిజిట్ కే పరిమితం అవుతారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఒక స్థాయి వరకు ఉండాలే తప్ప ప్రజా సంక్షేమం, ఆరోగ్యం విషయానికి వచ్చే సరికి వాస్తవాలు వెల్లడించి ప్రజానీకానికి న్యాయం చేయాలి. ఈ సందర్భంగా మీ అలసత్వం, నిర్లక్ష్యంపై పోరాటం చేసుకోవాలని ఎద్దేవా చేశారు.

# ప్రజా పరిషత్ కార్యాలయంలో నవోదయం 2.0 మార్పు కార్యక్రమం

ప్రజాభూమి/ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

నాటుసారాయి వృత్తిని మానిన కుటుంబాలకు రుణాల మంజూరుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ఈ రోజు ఏలూరు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం మరియు పోలవరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ల సామాన్వయముగా నవోదయం2.0 లో భాగంగా మార్పు కార్యక్రమం నిర్వహించబ డింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గతంలో నాటుసారా తయారీ విక్రయం రవాణా వంటి అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమైనప్పటికీ ప్రస్తుతం ఆ వృత్తిని పూర్తిగా మానుకొని చట్ట బద్ధ జీవన విధానాన్ని అవలంబిస్తున్న కుటుం బాలకు పునరావాసం ఆర్థిక స్థిరత్వం మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్ర మం ద్వారా లబ్ధిదారులు తమ అవసరాలు మరియు ప్రతిపాదిత ఉపాధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలు సమర్పించవచ్చు తరువాత వాటిని పరిశీలించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధికి



మార్గదర్శకాలు అవసరమైన శిక్షణ బ్యాంకింగ్ సదుపాయాలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు గ్రామీణ ప్రజల ఆదాయ వృద్ధి జీవన ప్రమాణాల మెరుగుదల ఈ పథకం ద్వారా సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు. శ్రీలత డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు కె.వి.ఎన్. ప్రభు కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు బి. అవులయ్య డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జి పాండురంగారావు అసిస్టెంట్ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ మరియు APMలు భాను మతి రామారావు ఝాన్సీ జేమ్స్ పద్మావతి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి.ఆర్ శ్రీనివాసులు ఆర్ శ్రీనివాసులుమరియు గౌరీ వరలక్ష్మి మరియు యానిమల్ హస్బెండరీ మరియు అగ్రికల్చర్ హార్టికల్చర్ శాఖ అధికా రులు కే శ్రీనుబాబు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జంగారె డ్డిగూడెం కె వీరబ్రహ్మం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పోలవరం షేక్ రమేష్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కైకలూరు ఎక్సైజ్ ఎస్సైలు జంగారెడ్డిగూడెం మరియు పోలవరం మరియు వారి సిబ్బందితో పాటు బ్యాంకు సిబ్బంది/ప్రతినిధులు మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాటుసారాయి వృత్తిని వీడి సమాజంలో నిలదొక్కుకోవాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న మార్పు కార్యక్రమం గొప్ప సహాయాన్ని అందిస్తోంది ఇది వారి ఆదాయాన్ని పెంచి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంది నవోదయం 2.0 గ్రామీణ అభివృద్ధి దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు అదే సమయంలో హెచ్చరికగా ఎవరైనా మళ్లీ నాటుసారా తయారీ విక్రయం లేదా రవాణా వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎలాంటి రాయితీలు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ప్రభుత్వం అందిస్తున్న పునరావాస అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు ప్రభుత్వం చేపట్టిన ఈ మార్పు కార్యక్రమం గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వం ఉపాధి ప్రోత్సాహం సమాజ శ్రేయస్సు కోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని అధికారులు అభివర్ణించారు

## సీఎం చంద్రబాబు ప్రకటించి ఏడాదైనా
# ముడిపడని నాగబాబు మంత్రి పదవి

ప్రజాభూమి/ప్రతినిధి - పాలకొల్లు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయం గా ప్రకటించి ఏడాదైనప్పటికీ ఎమ్మెల్సీ కొని దెల నాగబాబుకు మంత్రి పదవి ముడి పడ లేదు. నాగబాబు జనసేన పార్టీని గెలిపించడా నికి అహర్నిశలు కృషి చేసి తద్వారా కూటమి పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడడానికి ప్రధాన కారకుడైన విషయం తెలిసిందే. 2024లో నాగబాబుకి నరసాపురం ఎంపీ టికెట్ ఇవ్వడానికి బిజెపి అడ్డుపడితే, అనకా పల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి సమ్మతించినప్పటికీ అక్కడ కొణతాల రామ కృష్ణ అభ్యర్థనతో అక్కడ టికెట్ కూడా త్యాగం చేశారు. ప్రస్తుతం ఒక మంత్రి పదవి ఖాళీగా ఉన్న నేపథ్యంలో కష్టపడి కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి కారకుడైన నాగబాబుకి ఇవ్వడం లో జాప్యం దేనికని పలువురు జనసేన నాయ కులు కార్యకర్తలు వ్యాఖ్యనిస్తున్నారు. ఇప్పటికే ఏడాదిన్నర పూర్తయిన సందర్భంగా ఇంక మిగిలింది మూడున్నర సంవత్సరాలు కనుక ప్రత్యక్షంగా జనసేనకు, పరోక్షంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసిన నాగబా బుకు యుద్ధ ప్రాతిపదికన మంత్రి పదవి ఇవ్వాలని జనసేన నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## పాల్ ల్యాబ్ ద్వారా స్వయం అభ్యసన



ప్రజాభూమి/ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని అడవినెక్కలం జెడ్పి ఉన్నత పాఠశాల పి.ఎం.శ్రీ పథకం కింద అభివృద్ధి పొందుతోంది. ఈ క్రమంలో పాఠశాలకు పాల్ ల్యాబ్ మంజూరై, 30 ట్యాబ్లు అందించబడినట్లు ప్రధానోపాధ్యాయుడు రమణ తెలిపారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు వీడియోల ద్వారా తెలుగు, ఇంగ్లీష్, గణితం పాఠాలను నేర్చుకుని, స్వయంగా అభ్యాసాలు చేయగల విధంగా ఈ ల్యాబ్ రూపొందించబడింది. విద్యార్థి ప్రస్తుత జ్ఞాన స్థాయిని అంచనా వేసి, అతనికి తగిన దశలో పాఠాలు చూపడం ఈ విధానం ప్రత్యేకత. ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తారు. ఈ విధానం విద్యార్థుల్లో ఆసక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎస్ హేబేలు ఆనంద్ కుమార్ లు తెలిపారు.

# ఎరువుల దుకాణాలను స్క్వాడ్ ఆకస్మిక తనిఖీ

### ఎరువులను బయోమెట్రిక్ ద్వారానే విక్రయించాలి

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ఇంటర్నల్ స్క్వాడ్ తనిఖీల్లో భాగంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు వెంకటమణి గురువారం ఆగిరిపల్లి మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లకు పలు సూచనలు చేశారు. ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రం ద్వారా బయోమెట్రిక్ పద్ధతిలోనే విక్రయాలు జరపాలని, డీలర్లు తమ స్టాక్ను అధీకృత పంపిణీదారుల ద్వారా మాత్రమే పొందాలని తెలిపారు. విక్రయించిన ప్రతి ఎరువుకూ రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ను సక్రమంగా నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే ప్రతి ఎరువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని వెంకటమణి సూచించారు. పై నిబంధనలను పాటిస్తూ అన్ని ఎరువుల అమ్మకాలు జరగాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భవాని కూడా పాల్గొన్నారు.

# ఫైనల్‌కు అర్హత సాధించిన ఆగిరిపల్లి టీం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

టీచర్స్ గేమ్స్ నూజివీడు డివిజనల్ లెవెల్ సెమీఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో ముసునూరు మండలం టీమ్‌పై ఆగిరిపల్లి క్రికెట్ టీం ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా కీలక పాత్ర ఏర్పాటులో, సమన్వయంలో కీలక పాత్ర పోషించిన ఈదులగూడెం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్ , మండల ఎంఈఓ హేబేలు, ఆనంద్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు. సూరవరం హైస్కూలు పీఈటీ హర్ష , నరేష్ , ఆగిరిపల్లి హైస్కూలు సీనియర్ వ్యాయామ ఉపాధ్యా యుడు శివ నాగేంద్ర, సీనియర్ ఉపాధ్యా యుడు సురేష్‌కుమార్ సహా పెద్దలు, వెల్విషర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఫైనల్‌లో చింతలపూడి టీమ్‌పై ఆడబోతున్నా మని, అందరి ప్రోత్సాహం కొనసాగాలని టీం సభ్యులు కోరుకున్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎ ఎం సి చైర్మన్ విజయ్ భాస్కర్



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కూటమి నాయకులు తెలిపారు. పాలకొల్లు మం డలం తిల్లపూడిలో 50, వేలివెల లో 30 బస్తాలు చొప్పున పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలే దని ఆరోపించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అధిక ప్రాధాన్యతని ఇస్తుందని పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు కృషి వల్లనే పాడి రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై పశువుల దాన పంపిణీ జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల వెంకటేశ్వర రావు, ఎంపీటీసీ సాగ సత్యనారాయణ, ఎ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్ మండల అధ్యక్షులు పాముల రజని కుమార్, జనరల్ సెక్రెటరీ కలిదిండి రామచంద్రరాజు, పట్టుతుల సూరిబాబు దొమ్మే టి ఏసుదాసు, కోటి రాంబాబు, వీరవల్లి శివ, కందిపోయిన నాగరాజు, బండెల ఆశీర్వాదం, రాయి ప్రసాద్ బోడపాటి నాగేశ్వరరావు, కొప్పినీడి బుల్ల బులు, బోడపాటి వెంకట నారాయణ, బోడపాటి కాశీ విశ్వనాథం, నీకం నారాయణమూర్తి, బల్ల శ్రీనివాస్ బొబ్బన పల్లి రంగా రావు కొక్కిరిమెట్ట నాగేశ్వరరావు, పెనుమత్స సత్యనారాయణ రాజు కొరు సందీప్ కుమార్, నెక్కింటి ఆదినారాయణ, కోటిపల్లి చినబాబు,అంబే కోటి వీరభద్రం, మల్ల సాంబమూర్తి గ్రామ ప్రజలు రైతులు తదితర నాయకులు పాల్గొన్నారు.


## ట్రాఫిక్ నియమాలు సక్రమంగా పాటించాలి : డి.ఎస్.పి సూచనలు



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పెద్దకోటయ్య సెంట ర్‌లో గురువారం సాయంత్రం నూజివీడు డీఎస్పీ కే వి వి య న్ వి ప్రసాద్ ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. స్థానిక జిఆర్ హోటల్, యూనియన్ బ్యాంక్, హనుమంత్ టీ స్టాల్ వద్ద అవ్యవస్థగా ఉన్న పార్కింగ్‌ను క్రమబద్ధీకరించారు. మెయిన్ రోడ్డుకు వన్‌వే మళ్లీ అమలు చేయాలని సూచించి, హరిజన వాడ సీఐ చర్చ్ వద్ద స్పీడ్‌బ్రేకర్లు, డ్రమ్ములు ఏర్పా టు చేయాలని ఆదేశించారు. ప్రజల సమ స్యలు తెలుసుకుని పరిష్కరించాలంటూ పోలీ సు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గంజాయి సేవిం చే యువకులు, విద్యార్థులపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. డీఎస్పీ, ఆగిరిపల్లి ఎస్ఐ శు భశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అర్జిత కల్యాణం



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివార్ల ఆర్జిత కళ్యాణో త్సవం గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు వేదాంతం శేషుబాబు, లీలా మనోహర్ వైదిక విధానాల ప్రకారం పూజలు చేపట్టారు. ఎగువ సన్నిధిలో స్వామివార్లకు అభిషేకం, అలంకరణ, అర్చనలు జరుగగా, దిగువ సన్నిధిలో విశ్వక్సేన పూజ, సుదర్శన హోమం, ఆర్జిత కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి వాస్తవ్యులు మదుపల్లి అశోక్-ఫణిశ్రీదేవి దంపతులు పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. ఉత్సవా లను ఆలయ ఈవో సి.హెచ్. సాయి పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నేటి నుండి హేలాపురి బాలోత్సవం





ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్ నందు 12,13 తేదీలలో జరిగే హేలా పురి 6వ బాలోత్సవం కి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని హేలాపురి బాలోత్సవం చైర్మన్ అడుసుమిల్లి నిర్మల,అధ్యక్షులు అలపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంక టేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు తెలిపారు. ఈ మేరకు ఏలూరులో వారొక ప్రకటన విడుదల చేశారు. బాలల్లో విశాల మనస్తత్వం ఐక్యత భావాన్ని పెంచ డానికి సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి శాస్త్ర సాంకే తిక పరిశోధనలు పట్ల ఆసక్తిని పెంచడానికి గత ఆరేళ్లుగా హేలాపురి బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏలూరు నగరం తో పాటు ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలలోని 350 పాఠశాలల్లోని స్కూల్ నుండి 10వ తరగతి వరకూ విద్యార్థులు ఈ బాలోత్సవం పాల్గొం టారని చెప్పారు. అకడమిక్ రెండు భాగాలుగా అంశాలు ఉంటాయని చెప్పారు. 20 తరగతి గదుల్లో అకడమిక్ పది బహిరంగ వేదికలలో కల్చరల్ అంశాలతో పాటు ఏకకాలం లో ప్రతిభా పాత్ర ప్రదర్శనలు నిర్వహించబడతాయని చెప్పా రు. రెండు రోజులపాటు కరాటే కుంగ్ ఫు రూప్ స్కిప్పింగ్ వంటి ప్రత్యేక విన్యాసాలు విద్యార్థులతో ఏర్పాటు చేస్తున్నా మని వివరించారు. గత హేలాపురి బాలోత్సవంలో లేని జాన పద నృత్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు బాలో త్సవం పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందజేయ డం జరుగుతుందన్నారు. 14వ తేదీ సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు నిర్వహించే బహుమతి ప్రధా నం అభినందన సభలో వెయ్యి మంది విద్యార్థులకు మెడల్స్ మెమెంటోను అందిస్తామని చెప్పారు. విద్యార్థులు బాలోత్స వం ప్రాంగణానికి చేరుకోవడానికి నగరం నలుమూలల నుండి బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# 2 కోట్ల 22 లక్షల రూపాయల వ్యయంతో సిరిపురం నుంచి చిన్నశంకర్లపూడి వరకు బి టీ రోడ్డు నిర్మాణం

### ప్రత్తిపాడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన టిడిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం నుంచి ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు 22 లక్షలు మంజూరు చేసింది. దాదాపు మూడు కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధి కోసం ఈ నిధులను సాధించడంలో ప్రత్యేకంగా కృషి చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు ఆయా గ్రామాల టిడిపి నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.దశాబ్దాలుగా అభివృద్ధి చేరని ఈ రెండు గ్రామాల ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరిపురం, చిన శంకర్లపూడి గ్రామాల టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభను మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ రహదారి కోసం ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్నాం. రహదారి పనులు పూర్తయితే ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాల మధ్య రవాణా సౌకర్యాలు భారీగా మెరుగవుతాయి. వ్యవసాయం, వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది అని ఇరు గ్రామాల వారు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు.

# రంపజిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్డ్ మండలాలను చేర్చాలి

ప్రజాభూమి - బుట్టాయగూడెం



### సిపిఎం మండల కమిటీ

పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్ మండలాలను కలిపి రంపచోడవరం పోలవరంజిల్లాను ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) బుట్టాయగూడెం మండల కమిటీ సమావేశం గురువారం పోలోజు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం. నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న26 జిల్లాలకు అదనంగా మరో మూడు జిల్లాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దానిలో పోలవరం, రంపచోడవరం కలిపి ఒక జిల్లా చేశారని కానీ పోలవరం నియోజకవర్గంలో ఉన్న షెడ్యూల్ మండలాలను లేకపోవడం సరికాదని అన్నారు. పోలవరం నియోజకవ ర్గంలో ఉన్న షెడ్యూల్ మండలాలు కలిపి పోల వరం రంపచోడవరం జిల్లా చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు పోలవరం, రంప చోడవరం కలిపి ప్రత్యేక జిల్లా చేస్తామని చెప్పి పోలవరం పేరును మాత్రం నూతనజిల్లాకి పెట్టడం హాస్యాస్పదమ న్నారు. ప్రజాభిప్రాయాలను కూడా గణనలో నికి తీసుకొని కొత్తగా చేసే పోలవరం రంప చోడవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గ షెడ్యూల్ మండలాలను కూడా చేర్చాలని వారు కోరారు. సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లేకపోవడం విడ్డూరమని అన్నారు. పోలవరం రంపచోడవరం జిల్లాలో ఈ రెండు నియోజకవర్గాల్లోని మండలాలు కలిపి పోలవరం జిల్లా చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే దళ వారి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అవసరమైతే మన్యం బంద్ కు కూడా వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బుట్టాయిగూడెం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తామా ముత్యాలమ్మ, వెట్టి వీరయ్య, ఉడతా వెంకటేశ్వరరావు, కారం ముత్యాలరావు, కురసం భీమరాజు, చంద్రు బుల్లెమ్మ, తెల్లం వెంకటలక్ష్మి ., పూనం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

శుక్రవారం 12, డిసెంబర్ 2025


# సమాధానం చెప్పలేక సఫర్

- ఏ.ఐ. వాయిస్ అంటూ బుకాయింపు పర్వం
- మూడు నెలలైనా నిరూపించడంలో భంగపడ్డ టీడీపీ నాయకులు
- పాత్రికేయుల ప్రశ్నల ధాటికి బెంబేలెత్తిపోయిన మజ్జి, కిలపర్తి
- కౌంటర్ ప్రెస్ మీట్ తో సతికిల పడిన వైనం
- పొంతనలేని సమాధానాలతో ప్రెస్ మీట్ నుండి వాకౌట్



**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

మద్యం సిండికేట్ లో అడ్డంగా బుక్కై, వచ్చిన ఆడియోలు మావి కావంటూ.. అవి ఏఐ తో చిత్రీకరించినవని గత రెండు మూడు నెలలుగా పొంతనలేని సమాధానాలతో దాటవేస్తున్న రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ సిటీ అధ్యక్షులు మజ్జి రాంబాబు మరియు కిలపర్తి శ్రీనివాస్ లు ఏర్పాటుచేసిన కౌంటర్ ప్రెస్ మీట్ కు విలేకరులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రెస్ మీట్ మధ్యలోనే జారుకున్నారు. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం 11 గంటల సమయంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో మద్యం సిండికేట్ వ్యాపారంపై ప్రెస్ మీట్ పెట్టబోతున్నట్లు తెలుగుదేశం నాయకులు మరియు బీసీ నాయకులు బర్ల బాబురావు ప్రెస్ క్లబ్ నందు ముందు రోజే ప్రెస్ మీట్ బుక్ చేసుకున్నారు. దీంతో మద్యం సిండికేట్ వ్యక్తులైన మజ్జి రాంబాబు కిలపర్తి శ్రీనివాస్ అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు కౌంటర్ ప్రెస్ మీట్ పెట్టేందుకు ప్రెస్ క్లబ్ నందు ముందు రోజే బుక్ చేస్తున్నారు. గురువారం 11 గంటల సమయంలో తెదేపా నాయకులు బర్ల బాబురావు ప్రెస్ మీట్ పెట్టి మద్యం సిండికేట్ వారు చేస్తున్న ఆగడాలను దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ సిటీ అధ్యక్షులుగా చెప్పుకుంటూ, లిక్కర్ సిండికేట్ నడుపుతూ బుక్కైన మజ్జి రాంబాబు, అల్యూమినియం అసోసియేషన్ ప్రెసిడెంట్ కిలపర్తి శ్రీనివాస్‌ను ఏకి పడేశారు. దీంతో 12 గంటల సమయంలో మద్యం సిండికేట్ వారు పెట్టిన కౌంటర్ ప్రెస్ మీట్ కు హాజరైన వ్యక్తులకు ప్రెస్‌క్లబ్లో విలేకరుల చుక్కలు చూపించారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పొంతనలేని సమాధానాలతో మధ్యలోనే ఉడాయించారు.

**వాడితో డిబేట్ ఏంటి...**

టీడీపీ నాయకుడు బర్ల బాబురావు మద్యం సిండికేట్ కు బహిరంగ సవాల్ విసిరారు. మద్యం సిండికేట్ లో అవకతవకు, లంచాలు, మామూళ్లు తీసుకోవడం నావద్ద ఆధారాలు ఉన్నాయని, బాహాటంగానే తెలిపారు. దీనిపై మజ్జి రాంబాబు మాట్లాడుతూ కనీసం కార్పొరేటర్ కు కూడా పనిచెయ్యని వాడితో నేను డిబేట్ ఏంటని దాటవేశారు.

**పబ్లిక్ టాక్...**

పెట్టిన ప్రెస్ మీట్ కు కౌంటర్ ప్రెస్ మీట్ పెట్టేందుకు మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ లకు లేని హెచ్చుతగ్గులు బహిరంగ డిబేట్ కు వెనకడుగు వేయడంపట్ల, వారి వ్యవహార శైలి పట్ల పలువురు గుసగుసలాడుతున్నారు. బట్టబయలైనఆడియోలు నిజమే అయ్యివుంటా యని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బిజేపి నేత సతీష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేతలు

- కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల, అనకాపల్లి ఇంచార్జి చిట్టిబాబు
- పరామర్శించిన వారిలో పలువురు బిజెపి శ్రేణులు



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు తల్లి పరమపదించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను బిజెపి డా:బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బిజెపి అనకాపల్లి జిల్లా ఇంచార్జి కర్రి చిట్టిబాబు,బిజెపి జిల్లా ఉపాధ్య క్షులు చెదుకూరి గోపి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు పరామ ర్శించారు. రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, పుణ్యవంతుల శివాజీ,వాసంసెట్టి చం దు, దునే శ్రీను, కాజులూరు ఇంచార్జి సలాది శేఖర్, రామచంద్రపురం పట్టణ ఇంచార్జి అవసరాల వెంకటరమణ మూర్తి,జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గుర్రాల సత్యనారా యణ, గంగవరం మండల ఇంచార్జి రాఘు వేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరి బాబు, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, ఓబీసీ నాయకులు ఇంధన సత్యనారాయణ, బిజెపి నాయకులు సాదిక్, కాపవరం ఎం.పి.టి.సి.సతీష్, బాలాంతరం సర్పంచ్ చాగంటి సాంబ, పి.ఏ. సి.ఎస్. త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు, నీటిపారుదల సభ్యులు బొల్లం సత్తిరాజు, గొల్లపల్లి సుబ్బారాయుడు,నున్న వీరబాబు, భలే బాబురావు,ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు,ఆశాలు,స్థానిక ఆరోగ్య, సచివాలయం, రెవిన్యూ, అంగన్వాడీ, సిబ్బం ది, గ్రామస్థులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును పరామర్శించారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారి పవిత్రోత్సవాలు ముగింపు





**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలు గురువారంతో ముగిశాయి. మూడవ, ఆఖరి రోజు కావడంతో కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం జరిగిన విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచశమోద్ధారణ, శాంతి హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం పవిత్ర సమర్పణ, శాంతి కళ్యాణం, మహాదాశీర్వచనం, నీరాజనం, మంత్ర పుష్పాలు నిర్వహించారు. కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పవిత్రోత్సవాల నిర్వహణ బాధ్యతలను కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి సమర్థంగా చేపట్టినట్లు దేవస్థాన వర్గాలు వెల్లడించాయి. భక్తుల సందోహంతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు.

## కొత్తపేటలో హిందూ సమ్మేళనం వేగంగా ఏర్పాట్లు



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

కొత్తపేట – రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయ్యిన సందర్భంగా జరగనున్న హిందూ సమ్మేళనం ఏర్పాట్లపై కొత్తపేట మండల సమావేశం ఆచార్య శిల్పి డి. రాజకుమార్ వడయర్ నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వడయర్ మాట్లాడుతూ, డిసెంబర్ 25న కొత్తపేట ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో జరిగే ఈ సమ్మేళ నాన్ని ప్రతి హిందువు విజయవంతం చేయా ల్సిన బాధ్యత ఉందన్నారు. సంస్కృత కార్యక్ర మాలతో సమ్మేళనం ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి శృంగవృక్షం పీఠాధిపతి సాయి దత్త నాగ నంద సరస్వతి స్వామీజీ, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత శారీరక్ ప్రముఖ్ చంద్రశేఖర్ (ఒంగోలు) హాజరవుతున్నట్లు వెల్లడించారు. సమావేశం లో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, ఆర్ఎస్ఎస్ కోనసీమ బౌద్ధ ప్రముఖ్ టి ఎస్ ఆర్ ఆంజనేయులు, అలాగే నిర్వహణ సమితి సభ్యులు సత్తిరాజు ఉషారా ణి, చోడపనీడి భాస్కర్‌రావు, బండారు చిన గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ యఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

ఏపీ యఎన్జీవో అసోసియేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్నికలలో భాగంగా పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ అమలాపురం నందు జరిగిన నామినేషన్ కార్యక్రమం లొ ఉన్న 17 పోస్ట్ లకు గాను 17 నామినేషన్స్ రావడం కారణంగా ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి బి. సత్యనారాయణరెడ్డి తెలియచేసారు. ఎన్నిక అయిన సభ్యులు : ప్రెసిడెంట్ యం,వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ యన్,రామారావు, వైస్ ప్రెసిడెంట్ లు గా జె, మల్లికార్జునుడు ,సిహెచ్ చిట్టిబాబు ,సిహెచ్ ,సూర్యారావు టి,ఏసుబాబు ఆర్.వి నరసింహారాజు, వైస్ ప్రెసిడెంట్ ఉమెమ్ కే,లోవలక్ష్మి, సెక్రటరీ, కె.పి వి ఎన్ బి, కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, యం శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరి వి .సీతారామరాజు, డి. రామకృష్ణ జి. వెంకటేశ్వరరావు ఎస్. వి. రామారావు డి. పృధ్వీరాజ్ జాయింట్ సెక్రటరీ విమెన్ యస్. కృష్ణవేణి కోశాధికారి గా జి. సురేష్ సింగ్ ఏన్నికైయనట్టు ప్రగటించారు. ఈ ఎన్నికకు అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి. రమేష్ అబ్జార్వరగా టి. జానకి వ్యవహారించారు.

## కేటిఆర్‌కు తిరుపతి ప్రసాదం అందించిన ఉచ్చిల ప్రశాంత్




**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే , తారక రామారావు ను ఉచ్చిల రవి కుమార్ తనయుడు ఉచ్చిల ప్రశాంత్ హైదరాబాద్ బంజారా హిల్స్ లోని అయన స్వగృహం నందు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంను కే టి ఆర్ కు అందజేసినట్లు ప్రశాంత్ తెలిపారు. కే టి ఆర్ ను రెండవ సారి కలిసి స్వామి వారి ప్రసాదం అందజే యడం చాలా సంతృప్తి ని ఇచ్చిందని ప్రశాంత్ తెలిపారు ,

## పేద విద్యార్థిని చదువుకు రమణారావు రూ.25 వేలు ఆర్థిక సాయం

**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**




అమలాపురం.పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బి ఎస్ సి నర్సింగ్ కోర్సు చదువుతుంది. చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో రమ్యకు రూ.25వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచె రమణారావు అందజేసి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా రమ్య ఆమె తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు చదువును ప్రోత్సహిస్తూన్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్ , నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్,విప్పర్తి రమేష్,అంజి,నాని పాల్గొన్నారు.

## వెంకన్న ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ కాసా చాముండేశ్వరి సాగర్ దంపతులను సన్మానించిన సతీష్ రాజు



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

రావులపాలెం – కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్‌గా నియమితులైన కాసా చాముండేశ్వరి, సాగర్ ని రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షులు సతీష్ రాజు, రావులపాలెం మండల సీనియర్ నాయకులు గుత్తుల పట్టాభి రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరావు, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు గుత్తుల కేశవరావు, బొంతు రాంబాబు, దుర్గారావు, వడ్లమూడి రామారావు, బాలరాజు, ఆనే సుబ్బారావు, కోట లక్ష్మణ్ తదితరులు పాల్గొని చాముండేశ్వరి సాగర్ గారిని అభినందించారు.

## మర్రివీడు రహదారి అభివృద్ధికి కోటి 40 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణం



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం మర్రివీడు పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, గ్రామస్థులు వారి గ్రామానికి అత్యవసరమైన బిటి రోడ్డు నిర్మాణంకు ఆమోదం లభించిన సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాని పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని గురువారం కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రధాన రహదారి నిర్మాణానికి 1.40 కోట్ల రూపాయలు వ్యయంతో 3.12 కిలోమీటర్ల బిటి రోడ్డును నిర్మించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. దీన్ని గ్రామ అభివృద్ధిలో చరిత్రాత్మక ఘట్టంగా గ్రామస్థులు తెలియజేశారు. దశాబ్దాల కాలంగా సరైన రహదారి లేక పంటల రవాణా, విద్యార్థుల ప్రయాణం, అత్యవసర సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ ని దుశాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు టిడిపి మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు మాజీ సర్పంచ్ శ్రీ కాంత్, సత్యనారాయణ ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల 22 లక్షల రూపాయల వ్యయంతో సిరిపురం నుంచి చిన్నశంకర్లపూడి వరకు బి టీ రోడ్డు నిర్మాణం

### ప్రత్తిపాడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన టిడిపి నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం**



ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం నుంచి ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు 22 లక్షలు మంజూరు చేసింది. దాదాపు మూడు కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధి కోసం ఈ నిధులను సాధించడంలో ప్రత్యేకంగా కృషి చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు ఆయా గ్రామాల టిడిపి నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.దశాబ్దాలుగా అభివృద్ధి చేరని ఈ రెండు గ్రామాల ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరిపురం, చిన శంకర్లపూడి గ్రామాల టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభను మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ రహదారి కోసం ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్నాం. రహదారి పనులు పూర్తయితే ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాల మధ్య రవాణా సౌకర్యాలు భారీగా మెరుగవుతాయి. వ్యవసాయం, వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఇది ఎంతో ఉపయోపడుతుంది అని ఇరు గ్రామాల వారు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు.

## సమగ్ర శిక్ష సి.ఆర్.ఎం.టీలో పని చేస్తున్న వారికి వేతనాలు పెంచాలి

- మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి
- సిఐటీయు డిమాండ్

**ప్రజాభూమిప్రతినిధి – కాకినాడ**

సమగ్రశిక్షలో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ వేతనాలు పెంచాలని, దూర ప్రాంతాల బదిలీలు ఆపాలని, హెచ్.ఆర్ పాలసీ, మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరుతూ కాకినాడ కలెక్టరేట్ వద్ద 15 వ తేదీ ధర్నా చేపడుతున్నామని డీఈవో పిల్లి రమేష్‌కి వినతిపత్రన్ని గురువారం సిఆర్ఎంటీలు, సిఐటీయు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ మొబైల్ టీచర్స్ యునైటెడ్ ఫోరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలిపే రాంజీ ప్రసాద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రిసోర్స్ పర్సన్స్ వర్కింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తరాల మీరా సాహెబ్, కోశాధికారి ఎం. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా రాజంపేట ను జిల్లా కేంద్రంగా చేయాలి.. లేదంటే ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడపలోనే కొనసాగించాలి

**ప్రజాభూమి – ఒంటిమిట్ట**

అన్నమయ్య జిల్లా రాజంపేట ను జిల్లా కేంద్రంగా చేయాలని లేదంటే ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను యధావిధిగా కడపలోనే ఉంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజయవాడ లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయనను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఒంటిమిట్ట నుండి కడపకు వెళ్ళేందుకు 20 కిలోమీటర్లు మాత్రమే ఉందని అదే రాయచోటికి వెళ్లాలంటే 102 కిలోమీటర్ల దూరం ఉందని బస్సు సౌకర్యం కూడా సరిగ్గా లేదని తమకు న్యాయం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు ఎంతో ప్రసిద్ధిగాంచిన రామాలయం కూడా ఒంటిమిట్టలో ఉందని ఈ మండలంలోని ప్రజలందరూ కడప అయితే సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారని వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అన్ని విషయాలు విన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయం చేస్తామని చెప్పారన్నారు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్పీ రమణ తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డే వెంకటరమణ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య కో కన్వీనర్ కట్టా సుబ్బరాయుడు మాజీ మండల ఉపాధ్యక్షులు నామాల వెంకటయ్య గజ్జల శ్రీనివాసులు రెడ్డి యూనిట్ ఇంచార్జ్ ఆలూరి నరసింహ ప్రసాద్ యూనిట్ ఇంచార్జ్ చంద్రపాల్ పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 17

శుక్రవారం 12 డిసెంబర్ 2025

# 14న జేఏసీ ఆధ్వర్యంలో కోటలో..రౌండ్ టేబుల్ సమావేశం

## లేని పక్షంలో నెల్లూరులో విలీనం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం

## కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుండి తరలిరండి




**ప్రజాభూమి ప్రతినిధి – కోట** : తిరుపతి జిల్లా గూడూరును జిల్లా చేయాలి లేని పక్షంలో నెల్లూరులో విలీనం చేయాలని కోరుతూజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమం రోజు రోజుకూ ఉధృతమవుతోంది. జేఏసీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సెంటర్లో ఏర్పాటు చేసిన శిబిరంలో రోజు దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోనీ అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛందంగా సంస్థలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, దళిత,బహుజన సంఘాలు జర్నలిస్ట్ సంఘాల నాయకులుతో ఈ నెల 14 తేదిన కోటలోని రెడ్డి సంఘం భవన్ లో మధ్యాహ్నం 2 గంటలకు జె.ఏ.సి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గూదూరు నుండి జె.ఏ.సి నాయకులు హాజరు కానున్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుండి టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ, బీఎస్పీ, ఆర్టీసీ, ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, యునైటెడ్ ఫోరమ్, ప్రజా సంఘాలు, స్వచ్ఛందంగా సంస్థలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, దళిత, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్ని విజయవంతం చేయాలనీ జె.ఏ.సి నాయకులు పిలుపు నిచ్చారు. గూదూరును నెల్లూరులో కలిపేంత వరకూ రాజీలేని శాంతియుత పోరాటం కి మద్దతుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు గూదూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ సహకరించాలని జె.ఏ.సి నాయకులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి గూదూరు నియోజకవర్గ ప్రజల నిరసన సెగలు తగిలే విధంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుదామని జె.ఏ.సి పిలుపునిచ్చారు.




# వైద్య విజ్ఞానం పెంపు కోసమే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు

## స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్

## స్విమ్స్ శ్రీపద్మావతి వైద్య కళాశాల ఆధ్వర్యం లో హయగ్రీవ-2025



**ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజీ విభాగం ఆధ్వర్యం లో 6వ రాష్ట్రస్థాయి క్విజ్‌ను స్విమ్స్ ఎస్.పి.ఎం.సి. డబ్ల్యు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్. డీన్ డా.అలోక్ సచన్ , ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డా. శిల్పా కడియాల, పద్మావతి వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషా కళావత్, శ్రీ పద్మావతి వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ముత్తీశ్వరయ్య కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. నాగరాజు, ఫిజియాలజీ విభాగాధిపతి డా.శరణ్ బి సింగ్, డా. శర్వాణి, అర్పణ సంయుక్తంగా జ్యోతిని వెలిగించి క్విజ్‌ను ప్రారం భించారు.



స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు యం.బి.బి.ఎస్. వైద్యకళాలల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్విజ్ కార్యక్రమాలు మన స్విమ్స్ శ్రీ పద్మావతి వైద్యకళాశాలలో నిర్వహించడం సంతోషదాయకమన్నారు. తద్వారా వైద్య విద్యార్థులలో వున్నటువంటి విజ్ఞానాన్ని పెంపొందించుటకు దోహదపడుతుందన్నారు. ఫిజియాలజి విభాగం వారు గత 6 సంవత్సరాల నుండి క్విజ్‌ను నిర్వహిస్తూ విద్యార్థుల యొక్క నైపుణ్యంను పెంపొందించే విధంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. వృత్తిపరమైన మెలకువలు తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరమైనదని తెలిపారు.



ఫిజియాలజి విభాగాధిపతి డా.శరణ్ బి సింగ్ మాటాడుతూ స్విమ్స్ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజి విభాగం ఆధ్వర్యంలో హయగ్రీవ క్విజ్ కాంపిటీషన్ ను నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని వైద్య విద్యార్థులలో వైద్య శాస్త్రంపై మక్కువ, వారిలోని సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా క్విజ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్విజ్‌లో పాల్గొన్న వైద్యకళాశాలు శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల- తిరుపతి, గవర్నమెంట్ మెడికల్ కళాశాల-ఒంగోలు నారాయణ మెడికల్ కళాశాల-నెల్లూరు, బాలాజి మెడికల్ కళాశాల-రేణిగుంట, అపోలో మెడికల్ కళాశాల- చిత్తూరు నుండి పాల్గొన్న 30 మందితో విద్యార్థిని, విద్యార్థులతో 10 టీమ్‌లగా విభజించి క్విజ్ కాంపెటీషన్‌ను నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ నందు ప్రథమ స్థానంలో శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల- తిరుపతి గంగ, ధనుశ్రీ, ఉషశ్రీ, ద్వితియ స్థానంలో అపోలో మెడికల్ కళాశాల- చిత్తూరు : చాతుర్య, దీక్షిత, సాయి లీక్షిత, తృతీయ స్థానంలో శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల- తిరుపతి: బి. కౌసల్య, అఖిల, ఆత్మజ, నాలుగోవ స్థానంలో నారాయణ మెడికల్ కళాశాల-నెల్లూరు : సాయి సంకీర్త్, హేమంత్ కుమార్, శ్రీ కర్, పోటీలలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.హిమజ, డా.సునీత, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## సరైన పత్రాలు, హెల్మెట్ లు లేని పలు వాహనాల పై చలానాలు

## కోట ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ రోడ్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కోట ఎస్సై పవన్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి – కోట** : హనాదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోట ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. కోట మండలం కోటలోని ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ రోడ్డు వద్ద కోట ఎస్సై పవన్ కుమార్ తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సరైన పత్రాలు లేని పలు వాహనాలకు జరిమానాలు విధించారు. ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు తప్పని సరిగా యూనిఫాం ఉండవలెను అని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇస్తే వారి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో కోట పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతుల పెళ్ళి రోజు వేడుకలు

## పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు





**ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్** : మాజీ ఎంపీ, మాజి ఎమ్మెల్యే మాజి టిటిడి బోర్డు మెంబర్ ప్రస్తుత సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ తల్లిదండ్రుల నెలవల సుబ్రహ్మణ్యం,అమృత సరళ దంపతుల పెళ్లిరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సులూరుపేట లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నిలువల సుబ్రహ్మణ్యం దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు మొత్తం సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దర్శనం చేసుకుని అనంతరం వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు.సంచి కృష్ణయ్య పలువురు నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రత ఏర్పాటు పై పోలీసు శాఖ సమీక్ష



**ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులకు ఆన్లైన్ టోకెన్ సేవలను టీటీడీ ఏర్పాటు చేసి ఉన్నది ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, క్యూ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించేందుకు గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ,ఇందులోభాగంగాశ్రీనివాస మంగాపురం ఆలయం,అలిపిరి పాదా లు, టోల్ గెట్, మొదలగు ప్రాంతాలు, క్యూ లైన్ ఎంట్రీ పాయింట్లు, పార్కింగ్ మరియు భక్తులు చేరుకునే ఇతర ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు.పర్యటన సందర్భంగా భక్తులకు అనుగుణంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది నియామకం, ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ మార్గదర్శకాలు, అత్యవసర సేవలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా అదనపు సిబ్బందిని మొబిలైజ్ చేసి, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. భక్తుల భద్రత దృష్ట్యా మెట్టు మార్గాల్లో లైటింగ్, సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ పర్యవేక్షణను కూడా ఏర్పాటు చేస్తున్నామని అలాగే సంయుక్తంగా టిటిడి%-%పోలీస్ పేట్రోలింగ్ బృందాలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని,అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.సమీక్షలో అదనపు ఎస్పీలు రవిమనోహర చారి (శాంతి భద్రతలు) శ్రీనివాసుల రావు, (ఏ ఆర్) డి.ఎస్.పీ లు భక్తవత్సలం ఈస్ట్, చంద్రశేఖర్ ఏ.ఆర్, వి.జిఓ లు సురేంద్ర, గిరిధర, సి.ఐ లు మద్దయ్య ఆచారి, ఎస్.బి, రామకిశోరే అలిపిరి, టిటిడి %ఽ% విజిలెన్స్ బృందాలు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత నా బాధ్యత - బందిలి.పోలమ్మ



**ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు**: తిరుపతి జిల్లా వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీ రెవెన్యూ గ్రామాలలో దిత్వా తుఫాను అధిక వర్షాల కారణంగా నీరు నిల్వ చేరిపోయి అంగన్వాడీ భవనం, పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలలు, రోడ్లు, గుడి తదితర ప్రదేశాలు



మురికి నీరు నిల్వ చేరి పోయి విషపూరితమైన రోగాలు ప్రబలించే దోమలు వాటి గుడ్లు పెరిగిపోయినందువలన వైసీపీ నాయకుడు బందిలి వెంకటయ్య సతీమణి పంచాయతీ సర్పంచ్ బందిలి.పోలమ్మ గ్రామస్తుల కోసం బ్లీచింగ్ పౌడర్ ను పంచాయతీ కార్మికుల దగ్గర పిచికారి చేపించింది. నెల్లిపూడి పంచాయతీ కొరకు బందిలి వెంకటయ్య గ్రామ అభివృద్ధి విషయాలలో మరియు గ్రామ ప్రజల ఇబ్బందుల కొరకు ప్రతి విషయంలో ముందుండి అధికారుల దగ్గర నుంచి పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేస్తారన్నది గ్రామస్తులు చెబుతున్న విషయము. మండలంలోని ప్రతి పంచాయతీ తమ బాధ్యతగా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని వర్షాల కారణంగా మురికి గ్రామాల్లో రోగాలు బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన బాధ్యత అందరిసర్పంచులకు ఉందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నెల్లిపూడి పంచాయతీ సర్పంచ్ బదిలీ.పోలమ్మ బ్లీచింగ్ పౌడర్ ను శానిటైజేషన్ చేపిస్తున్నందుకు గ్రామస్తులు హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అంబేద్కర్ యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణి

**ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు:** తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మార్లమూడి.జంగాలపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సేవా సమితి అధ్యక్షులు ఫౌండర్ శ్రీరామ్ శివప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతికి అంకితం చేసిన భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ సిద్ధాంతాల్ని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల మధ్యకు తీసుకుని వెళ్లి వారిని చైతన్య పరిచేందుకే అంబేద్కర్ యూత్ సేవాసమితి సంస్థని ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా తమ వంతుగా అంబేద్కర్ సేవా సమితి ఎప్పుడు అండగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సేవా సమితి అధ్యక్షులు శ్రీరాం.శివప్రసాద్, సేవా సమితి నాయకులు తూపిలి రంజిత్, శ్రీరాం.వెంకటేష్, తూపిలి వినోద్, తూపిలి నిరంజన్, కాబాక కస్తూరయ్య మరియు గ్రామస్తులు బత్తల.బాలరామయ్య, బద్దిక సుబ్బారామయ్య, బద్దిక సుదీర్, బద్దిక హరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కళత్తూరు బాధితులను ఆదుకోండి- సిపిఎం



**ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం:** కె.వి.బి పురం మండలంలోని కళత్తూరు గ్రామస్తులు సర్వస్వం కోల్పోయి నెల రోజులు దాటుతున్నప్పటికీ వారు నష్టపోయిన మేరకు పరిహారం చెల్లించకపోవడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు. కళత్తూరు బాధితులు ఈరోజు జిల్లా కలెక్టర్ గారిని కలిసి తమకు పరిహారం సక్రమంగా అందలేదని ఇచ్చిన పరిహారం ఏమాత్రం సరిపోదని తెలియజేస్తూ వినతి పత్రాన్ని ఇచ్చారు. వారు తెలిపిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వాస్తవాలను తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేటట్టు జిల్లా కలెక్టర్ గారు కృషి చేయాలని సిపిఎం భావిస్తున్నది. ప్రభుత్వం తరపున ఇచ్చే పదివేల రూపాయల పరిహారం వారు నష్టపోయిన దానితో పోలిస్తే ఏమాత్రం సరిపోదని సిపిఎం భావిస్తున్నది. కనీస పరిహారంగా మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వేమన విజ్ఞాన కేంద్రంలో కళత్తూరుయువకులు సిపిఎం నాయకత్వాన్ని కలిసి తమ సమస్యలను వివరించారు. వారికి సిపిఎం అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి తెలిపారు. వారికి శాశ్వత పరిష్కారంగా ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక సాగుభూమికి గతంలో ఇచ్చిన పట్టాలను ఫారెస్ట్ నిబంధనల నుండి విముక్తి కలిగించాలని ఆయన కోరారు. చదువుకున్న యువతకు ఉపాధి కలిగించడానికి నైపుణ్య శిక్షణ ఇచ్చి పరిశ్రమలలో అవకాశం కల్పించాలని కోరారు. ఇసుక మేటలులతో నిండిపోయిన భూములను ప్రభుత్వమే తన ఖర్చుతో బాగు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశువులు ఇతర వాటిని కోల్పోయిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ కమిటీ సభ్యులు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి హేమలత, సిఐటియు నాయకులు పి గురవయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు. వందవాసి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

# ఎన్నో ఏళ్లగా సాగు చేసుకుంటున్నా..ప్రభుత్వ భూమిని గోవిందపల్లి దళితులకు వచ్చేలా న్యాయం చేయండి అయ్యా



**ప్రజాభూమి ప్రతినిధి – కోట** : తిరుపతి జిల్లా కోట మండలం కొత్తపట్నం రెవెన్యూ గ్రామ పరిధిలోని గోవిందపల్లి గ్రామ దళితులు గురువారం కోటలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయ జయ రావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గోవిందపల్లి గ్రామ దళితులు మాట్లాడుతూ.. గోవిందపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 635లో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని గత 26 సంవత్సరాల క్రితం నుండి తాము ఆక్రమించుకొని సమిష్టిగా సాగు చేసుకుని అనుభవించుకుంటున్న భూమి పై వచ్చిన ఆదాయాన్ని 61 మంది దళితులము సమానంగా అనుభవించుకుంటున్నామని తెలిపారు. గ్రామంలోని మిట్టపాలెం వీధికి చెందిన యాదవ కులానికి సంబంధించిన కాపురస్తులు కొంత మంది ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని బ్రతుకుతున్న దళితులను చూసి ఓర్వలేక తమ పై నిరాధారమైన ఫిర్యాదులు ఆరోపణలను చేసి తహసిల్దార్ కు ఫిర్యాదులు చేసి ఆ భూమిలో ఎవరు ప్రవేశించరాదని తహసిల్దార్ చే నోటీసు బోర్డును ఏర్పాటు చేయించారని అన్నారు. తగు విచారణ జరిపి ఎన్నో ఏళ్లగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని గోవిందపల్లి దళితులకు వచ్చేలా న్యాయం చేయాలని తహసిల్దార్ జయ జయ రావును కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందపల్లి గ్రామానికి చెందిన దళితులు భారీగా పాల్గొన్నారు.

# డిసెంబర్ 16వ తేదీన మంగళగిరి సి.సి.ఎల్.ఏ కార్యాలయం వద్ద ధర్నా

**ప్రజాభూమి ప్రతినిధి – కోట:** ఏపీ.వీ.ఆర్.ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 16వ తేదీ మంగళగిరి సీ.సీ.ఎల్.ఏ ఆఫీసు దగ్గర జరగనున్న ధర్నా నిర్వహిస్తున్నట్లు కోట మండల వీఆర్ఏ సంఘం అధ్యక్షులు తుపిలి సుబ్రమణ్యం తెలిపారు. గురువారం కోట మండలం కోటలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయ జయ రావుకు తమ డిమాండ్ ను తెలుపుతూ 16వ తేదీ మంగళగిరి సీసీఎల్సీ ఆఫీసు దగ్గర జరుగు ధర్నా గురించి వినతి పత్రం అందించారు.



ఈ సందర్భంగా కోట మండల విఆర్ఏ సంఘం అధ్యక్షులు తూపిలి.సుబ్రమణ్యం మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి 13 జిల్లాల్లో సుమారు 20,000 మంది పైగా రెవిన్యూ వ్యవస్థలో గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ సహాయకులుగా పని చేస్తున్నారని వీరికి కేవలం 10,500 రూపాయలు మాత్రమే వేతనంగా ఇస్తున్నారని చాలీ చాలని జీతాలతో చాలా ఇబ్బంది పడుతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వీఆర్ఏ లను పట్టించుకోవడంలేదని అన్నారు.



# గెలిచిన వారు పొలిటికల్ బఫూన్లు

## ప్రజాస్వామ్యం ఖూనీచేసి ఎంపీపీ ఎన్నికలు



**ప్రజాభూమి ప్రతినిధి – నగరి** : ప్రస్తుతం నింద్ర, విజయపురం మండలాల్లో నిర్వహించిన ఎంపీపీ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నిర్వహించిన ఎన్నికలని అందులో గెలిచినవారు పొలిటికల్ బఫూన్లని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. ఎంపీపీ ఎన్నికలు జరిగిన తీరుపై గురువారం మీడియా సమక్షంగా ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వైఎస్సార్‌సీపీ వారికి 144 అంటూ దూరంగా పంపేశారన్నారు. విజయపురం మండలంలో 8 ఎంపీటీసీలు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీవే అని, నేడు వారు టీడీపీ అంటున్నారంటే వారు ఎలాంటి నీచరాజకీయాలు చేస్తున్నారో అందరికీ తెలుస్తోందన్నారు. పోలీసులను, అధికారులను అడ్డంపెట్టుకొని మీడియాను దూరంగా పెట్టి ఎన్నికలు జరిపించిన తీరే ఈ ఎన్నికలు ఎలాజరిగిందో చెప్పడానికి అద్దంపడుతోందన్నారు.